SRI P. S. RAMACHANDRA RAO:—" గౌ॥ మంత్రిగారు చెప్పిన సమాధానములో ఇంతవరకు శ్రీ రాజనాల రాజగోపాలరావునాయుడు గారికి అప్పు యివ్వలేదని చెప్పారు. కాని వారికి అప్పు 10 రోజుల క్రితమే శాంక్షనుచెయ్యడము, డబ్బు వారు తీసుకోవడముకూడజరిగింది. ఈడబ్బును వారికి భూముల మరమ్మత్తుకోసం యిచ్చినట్లు చెప్పబడుతోంది. ఆయన నిజంగా భూముల మరమ్మత్తుకుగాక మరొక పనికి ఆ డబ్బు ఖర్చు పెడితే

[25th March 1954

ప్రభుత్వము వారినుండి ఆ డబ్బు వసూలు చెయ్యడానికి ప్రయత్నం చేస్తుందా?"

THE HON. SRI K. KOTI REDDI:—"అతను అప్పు ఏ కార్యాని కైతే తీసుకున్నారో ఆ కార్యానికి ఖర్చు పెట్టకుండా మరొక పనికి ఖర్చు పెడితే తప్పక వసూలుచేస్తాము."

SRI P. S. RAMACHANDRA RAO:—"రెవెన్యూ బోర్డు మెంబరైన ఉనితణ్‌గారు ఈయనకు అప్పు యివ్వడానికి వీలులేదని జిల్లా కలెక్టరుకు వ్రాసినప్పటికి అయనకు అప్పు ఎందుకివ్వవలసివచ్చిందో తెలియ జేస్తారా?"

THE HON. SRI K. KOTI REDDI:—"అప్పులు యివ్వడానికి జిల్లా కలెక్టర్లకు అధికారంవుంది. ఆ అప్పు ప్రత్యేకంగా భూములు బాగు చేసుకునేందుకు ఉద్దేశించబడింది. అందుకుగాక Rules కు వ్యతిరేకంగా నడచినట్లైతే ఇచ్చిన డబ్బు తప్పక తిరిగి తీసు కుంటారు."

SRI D. DASARADHARAMAIAH:—"అప్పు యే పని కోసమైతే యిచ్చారో ఆ పనిచెయ్యకపోతే ఆ డబ్బు తిరిగి వసూలు చేస్తామని చెప్పారు. డబ్బు తిరిగి వసూలు చెయ్యడమేనా లేక ఆయనమీద ఇంకా చర్య ఏమైనా తీసుకుంటారా?"

THE HON. SRI K. KOTI REDDI:—"ఏ పనికోసం తీసు కొన్నారో ఆ పనికోసం ఆ డబ్బు వినియోగించకపోతే చర్య తీసుకోవ డానికి Rules అంగీకరించవు. ఆ డబ్బుమాత్రం తిరిగి వసూలు చేస్తారు. ఈ విధంగా డబ్బును తీసుకున్నవారు మరొక పనికి విని యోగించుకుంటున్నట్లు మాకు రిపోర్టులు వస్తున్నాయి. అటువంటి వారిమీద చర్య తీసుకునే విషయంకూడా ఆలోచిస్తాము."

SRI C. SUBBARAYUDU:—"ఆయన ఏదో పనికోసం అప్లికేషణ్ పెట్టారన్నారు. ఏ పనికోసం పెట్టుకున్నారో చెపుతారా? ఎంత డబ్బు అడిగారు? ఎంత ఇచ్చారు?"

THE HON. SRI K. KOTI REDDI:—"ప్రత్యేకమైన ప్రశ్న వెయ్యాలి."

SRI G. LATCHANNA:—"ఏ పని కోసం అప్పులు యిచ్చారో ఆ పని చేస్తే తిరిగి వసూలు చెయ్యరని తెలుస్తోంది. పని చెయ్యడమంటే 60 కుంటలు పని చేస్తాననీ 6 కుంటలు త్రవ్వినా అట్లాగే భూమి అభివృద్ధి అంటే ఏదో కొంచెంచేస్తే సరిపోతుందా?"

THE HON. SRI K. KOTI REDDI:—"ఈ యన కిచ్చిన అప్పు షరతులలో వరద సందర్భంలో పాడైపోయిన భూములు

25th March 1954]

బాగు చెయ్యడానికని ఉద్దేశించబడింది. ఆ పని చెయ్యకపోతే తిరిగి వసూలు చేస్తారు. "

SRI P. S. RAMACHANDRA RAO:—" ఈ డబ్బు గోపాల రావు నాయుడుగారి రైతులు వ్యవసాయ పనిముట్లు కొనుక్కునేందు కివ్వ బడిందని చెప్పారు, ఆ విధంగా జమీందారుచేత యిప్పిస్తానని కలెక్టరు గారు కూడా చెప్పారు. పెద్దపులి పేరంటానికి పెట్టిదన్నట్లు ఈ జమీందారు ఎవ్వరికీ ఒక్క కానీ కూడా యివ్వడని ఆయనకు ఈ డబ్బు యిచ్చేకంటె గవర్నమెంటు ట్రెజరీలో ఉంటే బాగుంటుందని రెవెన్యూబోర్డు మెంబరు ఉనిత్తన్ చెప్పారు. జమీందారు రైతులకు ఆ డబ్బు పంచి పెట్టకపోతే దానిని ప్రభుత్వం వెంటనే వసూలు చేస్తుందా ? "

THE HON. SRI K. KOTI REDDI:—' తప్పకుండా చేస్తుంది.'

SRI C. SUBBARAYUDU:—" నా ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెప్పలేదు. దయచేసి చెప్పిస్తారా ? "

(No reply.)

SRI M. KUNE RAO:—" Sir, on a point of order. తమకు ప్రతిసారీ మేము మొరపెట్టుకుంటున్నాము. మీరు మా మొర ఆలించినట్లు లేదు. అదేమిటంటే ప్రశ్నలు అడిగినప్పుడు మంత్రులు అన్ని ప్రశ్నలకు జవాబు ఇంగ్లీషులోనే చదువుతున్నారు అందువల్ల మాబోటి ఇంగ్లీషు రానివారికి చాలా కష్టంగాఉంది. మాకు అర్థం కాదు. మేము ఈ విషయమై చాలాసార్లు మీకు విన్నవించుకున్నాము. కాని ఇపుడుకూడా మంత్రులు ఇంగ్లీషులోనే సమాధానం చెప్తున్నారు. ఉమ్మడి మద్రాసులో ఉన్నపుడు ఇంగ్లీషులో మంత్రులు సమాధానం చెపితే అది అర్థం కాకపోతే అపుడు విశ్వనాథం పంతులుగారు ప్రతి పక్ష నాయకులుగా ఉన్నపుడు, మాకు వాటిని తెలుగులోకి తర్జుమాచేసి చెప్తూ ఉండేవారు. వారు అపుడు ఆ విధంగా మాకు తోడ్పడేవారు. ఇపుడు మనకు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం వచ్చినా ఇంగ్లీషులో సమాధావం చెప్పడం చాలా విచారకరమైన విషయం. మేము ఎన్నిసార్లు చెప్పినాకాని మంత్రులు ఇంగ్లీషులో మమ్మల్ని లోకువకట్టి చెప్తున్నారు. అందుచేత ఇకమీదట మాకు అర్థం అయేలాగ తెలుగులో ప్రశ్నలు చెప్పించమని మీకు మనవి చేసుకుంటున్నాను. "

MR. SPEAKER:—" This is not a point of order. ఈచిన్న విషయం చెప్పటానికి యింత ఎక్కువ time వృథాచేయటం ఎందుకండీ?"

SRI PRAGADA KOTAIAH:—" Point of Information Sir, Hostel కి వెళ్లే దారిలో రెండు ఈతచెట్లు కుండలతో సహా వెలిశాయి ! Prohibition తీసేశారాండి ? "

MR. SPEAKER.—" అది నాకు తెలియదు. Prohibition Minister గార్కి ఈ విషయం తెలుసును అనుకుంటాను. "

[25th March 1954

THE HON. SRI. S. B. P. PATTABHIRAMA RAO.—" అవి ఎక్కడ వున్నాయో నేను చూడలేదే!"

SRI PRAGADA KOTAIAH.—"Hostel కి వెళ్లేదారిలో ఉన్నాయండీ! బహుశా మీరు కారులో వెళ్ళివుంటారు, అందుచేత మీరు చూడలేకపోయారు. మేము నడచి వెడతాము కనుక మాకు కనుపించాయి. మీరు కూడా వెళ్లేటపుడు జాగ్రత్తగా చూస్తే మీకుకూడా కనిపిస్తాయి."

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO :— Prohibition మాత్రం తీసేయలేదు. వారు నీరాకోసం ఏమైనా వేశారేమో.

BUDGET FOR 1954–55

VOTING OF DEMANDS FOR GRANTS FOR 1954–55

MR. SPEAKER:—"We will now take up discussion of Demands for 1954–55. The supplementary demands will be taken up in the evening."

DEMAND NO. XXII–HARIJAN UPLIFT

SRI G. BAPANAIAH :— " అధ్యక్షా! సంజీవయ్యగారు Demand ను ప్రతిపాదిస్తూ, ఇది హరిజనులకు మేలుచేసే ఉద్దేశ్యంతోనే ఏర్పరచబడిందని, హరిజనులకు సంబంధించిన అనేక సంస్థలకు చాలా గ్రాంట్లు యిచ్చామని, పది లక్షలు రూపాయలు Reserve Fund నుంచి తీసి, హరిజనోద్ధరణకు వెనుకబడిన జాత్యోద్ధరణకు యిచ్చినందుకు ప్రకాశం పంతులుగారికి అభివందనలను తెలుపుతున్నానని చెప్పారు. కాని, నేనుమాత్రం అందుకు అభినందలను తెలుప లేకపోతున్నాను. ఈ బడ్జటులో అన్ని డిమాండ్లకు కలిపి 46 కోట్ల రూపాయలు ఆంధ్రప్రభుత్వం ఖర్చుపెడుతూ, హరిజనులకు 56,21,000 రూపాయలు మాత్రమే కేటాయించారు. మనం ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఉన్నపుడు ప్రత్యేకంగా తెలుగు జిల్లాలలోని హరిజనులకు population basis మీద ప్రత్యేకంగా 56,34,800 రూపాయలు కేటాయించియున్నారు. ఇపుడు మనకు ప్రత్యే కాంధ్రరాష్ట్రం వచ్చిన తరువాతకూడా మన రాష్ట్రంలోని హరిజనులకు సరిగా వసతులు కల్పించలేదు సరికదా, ఉమ్మడిమద్రాస్ రాష్ట్రప్రభుత్వం యిచ్చినదానికంటె తక్కువ మొత్తాన్ని కేటాయించారు. ఆంధ్రరాష్ట్రంవస్తుంది, వచ్చినతరువాత వారికేదో మేలు, సౌకర్యములు ఎక్కువగాకలుగగలవని, హరిజనులు ఉవ్విళ్లూరారు, ఎంతో ఆశించారు. కాని వారి యాశలు నిరాశలైపోయాయి. వారు ఇపుడు యింతకు ముందుకంటె చాలయిక్కట్లు పడుతున్నారు. ఉమ్మడిమద్రాస్ రాష్ట్రంలో బడ్జెట్‌ను, ఈ బడ్జెటును పరిశీలించి చూచినట్లైతే ఈ హరిజన welfare కొరకై, హరిజన

25th March 1954] [SRI G. BAPANAIAH]

సౌకర్యముల కొరకై ఈ కేటాయించిన మొత్తములలో చాల తేడా కనబడుతుంది. దీనినిబట్టి చూస్తే హరిజనోద్ధరణకు, హరిజన సంక్షేమానికి ఈ ప్రభుత్వంయొక్క శ్రద్ధ సన్నగిల్లిపోతోందన్నమాట. ఈ Demand క్రింద మద్రాస్ గవర్నమెంటులో మక్కికి మక్కిగా తెలుగు జిల్లాలకుగాను, population basis మీద మనకు 56,34,800 రూపాయలు మొత్తం కేటాయించబడింది. కాని ఇపుడు మన ఆంధ్ర ప్రభుత్వం చాలా తక్కువ మొత్తాన్ని కేటాయించింది. మద్రాసులో ఇదివరలో హరిజనోద్ధరణకు కేటాయించిన మొత్తమునకంటె ఇపుడు కేటాయించిన మొత్తం దానికంటె కొన్ని లక్షలు తక్కువగాఉందని నేను మనవి చేస్తున్నాను. పైగా 10 లక్షల రూపాయలు Reserve Fund నుంచి యిచ్చినందుకుగాను ప్రకాశంపంతులుగార్ని అభినందిస్తున్నానని గౌరవనీయ మంత్రిగారు అన్నారు. కాని నేను మాత్రం వారితో యేకీభవించ లేక పోతున్నాను. ఈ విషయంలో మాత్రం దీనిని తీవ్రంగా వ్యతిరేకించవలసివస్తున్నందుకు చాలా విచారిస్తున్నాను. ఈ బడ్జెటులో హరిజనులకు ఉపయోగపడే పనులను ఎక్కువగా చేయడానికి ప్రభుత్వం తలపెట్టలేదు. ఈ 56,21,000 రూపాయల మొత్తం మన రాష్ట్రంలోని హరిజనులందరికీ కనీసపు సౌకర్యములను కల్పించడానికి ఎంతమాత్రం సరిపోదని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. తరువాత ఈ హరిజనులకు యిండ్లస్థలములకొరకు 73,800 రూపాయలు మాత్రమే అప్పుగా యిస్తున్నారు. కాని ప్రభుత్వోద్యోగులకు, Gazetted officers కు 89,300 రూపాయలను అప్పుగాయిస్తున్నారు. Harijan Welfare Department ద్వారా హరిజనులకు అప్పుగా యివ్వడానికి 73,800 రూపాయలను కేటాయించారు. మొత్తం మన రాష్ట్రంలోని హరిజనులకు house sites యొక్క acquisition నిమిత్తం 73,800 రూపాయలు కేటాయించినట్లైతే, ఈ మొత్తం ఎంతమందికి యివ్వబడుతుంది? యింత తక్కువ మొత్తాన్ని కేటాయించి ఎంతమంది హరిజనులకు అప్పులిద్దామని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది? హరిజనులెంత మంది ఈ డబ్బువల్ల యిండ్లస్థలాలను పొందుతారు అని నేను అడుగుతున్నాను. ఈ మొత్తం వారి కేమాత్రం, యేవిధంగానూ చాలదని, ఈ చిన్న మొత్తమును కేటాయించుటవలన వారికేమాత్రం, ప్రభుత్వం సహాయం చేయలేదని నేను సవినయంగా మనవి చేసుకుంటున్నాను. హరిజనులకు యిళ్లు లేక, హరిజన విద్యార్థులకు వైద్య విద్యాసౌకర్యములులేక బాధపడుతున్నారు. విద్యార్థులకు హాస్టళ్ళు సరిగా ఉండక, ఉచిత విద్యా సౌకర్యములులేక చాలా చోట్ల చాలామంది విద్యార్థులు బాధపడుతున్నారు. అందుచేత వారికి యింకా ఎక్కువగా సౌకర్యములు కల్పించవలసియున్నది. తక్కువమంది ప్రభుత్వోద్యోగులకు యిచ్చిన మొత్తంకన్న కొన్ని లక్షలమంది హరిజనులకు యిచ్చినమొత్తం చాలా తక్కువగావుంది. కనీసం అంతమొత్తమైనా వీరికి కేటాయించలేదు. హరిజనులకు సౌకర్యములను కల్గించేనిమిత్తం కొన్ని స్కీములను పంచవర్ష ప్రణాళికలో చేర్చామని చెప్పారు, హరిజనులకు సహాయంచేయడానికి ఇంత వరకు పంచవర్షప్రణాళికలో చేర్చినవి చాలవు. అందుచేత ఇంకా కొన్ని

[SRI G. BAPANAIAH] [25th March 1954

స్కీములను పంచవర్షప్రణాళికలో చేర్చాలి. తరువాత కేంద్రప్రభుత్వం కూడా హరిజనుల సంక్షేమానికై రాష్ట్ర ప్రభుత్వానికి కొంత అప్పును శాంక్షన్ చేశారని చెప్పారు. కాని అదిఏమైనా వచ్చిందోలేదో తెలీదు. మొత్తంమీద హరిజనోద్ధరణకుగాను ఈ ప్రభుత్వం చేస్తున్న పనులు యేమి సంతృప్తికరంగా లేవు. మన ఇండియా రాజ్యాంగచట్టంలో ఈ విషయంగురించి, Article 46 లో వివరించబడి యున్నది. దానిప్రకారం, హరిజనులు మన దేశంలో సమాజంలో తావులేక పడుతున్న యిబ్బందులు తొలగించాలి. వారు ఆర్థికంగాను, సాంఘికంగాను వెనుకబడియున్నారు. వారియొక్క సర్వతో ముఖాభివృద్ధికొరకై, సమాజంలో ముందుకురావడానికై తగు సహాయం వారికి యివ్వాలని ఉంది. ముఖ్యంగా వారికి ఆర్థికసహాయం చేయాలని ఉంది.

వారికి సహాయం కోసమని హరిజనోద్ధరణకు Harijan Welfare Department ను ఏర్పాటు చేయడమయినది. దానిని యిపుడు రద్దు చెయ్యాలనే ఆలోచన వుందని చెవుతున్నారు. వాటిని రద్దు చెయ్యకూడదని, వాటిని continue చెయ్యాలని నేను మనవి చేస్తున్నాను. దీనినిబట్టి చూస్తే హరిజన సంక్షేమానికి మన ప్రభుత్వం అంత యెక్కువగా తోడ్పడుటకు ప్రయత్నించుట లేదని తెలుస్తున్నది. దీనికన్నా ఇంకా అనవసరమైన Departments యెన్నో వున్నాయి. వాటిని రద్దు చేయకుండా దీనినే ఎందుకు రద్దు చేయాలి? Rural Development మొదలయిన Departments చాలా వున్నాయి. అవి అనవసరమైతే వాటినే రద్దు చెయ్యాలని మనవి చేస్తున్నాను. Harijan Welfare Department ను రద్దు చెయ్యకుండా దానిని సక్రమంగా నడపాలని మనవి చెస్తున్నాను. Harijan Welfare Department లోని ఆఫీసర్లు హరిజనులంటే యేదోయేహ్య భావంతో చాలా కటువుగా వారి యెడ ప్రవర్తిసున్నారు. హరిజనులు యేమైనా దరఖాస్తుయివ్వడం కోసమని వారిఆఫీసుకువెడితే తిట్టడం విసుక్కోవడం జరుగుతోంది. అందుచేత భయంవేసి ఆ Harijan Welfare Office కే వెళ్లడం మానేశారు. అందుచేత చాలా సమ్రతగా చాల సౌహార్ద్ర హృదయంతో హరిజనుల యొక్క అభివృద్ధికి పాటు బడే Welfare Officer ను నియమించ వలయును. చాలమంది Harijan Welfare Officer లు చాల నిర్దయగా అజాగ్రత్తగా వుంటున్నారు. మా కృష్ణా జిల్లాలో Harijan Welfare Officer గా వెంకట్రావు గారు అనే ఆయన వుంటున్నారు. ఆయన హరిజనులంటే అసహ్యంగా మాట్లాడుతాడు. అయన దగ్గరకు వెళ్లి వాళ్ళ కష్టసుఖాలు చెప్పుకోడానికి హరిజనులు భయపడతారు. వారి దరఖాస్తు ఆయనకు చెరితే చాలని చెప్పి అనుకొని ఆయన peon కి ఒక 5 రూపాయలు లంచం యిచ్చి ఆ దరఖాస్తు మా ఆయన table మీద పెట్టమంటారు. అటువంటి ఆఫీసర్లు Harijan Welfare Department లో వుండడం వల్ల హరిజనులకు చాలా

25th March 1954] [SRI G. BAPANAIAH]

యిబ్బంది కలుగుతోంది. ఈ Department వారికి సౌకర్యములు కలిగించడానికి నెలకొల్ప బడితే ఈ Department వల్ల వారికి యిబ్బందులు చాలా కలుగుతున్నాయి. దీనికి కారణం అందులోని ఆఫీసర్లు మంచివారై వుండకపోవడమే!

ఈ Department ను రద్దు చెయ్యక దాని నిర్వహణకు మంచి ఆఫీసర్లను వేసి సక్రమంగా నడపాలని నేను మనవి చెస్తున్నాను. వారు యే విధమైన అన్యాయాలు హరిజనులకు చేస్తున్నారో నేను మంత్రి గారికి మనవి చెస్తున్నాను. వీటిని కొంచెం సర్దుబాటు చెయ్యవలయును.

మన రాష్ట్రంలో, ముఖ్యంగా డెల్టా గ్రామాలలోను ఇతర గ్రామాలలోను హరిజనులు ఇండ్లస్థలాలు లేక బాధ పడుతున్నారు. దానికొరకు మూడు లక్షల అర్థవై వేలరూపాయలు యిస్తున్నారు. ఇది half grant గా యిస్తున్నాము అంటున్నారు. ఇది వరకు ఉచితంగా ఇవ్వాలి అనే rule వున్నది. దీనిని ఏమిచేశారో ఈ రకంగా యెందుకు ప్రతిపాదన చేశారో తెలియకుండా వున్నది. ఈరోజున హరిజనులు సగం ఖరీదు కూడా పెట్టుకోలేని స్థితిలో వున్నారు. ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో అనేక సాధకబాధకాలు వున్నాయి. హరిజనులకు యిచ్చినది పది instalments లో కట్టుకోవాలి అన్నారు. వారు కట్టుకోలేక పోతున్నారు. వారిపై penalty లు వేసి కేసులు పెడుతున్నారు. ఇట్లాగ దివి తాలూకాలోను, గుంటూరు జిల్లా కాజ గ్రామంలోను జరుగు చున్నవి. వారు బీదరికం చేత కట్టలేక పోతున్నారు, కాబట్టి తప్పనిసరిగా ఈ పెనాల్టీలను రద్దు చేయాలని కోరు చున్నాను. డబ్బు కూడా కట్టనందు వల్ల objectionable అంటున్నారు, అందుచేత వీటిని రద్దుచేసి అప్పులు తీసివేసి తప్పనిసరిగా వుచితంగా యివ్వాలని కోరుచున్నాను. మరొకవిషయం బంజరు భూములలో objectionable కానిచోట యెక్కడైనా హరిజనులకు ఇండ్లస్థలాలు యివ్వవచ్చునని వున్నది. దీనిని యెవరూ అనుసరించడంలేదు. Board's Standing Order, 1948, dated 10-3-53 వున్నది. దీనిని ఎవరూ అమలుపరచడం లేదు. హరిజనులకు applications పెట్టుకోడం తెలియదు గనుక తాసిల్దారు వాళ్లను పిలిపించి applications పెట్టించి వాళ్లకు స్థలాలు యిప్పించాలని G. O. వున్నది. దీనిని కూడా యెవరూ అమలు పరచడం లేదు. వారిని evict చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటువంటిది నాగాయలంకలో జరుగుతోంది. దీనిని అమలుపరచి భూస్వాములు అభ్యంతరం పెడితే వారిని evict చేసి హరిజనులకు యివ్వాలనికోరుతున్నాము. భూస్వాముల అక్రమాలను అరికట్టాలని మనవి చేస్తున్నాను. మరొక విషయం, Land Acquisition Act క్రింద చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. అర్జీలు పెట్టుకొన్న 15 సంవత్సరముల తరువాత

[SRI G. BAPANAIAH] [25th March 1954

గూడ యేమీ జరగడం లేదు. భూస్వాములు అభ్యంతరాలు కలుగచేయు డమే కాకుండా Development Department వారి దగ్గరకు పోయి influence చేయడం జరుగుతోంది. నరసన్నపాలెంలో 15 సంవత్సరాల క్రితం acquire కావలసింది భూస్వాములు అభ్యంతరాలు కలగజేసి Gazette notification కాకుండా జేశారు. మంత్రి గారు కూడా Land Acquisition Act సరిదిద్దాలి అని చెప్పారు. ఆ మార్పులేవొ తొందరలో తీసుకురావాలి. బాపట్ల తాలూకాలో జూపూడి గ్రామంలో Labour Officer ఒప్పుకున్నా హరిజనులకు ఇవ్వకుండా చేస్తున్నారు. స్కాలరుషిప్పు యిస్తున్నాం అంటున్నారు. Academic year అయ్యే వరకు చాలా మంది విద్యార్థులకు యివ్వడమేలేదు. దీనివల్ల డబ్బు కట్టుకొ లేక పోవడం మూలంగా చాలామంది కాలేజి హాస్టల్సులో నుంచి వెళ్లగొట్టబడు చున్నారు. మరొక విషయం హాస్టల్సు విషయంలో అనేక సదుపాయాలు చేస్తున్నాం అన్నారు. ఈ హాస్టల్సును managers సరిగా conduct చేయ్యడం లేదు. సరిగా conduct చెయబడే హాస్టలును మంత్రిగారిని ఉదాహరణ చెప్పమంటున్నాను. రూ 15 లు మాత్రమే ఇస్తున్నాం, ధర్మాత్ములు మిగతా సొమ్ము వేసి నడుపుతున్నారు అన్నారు మంత్రిగారు. కాని ఆ రకంగా జరగడం లేదు. ప్రభుత్వం వారు యిచ్చే ఈ 15 రూపాయల మీదనే management వ్యాపారం చేస్తోంది అని మనవి చేస్తున్నాను. సునందమ్మ అనే ఒకామె ఒంగోలులో ఆరు హాస్టల్సు నడుపుతోంది. ఇది ఒక వ్యాపారంగా నడుపుతోంది. రెండు కార్లు కొన్నది. ఈ ఆరు హాస్టల్సుకు పేర్లు పెట్టి వ్యాపారం చేస్తోంది. ఆ రకంగా కొన్ని కంపెనీల మాదిరి బయలుదేరి వ్యాపారం చేస్తున్నాయి. అసలు సొమ్ము హరిజన విద్యార్థికి అందడం లేదని మనవి చేస్తున్నాను. అందుచేత నేను చెప్పేది ఏమిటంటే గవర్నమెంటు తరఫున ప్రతి తాలూకా కేంద్రంలోను ఒక హాస్టలు పెట్టండి. ఒంగోలులో ఆరు హాస్టల్సు వున్నా సంవత్సరానికి 10 మంది ప్యాసు అవుతున్నారు. మచిలీపట్నం హాస్టలు గవర్నమెంటుది కాబట్టి 25% ప్యాసు అవుతున్నారు. లేనిపక్షంలో మీరుయిచ్చే డబ్బు మధ్యవర్తులకే చాలకుండా వున్నది. ఇంక వెనుకబడిన ప్రాంతాలకు చాలా సదుపాయాలు చేస్తున్నాంఅని సంజీవయ్య గారు చెప్పారు. శ్రీకాకుళంలో రెండు హాస్టల్సు మాత్రమే వున్నాయి. కడపలో 9 వున్నాయి. వీటిని అన్నిటిని బాగా వృద్ధిచేయడానికి ప్రయత్నం చెయ్యాలి. మరొక విషయం. అస్పృశ్యతా నివారణ చట్టం అని ఒకటి pass చేసినా అదిసరిగా అమలు జరగడం లేదని మనవి చేస్తున్నాను. ఒక గ్రామంలో హరిజనులు పెండ్లి చేసుకొని వూరేగుతుంటే, గ్రామస్థులు అటకాయించారు. హరిజనులు వూరేగింపును సాగిస్తే గ్రామ పెద్దలు ఆ గ్రామాన్ని తగుల బెట్టించారు. పదునైదు రోజులయిన తరువాత వాళ్ల మీదనే bind over కేసు పెట్టారు. గూటుపల్లిలో మాలమాదిగలు చెరువు త్రవ్వించుకోకుండా చేశారు. Removal of Untouchability Act అని వున్నది. అది యెంతవరకు అమలుజరుగు

25th March 1954] [SRI G. BAPANAIAH]

చున్నదో మంత్రి గారిని చెప్పమనండి చూద్దాం! ప్రభుత్వ విధానం గొర్రెల దగ్గర తోడేలును కాపలా పెట్టినట్లు వున్నది. ఇంకొక విషయం చెప్పి ముగిస్తాను. హరిజనులకు నుయ్యి త్రవ్వించడానికి Land Acquisition Act క్రింద చాలా యిబ్బందులు వస్తున్నాయి. దీనిక్రింద తతంగం చాలా జరుగవలసివుంటుంది. 15 సంవత్సరములైనా నుయ్యి త్రవ్వించుకోడానికి వీలు లేకుండా యున్నది. దివితాలూకాలో యిటువంటివి చాలాకేసులు వున్నాయి. ఈ grant ను యెక్కువ చేయాల్సిన అవసరంకూడా వున్నది, Director of Harijan Welfare వున్నప్పటికి కలెక్టరు భూమిని ఇవ్వక పోతే ఈ ఆపీసరు ఏమీ చేయలేడు. ఈ విషయాలన్నింటిని ప్రభుత్వం విచారించి తగిన చర్య తీసుకోవాలని కోరుచున్నాను."

SRI S. VEMIAH :—" అధ్యక్షా, ఈ cut motion ను బల పరుస్తూ ప్రభుత్వ దృష్టికి కొన్ని విషయాలు తీసుకువస్తున్నాను."

MR. SPEAKER :—" గౌరవ సభ్యులు 10 నిముషాలు మాత్రమే మాట్లాడాలి. I am giving a chance to Harijan members. I hope the other members will not misunderstand me.

SRI S. VEMIAH :—" ప్రభుత్వంవారు నిజంగా హరిజనులకు అస్పృశ్యత పోగొట్టడానికి ప్రయత్నిస్తున్నారంటే యీ రోజువరకు యింకా మంచినీటి బావులవద్దకు రానీయకుండా వుండటం, చెరువులవద్దకు రానీయకుండా చెయడం యిప్పటికే జరుగుతూనే వున్నది. 2 రోజులక్రితం నాకు రిపోర్టు వచ్చింది. ఏమంటే మంచినీటి బావులవద్దకు రానివ్వటంలేదని ఆ దారిలో నడవడానికి అక్షేపణ పెడుతున్నారు Temple Entry Bill వున్నా కూడా చాలాచోట్ల దేవస్థానంలోకి ప్రవేశం .ఆటంకం పెడుతున్నారు. కనుక యీ బిల్లు అమలుపరచాలని దానికి సరైనటువంటి కార్యక్రమం తీసుకోవాలని కోరుతున్నాను. హరిజనులకు ప్రభుత్వం చెయాల్సిన పనులలో మొట్టమొదట చెయాల్సినది యీ భూములను పంచెవిషయంలో చెయాల్సి వున్నది. పొరంబోకు భూములు చాల లక్షల ఎకరాలువృధాగా పడివున్నాయి. అభ్యంతరకరమైనవి కావు. వాటిని క్రమంగా పట్టాలకు యిచ్చి వాటిని పరిష్కారం చేసినట్లయితే, ఆర్థికంగా వాళ్లను బాగుచేయడానికి వీలవుతుంది. నూటికి 90 మంది వ్యవసాయంమీద ఆధారపడివున్నారు. కనుక వెంటనే శివాయిజమాభూములను పట్టాకుకవ్వడానికి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం వారి భూసంస్కరణవిధానం పత్రికలలో పడినప్పటికీ అపరాధాలు ఎకరాకు 70 రూపాయలవరకు వేస్తూనేవున్నారు. చాలాసార్లు యీ విషయం debate

[SRI S. VEMIAH] [25th March 1954

చెసినప్పటికీ penalties తీసివేయలేక పోతున్నారు. ఈ రోజు వరకు penalties తీసివేయలేదు. పోతె ఆయకట్టుదార్లకు చాల నష్టం కలుగుతుందని, చాల ఆందోళన బయలుదేరుతుంది. ఇది శుద్ధఅబద్ధము. భూముల విధానంలో బ్రిటిషువారు వుండగా depressed classes lands reserve చేసి (నిమ్నజాతులకు) D.C.లకు యివ్వచూశారు. Reserve చేయబడినవి Alienated lands redeem చెయుటకు తగు చర్య తీసుకోడానికి కాల. విలంబన జరుగుతున్నది. పూడిపర్తిగ్రామంలో 2 వేల ఎకరాలు భూమి వున్న విషయం మద్రాసులో వున్నప్పుడు సంజీవయ్యాగారికి చెప్పాము. రెండు వేల ఎకరాలు యివ్వమని చెప్పలేదు. కనీసం 5 వందల ఎకరాలుఅయినా యిమ్మని memorandam యిచ్చాం సంజీవయ్యాగారికి కలెక్టరుగారికి వ్రాసినప్పటికీ నాకు తెలియకుండా కలెక్టరు 5 వందల ఎకరాలు cancel చెయమని వ్రాసినట్లు తెలుస్తున్నది. ఇవి ఆక్షేపణకరమైన భూములుకావు. Dry lands 2 వేల ఎకరాలు వున్నవి. వాటిని హరిజనులకు యివ్వడానికి ఆలస్యం చేయకుండా సరైన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. పెనుబర్తి గ్రామంలో ఆక్షేపణలేనటువంటిది 150 ఎకరాల భూమి వున్నది. దానిగురించి చర్య తీసుకోవాలని, ఆ భూమి పేదలకు యివ్వాలని కోరుతున్నాను. పాపిరెడ్డిపాళెం గ్రామంలో tank bed lands సాగుచేసిన హరిజనులకు ఎకరానికి 60, 70 రూపాయలు penalty వేశారు. Revenue Minister గారికి యీ హరిజనులు కలిసి నష్టాన్ని గూర్చి అర్జీలు పెట్టుకున్నారు. ముత్యాల పాలెంలో house sites యివ్వడంలో ఆలస్యం జరుగుతున్నది. ఈ విధంగా మొటమొదట తీసుకున్నవి ఆమోదించకుండా పలుకుబడిదారుల ఆక్షేపణవల్ల మానివేస్తున్నారు. రామన్నగారిపల్లె గ్రామంలో భూముల విషయమై ఎలాంటి ఆక్షేపనలు లేవు. Penalty రద్దుచేసి యీ భూములు పట్టాలకు యివ్వమని తుదకు పర్మిషన్ యివ్వమని కోరితే ప్రభుత్వము యివ్వక ఆలస్యము చేయుచున్నది. ఇండ్ల స్థలములు యివ్వడానికి Land Acquisition Act ను తొందరగా సవరణచేయమని కోరుతున్నాను. ఈమధ్య ప్రశ్నల సమయంలో డొంకల గూర్చి అడిగితే వీటినిగురించి రోడ్లున్నాయికనుక drop చేశాము అన్నారు. పురిణిగ్రామంలో చాల నీటిముంపుతో డొంక వుంది. అది రోడ్డుఅని భావించవచ్చునా ? రోడ్లు అధమంగా వున్నాయి. ఇటువంటి urgent cases కి preference ఇవ్వాలని కోరుతున్నాను. మంచినీటి బావులు వారి యిష్టం వచ్చినచోట్ల కాకుండా హరిజనులకు అందుబాటులోనున్న ప్రదేశంలో పెట్టడానికి preference యిచ్చి సరైన orders యివ్వాలని కోరుతున్నాను. వున్నవారికే మరికొన్ని బావులు త్రవ్విస్తున్నారు. అవిధంగాకాక హరిజనులకు అందుబాటులో నుండేవిధంగాను బావులు బొత్తిగాలేని గ్రామాలకు త్రవ్వించ ప్రార్థిస్తున్నాను. ఇవన్నీ పరిశీలించి హరిజనులకు సహాయం చేయాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను."

25th March 1954] [SRI S. VEMIAH]

[SRI K. Nagabhushanam occupied the Chair]

*SRI K. SANTHAPPA :—"అధ్యక్షా! యీ హరిజన డిమాండుపై మాట్లాడవలసివచ్చినందులకు చాలా ఆనందించుచున్నాను. హరిజనులకు చేయదలచుకొన్న కార్యక్రమాన్ని ఆ యా జిల్లా అధికారులకు ముందుగా తెలియపరచవలయును. శ్రీ బాపనయ్యగారు, వేమయ్య గారు దీనిని గురించి విశదముగా ప్రభుత్వానికి నివేదించారు. హరిజన ఉద్యమములో ప్రభుత్వము చేయదలచిన కార్యక్రమములో ఉద్యోగాలు కనీసము 50% వంతులైనా మా హరిజనులకు యివ్వవలెను.అనంతపురంజిల్లాలో హరిజనులు మూడులక్షలకు ఎక్కువగనే వున్నారు. ఒకరుమాత్రం లేబర్ రెవిన్యూ యిన్‌స్పెక్టర్ ఉద్యోగములో వున్నాడు. దీనినిబట్టి హరిజనోద్యమానికి ఏమి మేలుచేయుదురో నాకు తెలియదు. ఉద్యోగాల విషయాలలో స్కాలర్‌షిప్ విషయాలలో చాలా అన్యాయములు జరుగుతూఉంటాయి. యిది మొట్టమొదటి కార్యక్రమము. మాకు నీటివసతి గృహవసతి కలుగజేస్తామన్నారు. మమ్ములను జాంబవంతులని పంచము లని, ఆది ఆంధ్రులని, ఆఖరున హరిజనులని అనుచున్నారు. ఈ అస్పృశ్యత ఎన్నడుపోవునో పల్లెటూళ్లలో మహాఘోరముగా నున్నది. 1925 వ సం॥నుండి అస్పృశ్యత నివారణకుగాను నేను గంటకొట్టిన వాడను. యింకను మహాకష్టముగానే యున్నది. పల్లెటూళ్ళలో చాలా అన్యాయములున్నవి. అరుంధతి మా ఆడబిడ్డనియు వశిష్టుడు అల్లుడనియు హరిశ్చంద్రుడు మా శేవచేసెననియు వారితో సమానులని వేదాలలో చెప్పినారు. యీ విషయము ప్రభుత్వము చక్కగా తీసుకొనవలయునని నా మనవి.

ఇండ్ల విషయములో చాలా చెప్పినారు. కో-అపరేటివ్ డిపార్టుమెంటు అప్పులిచ్చి సహాయము చేయవలెను. మాకు కొంతమందికి భూములున్నవి కొంతమందికి భూములు లేవు. కవులుకు, కోరుకు, గుత్తకు ధనికవర్గమువారి భూములు సాగుచేయు బీదలయిండ్లు ఆయకముగా నుంచుకొని, పంచాయితీ యేరియాలో మునిసిపాలిటీలో వున్నవి, తక్కావీ అప్పులు యివ్వవలెను. ప్రభుత్వమువారు యీ విషయములో పాటుపడుతున్నారు కాని, యింకా ఎక్కువగా అభివృద్ధికొరకు శ్రద్ధవహించవలెను.

యిప్పుడు మేము అగ్రజాతులలో కలిసిపోయామని రిజర్వు సీటులు తీసివేయవలెనని అంటున్నారు. కాని వారిలో మేము కలిసి భోంచేయు పరిస్థితులు యింకా రాలేదు. మాకుయివ్వబడిన రిజర్వు సీట్లు యింకా 10 సం॥ పాటు వుంచుదురని వేడుతాను."

SRI S. NARAYANAPPA :— "అధ్యక్షా! ఈ హరిజనశాఖ అభివృద్ధి కార్యక్రమంక్రింద ప్రభుత్వంవారు కేటాయించిన మొత్తము డిమాండును నేను సమర్థిస్తూ, ఈ అభివృద్ధి కార్యక్రమంలో హరిజనులకు జరుగవలసిన సౌకర్యములను వెనువెంటనే ప్రభుత్వం గుర్తించకపోయిన అంశాళన తప్పదనియు, సహాయసానుభూతులు ప్రభుత్వమునకు చేకూరవనియు మనవి చేయుచున్నాను. రాష్ట్రం మొత్తంమీద కొన్ని కొన్ని గ్రామాదులలో గృహ వసతులకు స్థలములు అక్కడక్కడ కొన్నిమాత్రం కేటాయించినారు. అయితే ఆర్థిక సహాయములేక ఇండ్లు కట్టుకొను స్థితిలోలేక బాధ పడుతున్నారు. హరిజనులకు కో-అపరేటివ్ బిల్డింగు సొసైటీలు యేర్పరచి ఆర్థిక సహాయము ఇచ్చి గృహనిర్మాణ వసతులు కల్పించవలెను. తరువాత రాష్ట్ర ప్రభుత్వంవారు లక్షలకొలది రూపాయలను హాస్టల్సుకు ఇస్తున్నారు. ఇది చాల అభినందించవలసిన కార్యమే. ఎంతోమంది హరిజన విద్యార్థులు B. A. లు M. A. లు చదివి ఉద్యోగాలు లేక అల్లాడుతున్నారు. అన్ని విద్యార్హతలు గల హరిజనులు ఉద్యోగములకొరకు ప్రభుత్వం వద్దకునెళ్లి విజ్ఞప్తులు చేసుకొన్నను, వారికి విద్యార్హతలను గమనించి తగిన ఉద్యోగములను కేటాయించక వారిని ఆదరించవలయునని కోరుతున్నాను.

"హరిజనాభివృద్ధి శాఖక్రిందనే వెనుకబడిన జాతుల అభివృద్ధికూడ చేర్చారు. హరిజనశాఖా మంత్రిగారే యీ వెనుకబడినజాతుల అభివృద్ధి శాఖను నిర్వహిస్తున్నారు. రాయలసీమలోఉన్న 'సెట్టిబలిజ' వాండ్లకు విద్యా సౌకర్యములు అందడం లేదు. చివరకు మూడు సంవత్సరముల నుండి ఆందోళన జరుగుచున్నను విద్య విషయంలో ప్రభుత్వం వెనుకబడిన జాతులవారి లిస్టులో రాయలసీమలోని శెట్టిబలిజను ఇంతవరకు చేర్చలేదు. ప్రభుత్వం ఈ చిన్న కార్యక్రమాన్నీ జరుపకపోతే ఈ సెట్టిబలిజ వారివద్ద నుంచి ఆందోళన పెద్దగ బయలుదేరు తుంది. అందువల్ల ఇప్పుడైన ప్రభుత్వం వెనుకబడిన జాతుల లిస్టులో సెట్టిబలిజలను చేర్చవలెనని కోరుతున్నాను. ఇదియునుగాక వెనుకబడిన జాతుల వారి అభివృద్ధికి 1954-55 సం॥నకు కేటాయించిన డబ్బు చాల తక్కువ. రాష్ట్రం మొత్తంమీద నూటికి అరవై లేక డెబ్బై జనాభా గల యీ వెనుకబడిన జాతులవారి అభివృద్ధికింత తక్కువమొత్తం కేటాయించడం సమంజసముగాలేదు. ఈ మొత్తమును 5 లక్షలకైనా పెంచవలెనని కోరుతున్నాను. వెనుకబడిన జాతులలో ఉన్నత విద్యావంతులైనవారు తగిన ఉద్యోగములు లభించక దరి, దాపుగానక అల్లాడుచున్నారు. కాబట్టి ప్రభుత్వంవారు ఉద్యోగాలలో వారికి యివ్వవలసిన పర్సెంటేజిప్రకారం ఉద్యోగములు ఇవ్వవలెనని

కోరుచున్నాను. ఉద్యోగములలోనున్న వెనుకబడినజాతులవారికితగిన ప్రమో షనులు యివ్వక చాలా అన్యాయము జరుగుచున్నది. దీనిని వెంటనే ప్రభు త్వము గమనించి యీ అన్యాయము తొలగించ గలందులకు కోరు చున్నాను. హరిజనులకు విద్యార్థి గృహ వసతులలో ఇచ్చే గ్రాంటు చాలడంలెదు. ఒక విద్యార్థికి 15 రూపాయలనుండి 20 రూపాయలకు పెంచవలెనని ప్రభుత్వమును కోరుతున్నాను. ఇప్పటి ధాన్యపు యితర వస్తు వుల ధరలనుబట్టి చూచితే, మిరపకాయలు చింతపండు మొదలైన వస్తువులు రేటు చాలా హెచ్చుగా నున్నది. ఈ పరిస్థితులను గమనించి గ్రాంట్లును పెంచవలెనని విజ్ఞప్తిచేస్తున్నాను. హరిజన హస్టల్సు మానేజరులకు నిర్ణ యించిన విద్యార్హతలను తొలగించవలయును. ప్రభుత్వం ఈ హరిజనాభివృద్ధి కార్యక్రమంగురించి ఒక Bulletin ను ప్రభుత్వం అచ్చువేయించి ప్రచార నిమిత్తం ఏర్పాటుచేయవలయునని విజ్ఞప్తి చేయుచున్నాను."

SRI K. MALAKONDAYYA:—"అధ్యక్షా! ఈ రోజు ప్రభుత్వం హరిజన అభివృద్ధికోసం యీ బడ్జెట్‌లో, కేటాయించినటువంటి ఈ మొత్తం, మన రాష్ట్రంలోనున్న హరిజనులకు, ఇప్పుడు వారు ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించటానికి ఏమాత్రం తోడ్పదని అభిప్రాయపడు తున్నాను. మదరాసు అసెంబ్లీ వున్నప్పటినుంచి యీ హరిజన అభివృద్ధి కోసం బావులువిషయంలో, ఇండ్లస్థలాల విషయాలలో, బంజరుభూముల విష యంలో, హరిజన హాస్టల్సు విషయంలో తదితర సమస్యలమీద ఎన్నొ సూచ నలు ప్రభుత్వదృష్టికి తెచ్చాము. అప్పటినుంచి యిప్పటివరకు కనీసమైన సౌకర్యాలను కల్పించటానికి, ఏ చర్య యింతవరకు తీసుకున్నట్లు, కనుపించదు.

ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ఇండ్లస్థలాల సమస్య ఒక పెద్ద సమస్యగా మన రాష్ట్రములో వచ్చింది. మా తాలూకాసమస్య వచ్చి నప్పటికి, దాదాపు ఒక్క తాలూకాలో 3 నదులు, గుండ్లకమ్మ, పాలేరు, మూసి పారుతున్నాయి. దాదాపు రెండు సంవత్సరాలకొకసారి, యీ యేటి దరి గ్రామాలు ఎక్కువగా హరిజన పల్లెలు వరదలవల్ల కొట్టుకొనిపోయి, ప్రజలు చాలా చిక్కులకు లోనవుతున్నారు. దానినిగురించి, ప్రభుత్వదృష్టికి, మంత్రులదృష్టికి మెమోరాండములద్వారా సూచనలు చేసియుంటిమి. ఐతే ప్రభుత్వము దీనిమీద యేమీ చేయలేదు. ఇటువంటి ప్రమాదాలకు గురిఅవుతున్నా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోలేదని గుర్తించాలని, నేను చెప్పుతున్నాను. కరవది గ్రామం ఒకటివుంది. 20 సంవత్సరాల నుండి, యేటి ప్రమాదాలకు గురి అవుతున్నామని, ఇండ్ల స్థలాలు కావలెనని, అనేక రాయబారాలు చేశాం. ఇంత వరకు యేమీ కాలేదు. కరణాలకు పంపించాం, తాహశీల్‌దార్లకు పంపించాం, అని యీలాంటి కుంటిసాకులు చెప్పుతున్నారు. ఇంతవరకు అక్కడివారికి

[SRI K. MALAKONDAYYA] [25th March 1954

ఇండ్ల సమస్య పరిష్కారంకాలేదు. నాగుల వుప్పలపాడు, పొందూరు, త్రొవ గుంట, రాజవారిపాలెం, ముక్తినూతులపాడు, కరవది, పుల్సి వగయిరా గ్రామాలు యేటివంచ గ్రామాలు. ఇక్కడి హరిజనులకు ఇండ్ల స్థలాలు ఇవ్వమని కోరుతున్నాము. ప్రభుత్వం ఇప్పటికైనా కండ్లుతెరచి, యీ సమ స్యను పరిష్కరించమని చెప్పుతున్నాను. రివిన్యూ డిపార్టుమెంటు, Harijan Welfare Department, Health Department, ఒకదానితోఒకటి సరిగా సమన్వయంలేక పనులు కుంటుపడుతున్నాయని చెప్పారు. తొందరగా పరిష్కార మార్గమయ్యేలాగ, యీ సమస్యను చూడాలని చెప్పుతున్నాను. తరువాత హరిజన్ హాసల్సు కొన్ని వున్నాయి. ఇవి సక్రమంగా పనిచేస్తున్నవా? లేదా? అని ప్రభుత్వం చూడుటలేదు. గుంటూరులో ఒక కాలెజీ హాస్టలు వుంది. 70, 60, మంది students వున్నారు. వీరికి యింతవరకు గ్రాంట్సుగాని, స్కాలర్ షిప్పులుగాని, చాలా తక్కువగాయిస్తున్నారు. రూ 15-0-0 లు కంటే ఎక్కువ యివ్వటంలేదు. కనుక యీ కాలేజీ విష యంలో, ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, ప్రభుత్వాన్ని విజ్ఞప్తిచేస్తున్నాను. బావుల సమస్య, బంజరు భూముల సమస్య, ఇటువంటివి ఎన్నో ప్రభు త్వదృష్టికి తెచ్చాం. ఫైళ్లలో మాత్రం వున్నాయి. వాటిని, బైటికితీసి, పని చేయాలని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

SRI. KAVALI NARAYANA:—"అధ్యక్షా, హరిజనులకు 50 లక్షల చిల్లర కేటాయించిన ధనం బడ్జెట్టులో కనిపిస్తున్నది. దానికి అంత వరకు ఖర్చు కానక్కరలేదు. ఇండ్ల నివేశన స్థలాలగురించి, ప్రభుత్వానికి ప్రతి గ్రామంలోను, ప్లానులు వుంటవి. గ్రామకంతం భూమిని, రైతు సాగు లోకి 20 సెంట్ల కంటె, మించి వుండగూడదని Act లో వున్నది. ఇంత కంటే ఎక్కువ స్థలములను, రైతులు స్వాధీనము చేసుకొని, సాగు చేస్తున్నారు. ఈ ఇండ్ల స్థలాల వారికి యీ గ్రామకంతం యివ్వడానికి ప్రభుత్వం—మునసబు కరణాలలోను, రివిన్యూఇన్స్పెక్టర్లతోను సంప్రదించి చేయుటకు, ఎంత కాలమైనా, వీరికి లభ్యంకాదు. శ్రీ పంతులుగారు చేయ గలరనే, ఆత్మ విశ్వాశం మాకువుంది. ప్రతి గ్రామంలోను గ్రామకంతం ఎంత అని తెలుసుకుంటే, ఆ ప్రకారం—ఇండ్ల నివేశన స్థలాల విషయం, తేలిపోగలదు. దీనివల్ల హరిజనులు కొంత సౌకర్యం పొందుతారు. హరిజనులకు యివ్వవలసిన స్కాలర్ షిప్పులు—మా జిల్లాలో రెండు గవర్న మెంట్ హాస్టల్సు వున్నవి. 40 మంది పిల్లలున్నారు. ప్రయివేటు హాస్టలు ఒకటివుంది. గాంధీ దీనబంధు హాస్టలని, ఒక పెద్ద పేరువుంది. 50, 60 మంది, బాల బాలికలువున్నారు. దాని మేనేజిమెంటు బాగుండలేదు:, తిండి చాలా అసౌకర్యముగావున్నది. మంత్రిగారు నాతో వస్తే—అక్కడ పిల్లలు ఎంత అవస్థలు పడుతున్నారో, ఋజువుచేస్తాను. స్వంత మేనేజి

25th March 1954] [SRI KAVALI NARAYANA]

మెంటు వున్న హాస్టల్సు పూర్తిగా నాశనమైపోతవి. విద్యా సౌకర్యాలు అంత మాత్రముగానే వున్నవి. వుద్యోగస్తుల రిపోర్టులు చదువుకొని, అవి సరిగా నడచిపోతున్నవని అనుకుంటున్నారు. అది శుద్ధ అబద్ధము. ఇటువంటి వాటిని మంత్రులు పర్యటన చేసినప్పుడు, స్థానిక కమిటీలవారు, M.L.A లు, ఈ అన్యాయమును, పరిశీలించాలి, మా జిల్లాలో 28 మంది దరఖాస్తులు పెట్టారు-హయ్యరుగ్రేడు ట్రయినింగ్ ప్యాసయినవారు, వీరిలో, 4 గురికో, ముగ్గురకో అర్డర్సు యిచ్చారు. ఈ ట్రయినింగ్‌కు దరఖాస్తు ఫారములు వుంటాయి. వాటికొరకు డి. ఇ. ఓ. గారి ఆఫీసులో అడిగితే—సప్లయి కావటం లేదంటారు. టైపు చేసి పంపితే—గవర్నమెంటు ఫారాలు వుండాలిగాని—టైపువి, పనికిరావంటున్నారు. దానివల్ల—బీదవారు, చాలా అవస్థలు పడుచున్నారు. Higher grade ట్రయినింగ్ ప్యాసయినవారిని—వారి గ్రామాలలో కాకుండా, సగం జీతంమీద పైగ్రామాలకు పంపుతున్నారు. వారికి జీతము చాలక, చాలా యిబ్బందులు పడుతున్నారు. ఎలిమెంటరీ పాఠశాలలో—ఏ గ్రామములలో, ట్రయినింగ్ ప్యాసయినవారిని, ఆ గ్రామాల్లోనే, స్థానిక స్కూళ్లలో వేయవలసినదిగా కోరుతున్నాను. హెల్తు ఆఫీసర్లు—అంటు వ్యాధుల విషయములో—చాలా అవస్థలు పెట్టుచున్నారు.మా ఇండ్లవద్ద అంటు వ్యాధులు రావటానికి—అవకాశాలువున్నవి. టీకాలు వేయవలసి వచ్చినప్పుడు—యీ హెల్తు డిపార్టుమెంటువారు గొర్రెల వలె నిలుచోబెట్టి టీకాలు వేస్తున్నారు. మలమల మాడే ఎండలో పిల్లను నిలుచోబెట్టి యీ Health డిపార్టుమెంటువారు, అవస్థలు పెట్టుచున్నారు. ప్రభుత్వంవారు, ఈ డిపార్టుమెంటు వారికి—తగిన సలహాలు యిచ్చి, యిబ్బందులులేని పద్ధతులలో—టీకాలు జరిపించటానికి—ఏర్పాటు చేయాలి."

"రెండవది తలారీలు మొదలైనటువంటి గ్రామ నౌకర్లున్నారు. వీ రేమి చేస్తున్నారు? ప్రస్తుతము గ్రామాల్లో అస్పృశ్యత నివారణ కావాలని, సామాన్య ప్రజలతో పాటు హరిజనులనుకూడ సమానంగా చూడవలెనని చెప్పుతున్నారేగాని, ఆ విధంగా జరగడంలేదు. వీరికెదో సహాయము జరుగబోతుందని కొంచెము ఆశతో ఉండినాము, కాని హరిజనులకు అటువంటి సౌకర్యములేమి జరగలేదు. ఎక్కడైనా పనికి పోయినప్పటికిని, హరిజనుడని పెరు చెప్పిన వెంటనే లేదు అని చెప్పుతారు. District Board లో మూడు సంవత్సరాలుండినను, అప్పుడు హరిజనులకు కొంత ప్రాతినిధ్యం ఇస్తూయుండినారు. అట్లాగె ప్రతి డిపార్టుమెంటులోను, ఈ హరిజనులకు కొంత ప్రాతినిధ్యం కలిగించి అస్పృశ్యతను తొలగించవలెనని మనవిచేస్తున్నాను. Health Department వీరికి కొన్ని సౌకర్యములు కలిగించినట్లతే, వీరికి వ్యాధులు రాకుండాపోతాయి. మంచినీళ్ల బావుల సౌకర్యముకూడ వీరికి కలుగజేయవలసి యుంటుంది. ఇప్పుడు మంచినీటికి వారికి చాలా ఇబ్బం

[SRI KAVALI NARAYANA] [25th March 1954

ఢిగా యున్నది. తరువాత వీరికి ఇండ్ల స్థలాలు యిచ్చి, వసతి సౌకర్యములు కూడ కలిగించవలెనని మనవిచేస్తున్నాను. ముఖ్యముగా వీరికి విద్యా సౌకర్యములు కలిగించవలసియుంటుంది. ఈ హరిజన హాస్టల్స్‌కు మేనేజ్ మెంటును వెంటనే తొలగించాలని కోరుతు విరమిస్తున్నాను."

SRI. P. VENKATASUBBIAH.—" అధ్యక్షా, ఈ హరిజన సంక్షేమానికి గాను రూ 56,21,000 లు, ఖర్చు పెట్టడానికి నిశ్చయించి నందుకు మా సంతోషమును తెలియపరుస్తున్నాము. ఇందులో సగ ముకు పైగా establishment క్రింద ఖర్చు పెట్టునట్లు సూచింపబడి యున్నది. అయితే, జిల్లాలో Harijan Welfare Officer ను తీసివేసి పైన ఉండే Director Office మాత్రము ఒకటిఉంటే బాగుపడు తుందని తెలియజేశారు. కాని, ఇది మనిషికి తలమాత్రం ఉండి కాళ్లు చేతులులేని మోస్తరుగఉంటుది. Director ఎక్కడో ఒకచోటఉండి జిల్లాలో జరుగుచున్న వ్యవహారాలను చూచుకోవడం చాలా కష్టతరమై విషయం. ఈ Harijan Welfare Officer ను Planning Officerలో merge చేయడం మంచిదికాదు. హరిజనులకు ప్రత్యేక ఆఫీసులు లేకపోయినట్లైతే హరిజన సమస్యలు పరిష్కరించడం సాధ్యంగాదు. కనుక ప్రతి జిల్లాకు ప్రత్యేకంగా జిల్లా Harijan Welfare Officer ఉన్నట్లైతే, ఈ విషయాలను ప్రత్యేకంగాచూచుకోగలరు. గవర్నమెంటులో ప్రత్యేకంగా ఆఫీసర్లుఉన్నప్పుడే, ఎన్నో చేయవలసిన పనులు చేయుటలేదు. ఇక Staff గనుక లేకపోయినట్లైతే పరిస్థితులు ఏ విధంగాఉంటాయో ఊహించుకో వచ్చును. కనుక ఈవిధంగా ప్రభుత్వము వీరికి కన్నీళ్లుతుడిచెందుకే చేస్తున్న దని అనుకోవలసియుంటుంది. కనుక జిల్లాలలో హరిజన Welfare Officer ఉండవలసిన అవశ్యకతఉన్నది. వీరిని Planning Officers లో merge చేయకూడదు. ఈ Director's Office మధ్యన ఒక post office మాదిరి పనిపాటు లేకుండాఉన్నది. కనుక ఇటువంటివి తీసివేసినట్లైతే ప్రభుత్వ మునకు కొంత ఖర్చు తగ్గుతుంది. జిల్లాలలోఉండి పని చేయడానికి వీలుగా ఉండేటటువంటి జిల్లా వెల్ ఫేర్ ఆఫీసర్లను ఉంచాలని నేను మనవి చేస్తున్నాను."

" తరువాత హరిజనులకు ఇండ్లు కేటాయింపుచేసే విషయములో ఒక్కొ క్కప్పుడు విలువగల భూములను తీసుకోవలసియున్నది. నెం 1957 రు జి. ఓ. ప్రకారం, విలువగల భూములకు అర్ధ ఖరీదు వసూలు చేస్తున్నారు. వీరు ఈఅర్ధ ఖరీదుఅయినా కట్టుకోలేని పరిస్థితిలో ఉండడం వల్ల, వీరికి ఇళ్లు లేకపోవడం జరుగుచున్నది. అనేక విషయాలలో కొన్ని కేసులలో, సంవత్సరాల తరబడి ఇళ్లు స్థలాలు కేటాయింపు

25th March 1954] [SRI P. VENKATASUBBIAH]

కాకుండా ఉన్నవి, ఆ G.O. ప్రకారం, dry land అయితే, ఒక్కొక్కరికి 5 Cents ఇవ్వవలసిందనియున్నది. నిజముగా హరిజనులు డబ్బుకట్టుకొనే పరిస్థితులలోలేరు. కనుక ఈ G.O. ను రద్దుచేసి వారికి ఉచితంగా ఇండ్ల స్థలాలు ఇవ్వవలసిందని ప్రార్థిస్తున్నాను. తరువాత ఈ Harijan Welfare కు, ప్రత్యేకమైనటువంటి శాఖను ఏర్పాటు చేస్తేనే మంచిదని, దీనిని planning శాఖతో merge చేయకూడదని మరల మనవిచేస్తున్నాను. తరువాత 1932 వ సంవత్సరములో డాక్టర్ అంబేత్కర్‌గారి పూనా pact జరిగింది. అందులో ఒక షరతు పెట్టారు — ఎప్పుడైనా సరే హరిజనాభ్యుదయానికి వ్యతిరేకంగా, హరిజనులకు కష్ట నష్టములు కలిగించే విధముగా ప్రభుత్వము వ్యవహరించినపుడు హరిజన సభ్యులు ప్రభుత్వ పక్షములో ఉన్నప్పటికిని, ప్రభుత్వమునకు వ్యతిరేకంగా వోటు చేయవచ్చునని ఆ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. కనుక అటువంటి సందర్భంలో హరిజన సభ్యులు ప్రభుత్వమునకు వ్యతిరేకంగా వోటు చేస్తే, వారిని అనుమానించకూడదని మనవి చేస్తున్నాను మాకు కలుగజేసిన హక్కును సద్వినియోగము చేసుకొంటున్నంత మాత్రము చేత మమ్ములను అనుమానించకూడదు. Constitution of India 46 వ సెక్షనులో అందరికి సమానంగా ఆర్థికాభివృద్ధి కలిగించాలని ఉన్నది. దాని ప్రకారం హరిజనులుగా ఉండేటటువంటివారు అభివృద్ధికి రావడానికి ప్రత్యేకమైనటువంటి సదుపాయాలకు అర్హులు ఉన్నారు. అటువంటప్పుడు ఈ ప్రభుత్వము వారికి ప్రత్యేక సదుపాయాలు కలుగజేయక అభివృద్ధి నిరోధకంగా వ్యవహరించినప్పుడు ప్రభుత్వములో ఉన్నటువంటి సభ్యులు వ్యతిరేకంగా ఓటు చేయడానికి నిశ్చయించితే, అందులో తప్పులేదని మనవిచెస్తున్నాను. Article 46 ప్రకారం, ప్రత్యేక సదుపాయాలు కలిగించాలని ఉన్నప్పుడు, ప్రభుత్వము ప్రత్యేక దృష్టితో హరిజనుల సమస్యలను పరిష్కరించాలి. ఇప్పుడు ప్రభుత్వము వీరికొరకు ఖర్చు పెడుతున్న మొత్తములో ఎక్కువ భాగము హరిజన Officers కు ఖర్చుపెట్టుతున్న విషయము ప్రభుత్వం గమనించవలసినదిగా వారి దృష్టికి తెచ్చుచున్నాను. తరువాత హరిజన Hostels ఇప్పుడు రాయలసీమలో జిల్లాకు 10, 12 మాత్రమే ఉన్నవి. హరిజన population చూస్తే 13% ఉన్నారు. గుంటూరు జిల్లాలో 13% మాత్రం హరిజనులున్నప్పటికి, 121 Hostels ఉన్నాయి. ఆ విధంగా సర్కారు జిల్లాలో ప్రతి జిల్లాలో 60 కి మించిఉన్నాయి. రాయలసీమలో hostels చాలా తక్కువగా ఉన్నాయి. Scholarships విషయంలోగూడ సర్కారు జిల్లాలలో ఎక్కువగా ఇస్తున్నారు. రాయలసీమలో చాల తక్కువ. కనుక విద్యావిషయకంగాను, గృహ వసతి విషయములోను, ఈ హరిజనులకు హెచ్చు సదుపాయాలను కలుగజేయాలని మనవి చేస్తూ విరమిస్తున్నాను. "

[25th March 1954

SRI SRUNGARAM :—" అధ్యక్షా, హరిజన డిమాండు క్రింద 56,21,000 రూపాయలు కేటాయించినందులకు, హరిజన ఫండు క్రింద 10 లక్షలు కేటాయించడం నాకు చాలా సంతోషము కలిగించింది. అయితే హరిజనులకు వినియోగించడములో హరిజనాభ్యుదయానికి అని చెప్పనప్పటి కిని, యీ సొమ్ము ఖర్చు చేయడం ఆచరణలోకి వచ్చేసరికి సక్రమ పద్ధతిని ఉపయోగపడక పోవడము చాలా శోచనీయముగా వున్నది. ఈ విషయ ములో నేను ఒక ఉదాహరణ చెబుతున్నాను. మా చిత్తూరు తాలూకాలో మొగల్తూరు హరిజనవాడలో 70 యిళ్లు వున్నవి. మాకు అక్కడ బావిలే నందువల్ల 1948 వ సంవత్సరము ఒక చేదబావి తీయటానికి ప్రారంభించారు ఈ బావి యింతవరకు పూర్తికాలేదు. ఈ విషయమును గూర్చి నేను వుమ్మడి మద్రాసు రాష్ట్రములో జనరల్ ఎలెక్షనులు అయినతరువాత మొదటి బడ్జటు సమావేశములో ఒకసారి, తరువాత సమావేశములో మరొక సారి ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. ఇప్పుడు మళ్ళీ యీ విషయమును గురించి మనకు ఆంధ్ర రాష్ట్రము ఏర్పడిన తరువాత నేను మాట్లాడడము మొదటిసారి అయినప్పటికిని యీ విషయమును గురించి మూడవ సారిగా మాట్లాడుతున్నాను. కలెక్టరుకు, తహశ్శీలుదారుకు ఓవర్సీరుకు గూడా యీ విషయము చెప్పాను. కాని పనిమాత్రము ఆచరణలో సూన్యముగానే ఉన్నది. ఈ బావికి యిద్దరు కంట్రాక్టుదార్లు వున్నారు. వారి పేర్లు శ్రీరాములు నాయుడు, మునుస్వామి నాయుడు అని చెబుతున్నాను. కంట్రాక్టుదార్లు యీ బావిని యింతవరకు పూర్తిచేయలేదు. ఇలాంటివి యింకను చాలావున్నవి. మొగల్తూరు, చెర్లోపల్లి, యిసుకపల్లి వగైరా గ్రామాలలో హరిజనుల కొరకు చాలా స్కీములు వేసియున్నారు, మా గ్రామం విషయములో మాకు మంచి నీళ్ల బావి అనేదిలేదు. గ్రామాలలోని బావి నుంచి మమ్ములను మంచినీళ్లు తెచ్చుకోనివ్వడములేదు. మేము అంటరాని వారిమని ప్రజలు అంటున్నారు. అందుకొరకై మాకు వేరేమంచి నీటి బావి త్రవ్వించడము ముఖ్యావసరమైయున్నది. మేము ఉద్యోగస్తు లతో చెప్పకోవడమేగాని, ఏ పనులుగూడా ఆచరణలో ఒక్కటిగూడా పెట్టి నట్లు కన్పించడములేదు. నేను యిక్కడ శాసన సభలో ప్రభుత్వమువారు తెచ్చే డిమాండ్లు బలపరుస్తున్నాను. ప్రతి పక్ష సభ్యులు మా గ్రామాలకు వచ్చినప్పుడు వారు చెప్పేమాటలకు మా హరిజనులు నన్ను ప్రశ్నిస్తే, నేను వారికి సమాధానము చెప్పలేక బోతున్నాను. ప్రభుత్వోద్యోగస్థులు చేసేవి చాలా అక్రమాలు, అన్యాయాలు కనబడుతున్నవి. హరిజనుల కొరకు ప్రభుత్వమువారు డబ్బు కేటాయించామని చెబుతున్నారు. ఈ డబ్బు యేమవుతున్నదో ప్రభుత్వమే గుర్తించాలి. హరిజనులకు చేసినది ఒక కార్యక్రమము ఆచరణలో కనబడదు. ప్రభుత్వము యీ కార్యక్రమాలు సక్రమ పద్ధతులలో నిర్వహింపచేయాలి. ఓవర్సీరు బావులకోసం ఎస్టిమేటు

25th March 1954] [SRI SRUNGARAM]

వేయడం, అయిదువేలు, ఆరువేలు శాంక్షను చేయించుకోవడం, 15 వంద లకు బావి పూర్తిచేయడం, మిగతా డబ్బుఅంతా జేబులలోకి ఎక్కించడం, యీ పరిస్థితులు కనబడుతున్నవి. ప్రభుత్వోద్యోగులు యీ విధంగా చేయ డం అరికట్టించాలి. వీరు హరిజనుల ఎడ అవలంబిస్తున్న విధానము సక్ర మమైనదిగాదు. హరిజనులకు సహకరించడము లేదు, ప్రభుత్వము యొక్క డబ్బు కాజేయడం కనబడుతున్నది. హరిజనుల కొరకు కేటా యించారనే సొమ్ము, మా హరిజనులకు యివ్వండి. మేమే ఆ పనులుచేసు కుంటాము అని అడిగితే, మీరు చేసుకోగలరా అని ఉద్యోగస్థులు అంటూం టారు. హరిజనుల కొరకు ఎస్టిమేట్లు వేసిన 5, 6 వేల రూపాయలు కంట్రాక్టుదారుల జేబులలోకి ముష్టాతిక పాలు పోతున్నది. హరిజనులకు యిళ్ల స్థలాలు యిస్తామని చెప్పి డిపాజిట్లు ఒక్కొక్కరి వద్ద రెండు వందలు డిపాజిట్లు తెచ్చే, ట్రెజరీ ఆఫీసరు వద్దకు వెళ్లి డబ్బు deposit తీసుకోమంటే తహశీల్దారు వద్దకు వెళ్ళమంటాడు. తహశీలుదారు వద్దకు వెళ్లితే, ట్రెజరీ ఆఫీసరువద్ద కట్టమంటారు. ఈ విధంగా చిక్కులు పెట్టారు; యింత వరకు యే స్థలాలు కనబడకపోవడముచేత, మా డబ్బు వాపసు యివ్వ మంటే, ఆ డబ్బు యివ్వరు. ఇక్కడికి అక్కడికి తిరగలేక విసుకుచెంది స్తున్నారు. జిల్లా కలెక్టరుగాని, తహశీలుదారుగాని, ఈ యిండ్ల స్థలాలు యివ్వడములో యే మాత్రము తోడ్పడడములేదు. చివరికి Local Administration మంత్రిగారు వస్తే వారికి యీ విషయాలు చెప్పాము. వీరే కాకుండా యింక గ్రామంలోవున్న కరణములు అనేకవిధాలుగా తిప్పలు పెడుతున్నారు. ఈ కరణములు పెట్టే యిబ్బందులు నేను వేరే చెప్పనవస రములేదు. అందరికి తెలిసిన విషయమే. హరిజనుల యిళ్ళ స్థలాల కొరకు ఏదో జి, ఒ. పుట్టిందని అన్నారు. దానికి కాపీ యివ్వమంటే, అది దొరకదు. శాసన సభలో మా హరిజన జాతికి చెందినవారు 20 మంది వున్నాము. ఇందులో చాలామంది ప్రభుత్వము హరిజనులకు సహాయము చేస్తారని ఆశతో, ప్రభుత్వం తెచ్చే డిమాండ్లను బలపరుస్తూ వస్తున్నాము. వాస్తవముగా మా హరిజనులకు ఇళ్ళ స్థలాలు యిస్తామని చెప్పి యివ్వ లేదు. భూములు ఇవ్వలేదు, గ్రామాలలో సౌకర్యాలు చేయించమంటే, ప్రభుత్వోద్యోగులు, కంట్రాక్టుదార్లు యీ డబ్బు అంతా తప్పు ఎస్టి మేట్లువేసి, అక్రమంగా డబ్బు కాజేస్తున్నారు. హరిజనులకు నిజంగా చేసిన మేలుయేమిటి అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇకమీదట నైనను ప్రభుత్వము హరిజనులయెడ తగు శ్రద్ధవహించి, హరిజనాభ్యుదయా నికి సక్రమ పద్ధతులను నిర్వహింపజేస్తూ తగు చర్యతీసుకుంటారని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.”

*SRI T. MALLAYYA;— “అధ్యక్షా, కొన్ని రోజులక్రితం మన హరిజన శాఖా మంత్రిగారు హరిజన వెల్ఫేరు డిపార్టుమెంటు యితర గవర్న

[SRI T. MALLAYYA] [25th March 1954

మెంటు డిపార్టుమెంట్లలో మర్జిచేయటానికి ప్రభుత్వము ఆలోచిస్తున్న ట్లున్నూ, దానికి వెంటనే చర్యతీసుకునేటట్లుగా వెల్లడి చేశారు. అయితే ఈ హరిజన వెల్ఫేరు డిపార్టుమెంటు ప్రత్యేకంగా హరిజనుల కొరకే ఏర్పడ్డది గనుక, హరిజనులు బాగా అభివృద్ధికి వచ్చేవరకు ఈ డిపార్టుమెంటును తీసి వేయవద్దని మంత్రిగారిని కోరుతున్నాను. ఆ డిపార్టుమెంటు తీసివేసి ఇతర డిపార్టుమెంట్లలో కలిపితే, ఇప్పుడు వచ్చే కొద్ది శ్రద్ధ సహాయముకూడా ఈ హరిజనులకు రాకుండా పోతుందని నా అభిప్రాయము. దానివల్ల నిస్పృహ ఏర్పడుతుందని హెచ్చరిక చేస్తున్నాను. అన్ని పార్టీలలోని శాసన సభ్యులు ఈ విషయములలో చాలా ఆందోళన పడుతున్నారు. Administration దృష్ట్యా, ప్రభుత్వానికి యిబ్బందులు వుంటే వుండవచ్చు. హరిజన శాఖకు ప్రత్యేకంగా ఆఫీసు వుంచటానికి గవర్నమెంటు పాలసీలకునూ నుుడిపెట్టడం భావ్యంకాదు. ప్రత్యేకంగా డిపార్టుమెంటు వుంటేనేగాని ప్రభుత్వానికి శ్రద్ధ కలుగదు. యితర డిపార్టుమెంట్లతో మర్జిచేస్తే, హరిజన శాఖ వెనుకబడి పోతుందని నాఅభిప్రాయము. కాబట్టి యీ డిపార్టుమెంటును యింకొక డిపార్టు మెంటుతో మర్జిచేయడం మంచిదికాదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ప్రత్యేకంగా ఆఫీసుపెట్టితే, ఖర్చు అవుతుందని అంటే ఎలాగు ? ఖర్చు అయ్యేది అవుతుంది. గాంధీమహాత్ముడుకూడా ఈ హరిజన శాఖను ముందుకు తెచ్చేటందుకు అన్ని విధాలా పాటుపడాలని చెప్పిన సంగతి ప్రభుత్వము మరచిపోకూడదని హెచ్చరిస్తున్నాను. ప్రభుత్వము యేదో విధంగా ఈ శాఖను వెనుకబడవేయకుండా ప్రత్యేక శ్రద్ధవహించాలని మనవి చేస్తు న్నాను.

" తరువాత రాష్ట్రములో unemployment problem రోజురోజుకు ఎక్కువ అవుతున్నది. అన్ని వర్గాలలోను ప్రబలమవుతూవున్నది. ఇతరత్రా భూ జీవనము వున్నవారుకూడా యీ వుద్యోగాలకే వస్తున్నారు. రాష్ట్రములో చదువుకున్నవారు ఏంతోమంది వున్నారు. ఇతర జీవనాధారము వున్న కూడా, ఉద్యోగాల కొరకు వెదకులాడుతున్నారు. ఉద్యోగాల విషయములో ముందు preference landless poor కు యివ్వాలని అంటున్నాను. భూ జీవనముగలవారు, వారికున్న influence ను ఉపయోగించుకొని ఉద్యోగాలు సంపాదించుకొంటున్నారు. అటువంటప్పుడు వేరే ఆధారము లేనివాళ్లకు, ఉద్యోగాలు దొరకకుండా అవస్థలు పడుతున్నప్పుడు వీరికి వుద్యో గాలు యే విధంగా దొరకగలవని అడుగుతున్నాను. ఈ విధంగా పరి స్థితులు వుంటూవుంటే, మరొక అయిదారు సంవత్సరాలలో ఈ నిరుద్యోగ సమస్య యింకను ఎక్కువై తీవ్రతరమవుతుందని నా అభిప్రాయము. రాష్ట్ర ములో వ్యవసాయమే వృత్తిగా పెట్టుకున్నవారుకూడా భూములను వదలి వేసి వుద్యోగాలకొరకు వస్తున్నారు. ఉదాహరణకు ఒక విషయము చెబు తున్నాను. ఒక వ్యక్తి టెంపరరీ వుద్యోగములో వున్నాడు. ఆ తరువాత

యింకొకవ్యక్తి అన్నివిధాల యితర భూజీవనముకలవాడు తనకువున్న influence వల్ల యితని వుద్యోగానికి పై స్థాయిలోకి పొయ్యేటట్టు చేసు కొన్నాడు. ఇక యీ టెంపరరీ ఉద్యోగి టెంపరరీగానె వున్నాడు. ఆయనకు ప్రమోషను అనేది లేకుండా వుండే పరిస్థితి యేర్పడ్డది. ఇటు వంటి విధానములో ప్రభుత్వము మార్పు తీసుకురావాలి అని కోరు తున్నాను. కాబట్టి యితర ఆస్తులు వున్నవారికి వుద్యోగము యివ్వకూడదు అనే నా సలహా. ఎవరైనా వుద్యోగానికి వచ్చినప్పుడు వారికివున్న ఆస్తిపాస్తులు విచారించి వుద్యోగము యివ్వాలంటున్నాను. పేదవాళ్లకు బాగ్యవంతులకు వుద్యోగాల విషయములో distinction చూపించాలి. అట్లు చేస్తే unemployment problem చాలావరకు తీర్చవచ్చు. ఈ విధంగా కొంతకాలమువరకు ప్రభుత్వము ఒక నిర్దిష్టమైన విధానము ననుసరిస్తే, నిరు ద్యోగ సమస్య తీరిపోగలదు. ఈ విధానంలో మార్పురాకపోతే చదువుకొని వుద్యోగాలు లేకుండా వున్నవారు పోయిన సంవత్సరములో 8 వేల మంది వుంటే, యీ సంవత్సరము 12 వేల మంది అయినారు. అట్లాగే వచ్చే సంవత్సరములో యింకా జాస్తి అవుతారు. వీరందరికి ప్రభుత్వము వుద్యోగము ఎక్కడినుంచి సంపాదించి పెట్టగలదని ప్రశ్నిస్తున్నాను. విద్యా సౌకర్యాలు ప్రభుత్వము కలుగజేస్తున్నమాట నిజమే. దీనివల్ల విద్యార్థులు చదువుకొని తయారవుతున్నారు. వీరందరికి employment question వచ్చి నప్పుడు ప్రభుత్వం provide చేయలేక పోతున్నది. కాబట్టి దీనికి ఒక సులభమార్గము నేను సూచించదలచుకొన్నాను. యే వ్యక్తికి యే జీవనము అవసరమో ఆయా జీవనాలకనుగుణంగా ప్రభుత్వము ప్రత్యేక ప్రణాళికలను యేర్పరచి వారిని అందులో ప్రవేశింప చూడాలి అని నా అభి ప్రాయము.

" మా హరిజనులలో మొగవారు, ఆడవారు ఎంతోమంది చదువుకొని ఉత్తీర్ణులై ఉద్యోగాలు లేక బాధపడుతున్నవారు వున్నారు. వీరికి యితర జీవనము యేవిధంగాను లేదు. చాలామంది B. A. ప్యాసు అయినవారు కూడా వున్నారు. వారికి ఉద్యోగం దొరకటం కష్టమవుతున్నది. హరిజన హాస్టలు విషయము- నేను ఒక హాస్టలును నడుపుతున్నాను. అందులో 12 మంది విద్యార్థులు వారు స్వతంత్ర జీవనము చేసుకొనే విద్య నభ్యసిస్తు న్నారు.

[SRI T. MALLAYYA [25th March 1954

"నా అభిప్రాయం ప్రకారం, ఒక్కొక్క విద్యార్థికి 15 రూపాయల చొప్పున సలక్షణంగా పోషించి పని చేయించవచ్చు. కాని, ఆ hostels యొక్క, యే secretary గాని, manager గాని మనకు వచ్చేలాభం యేమిటి అని అనుకొని ప్రవర్తించటం వల్ల, విద్యార్థులు నిస్పృహజెందు తున్నారు. కొన్ని hostels లో attendance లేదు. 80 మంది attendance roll లో వుంటె హాజరైయ్యేవారు యే 60 మందో 65 మందో వుంటారు. ఆవిధంగా చేస్తూ, మళ్ళీ ప్రతిసంవత్సరమూ మాకు additional grants యివ్వండి అని ప్రభుత్వము చుట్టూ తిప్పలు పడుతూ వుంటారు. అందుకు గవర్నమెంటు దగ్గరకు వచ్చి అఘోరించటమేగాని, యీ hostels ను set right చేద్దామని వారికి వుండదు. ముఖ్యంగా శ్రీబాపనయ్యగారు చెప్పి నట్లు యీ hostels ను experiment కొరకు Government manage చేస్తే, యీ private hostels యొక్క పుచ్చు అంతా బయట పడుతుంది. మేము ఏమైనాచెపితే, మీరు ఒక రాజకీయకక్షకు చెందినవారు, మీకు మాకు elections లో పోటీలు వున్నవి, అని అంటారు. అంతా వారిమీదే వున్నట్లు మాట్లాడుతూ తిరుగుతారు.

"ఇక girls' hostels విషయం చూస్తే, వాటిలో చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. వాటిలో management సరిగా లేదు. పైగా, hostels లో వుండే విద్యార్థినులయొక్క సౌశీల్యానికే భంగంవస్తున్నది, సంస్థ దెబ్బతిం టున్నది. అందువల్ల ఈ Harijan Girls Hostels management అంతా, Women Welfare Department కు యివ్వడం మంచిదని నేను మనవి చేస్తున్నాను. ఇప్పుడు Women Welfare Department చేస్తు న్నపని చాల తక్కువ పని. అపనే కాకుండా యీ హరిజన బాలికల యొక్క hostels నిర్వహించే బాధ్యత వారికి అప్పజెపుతే, విద్యార్థినులను పైకి తీసుకురావాలని అభిలాషవుంటుంది. ఆ hostels బాగుపడుతవి, ఆ విధంగా నాకు తెలిసినవారు, పైకి వచ్చినవారు యెందరో వున్నారు. ఈ hostels కు యిచ్చేడబ్బు కాజేసి, తప్పుడు Vouchers ను produce చేస్తూ hostels ను నడిపిస్తూన్నామనే గౌరవమును సంపాదించు కొంటు న్నారే కాని, private managers చేసిన పని యేమీలేదు. అందువల్ల యీ hostels ను Women Welfare Department కు యిచ్చి, experiment చేయండి, దాని results చూడండి. ఈ విషయము hostels చాలా బాగుగా నిర్వహించ బడుతవనే వుద్దేశ్యంతో నేను మనవిచేస్తున్నాను.

"ఇక Harijan house-sites విషయంలో, house-sites ను acquire చేయుటంలో చాలా delay అవుతున్నదని యీ సభలో చాలా

25th March 1954] [SRI T. MALLAYYA]

మంది అభిప్రాయము. ఎందుకు delay అవుతోంది? ఇప్పుడు delay అంతా అనవసరంగా అవుతున్నది. ఇదివరలో famine రోడ్లువేశారు. ఆ పనులకు land acquire చేయాలంటే, నిముషాల మీద acquire చేశారు. ప్లాను లకు ముందుగా రోడ్లు వేయటం, ఆతరువాత acquire చేయటం జరిగింది. ఇప్పుడు కొంతమంది చెప్పినట్లుగా, యీ famine రోడ్లకు యింత త్వరలో యేవిధంగా acquire చేయడానికి వీలైందో, ఆదేవిధంగా హరిజనులకు house-sites విషయంలో ఆపద్ధతులే అవలంభించాలి. (Interruption) దయచేసి రెండు నిముషాల కాలము యివ్వమని నేను కోరుతున్నాను. ఇది వరకు నేను యీ budget మీద మాట్లాడ లేదు. ఇదే ప్రథమంగావున నేను మాట్లాడటానికి కొంత వ్యవది యివ్వవలసినదని కోరుతున్నాను.

"ఈ famine రోడ్లకు భూములు యేవిధంగా acquire చేశారో, అదే పద్ధతులలో, speed లో, హరిజనులకు house-sites acquire చేయటం మంచిది. కాని, 10, 12, యేండ్లనుంచీ ఒక petition pending లో వున్నదంటే, యీకార్యక్రమంచాలా అధ్వానంగా వున్నదన్నమాట. ఈ ఆఫీ సర్లు భూస్వాముల దగ్గరకు పోయి, objection పెట్టమంటారు. ఆ papers గవర్నమెంటుకు పోతే యింక చెప్ప నవసరం లేదు. వుమ్మడి మద్రాసు రాష్ట్రంలో పోయిన సారినేను ఒక కేసులో శ్రీ శంకరవడివేలు పిళ్ళైగారిని అడుగుతే ఆయన కొన్ని అభ్యంతరమైన మాటలు యింగ్లీషులో మాట్లాడారు అందుచేత, హరిజనులు కోరుకొన్నభూములు దగ్గరవున్నభూములు యివ్వరు. పైగా, వూరువిడిచి, యెక్కడో క్రొత్తగా యిస్తామంటారు. హరిజనులు యిండ్లు కట్టుకొనేటప్పుడు హిందువుల యిండ్లమధ్య కట్టుకోమని మన ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంపంతులుగారు చెప్పెకి వారు ఒక మార్గ దర్శకుడు అయ్యారు. కాని, యిప్పుడు యేదో ఒక fundamental objection తీసుకు రావటం, లేక యేదో ఒకటి యిటువంటి దొంగసాకులు చెప్పి త్రోసి పార వేస్తున్నారు. అటుపిమ్మట యీ proposals drop అయిన వని చెబు తారు. 4, 5 మాసాల తరువాత, వారు deposit చేసిన డబ్బు return చేస్తారు. హరిజన వాదులకు ప్రక్కన వున్న భూములను యివ్వటం మంచిది, కాని wholesale గా Harijan cheri shift చేయటం మం చిది కాదు. ప్రక్కన వున్న భూములు మెరక భూములు అయితే నేమీ, పల్లపుభూములు అయితే నేమీ, వారికి ఆ విధంగా భూములు acquire చేసి ప్లాట్లుగా తయారుచేసి, యిస్తే, వారికి సౌకర్యంగా వుంటుంది. Famine roads కు యేవిధంగా అవసరమైన పద్ధతులను అవలంబిస్తూన్నారో అదే విధంగా వీటిలో చేస్తే రెండు మూడు సంవత్సరాలకాలంలో యిదంతా పూర్తి చేయుటకు వీలవుతుందని నేను చెబుతున్నాను.

[SRI T. MALLAYYA] [25th March 1954

"కర్నూలు జిల్లాలో జరిగే హరిజనాభి వృద్ధికార్య క్రమం గురించి చెపుతాను. ఆ విషయమును మంత్రిగారి దృష్టికి తీసుకు వద్దామను కుంటే, దురదృష్టవశాత్తు వారు యిప్పుడు సభలో లేరు. కర్నూలు జిల్లాలో ఆదోని ఆలూరు అని 2 తాలుకాలు హరిజనాభివృద్ధి కార్య క్రమాలు చేస్తున్నవి. ఈ కర్నూలు జిల్లాలో Harijan welfare work యెంతవుందో, దానికి రెండున్నర రెట్లు ఆ తాలుకాల్లో అవుతున్నది. Land acquisition విషయంలోగాని, బావుల విషయంలో గాని, schools విషయంలోగాని, యితర అన్ని విషయాలలోకూడా యింత పని జరుగుతోంది. ఇప్పుడు అక్కడ యెంతో పని మిగిలిందంటే, కర్నూలులోని 9 తాలుకాలలో యేమీలేదని నేనుమనవిచేస్తున్నాను. partition అయిన తరువాత ఆ రెండున్నర తాలుకాలలో అక్కడ వున్న పనులన్ని neglect చేయ బడుతున్నవి. హరిజన్ వెల్ఫేర్ ఆఫీసరు 4, 5 రోజులు అక్కడ camp వేసుకుంటే, యేదో ఒకటి రెండు గ్రామాలు చూచి, Pending files యెక్కువ అవుతున్నాయని చెప్పి return అయి తిరిగి వస్తారు. Harijan Welfare Department కు సంబంధించి, కర్నూలు జిల్లాలో Harijan Welfare Officer గా ఒక Deputy Collector ని వేసి, ఆదోని, ఆలూరు తాలుకాలను దృష్టికి తీసుకొని pending లో వున్న పని, జరుగు వలసిన పని, సక్రమంగా, సత్వరంగా నెరవేర్చ వలసినదని నేను మనవి చేస్తున్నాను. అందువల్ల, అసలు యీ Department నే యెత్తి వేసి, planning శాఖలో కలిపి వేస్తున్నారంటే, కొంత ఆందోళన కలుగ జేసింది. Adoni, Alur తాలుకాలకు అక్కడ వున్న పని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా ఒక Deputy Tahsildar ను Revenue Inspector ను వేసి, ఆపని అంతా వారిద్వారా సక్రమంగా నెర వేర్చవలెనని నేను వ్యక్తిగతంగా మనవిచేస్తున్నాను. కొంత ఆ లస్య మైనా, ఆపని అంతా తహశీలుదారు స్వాధీనం చేసుకొని, ఆ భూములను పోరంబోకులను acquire చేసి, blocks గా వేసి, house-sites గా యివ్వడానికి ఆరు నెలలు పట్టినా, వారిచే చేయించాలి. కాని, యిప్పుడు ఆతహసిల్దారును మారుస్తా మంటున్నారు. ఇంకొక క్రొత్త ఆఫీ సరు వస్తారు, కాని, యిప్పుడు శాసన సభ్యులు ఆఫీసర్ల దగ్గరకు పోకూడదు. Interfere కాకూడదని అంటున్నారు, కాబట్టి, మీరే ఆ మంచి పనులు చేయమని, వాటి విషయంలో త్వరగా కార్య సాఫల్యము చేకూర్చమని చెపుతూ, యింతటితో విరమిస్తున్నాను."

SRI G. JOSEPH:—"అధ్యక్షా! ఈనాడు హరిజనులకు ఇళ్ల స్థలాలు విషయంలో ప్రభుత్వం చాలా అశ్రద్ధ చేస్తున్నదని అందరూ చెపుతున్నారు. ఎందుకు అలాజరుగుతున్నదంటే ఈ హరిజన డిపార్టుమెంట్ యీ ఇళ్లస్థలాల విషయంలో అనేక డిపార్టుమెంట్ల మీద ఆధారపడి ఉండడంవల్ల ఈరకమైన

25th March 1954] [SRI G. JOSEPH]

ఆలస్యం అవుతున్నది. ఈ ఇళ్లస్థలాల విషయంలో మెట్టభూమి అయితే 5 సెంట్లని, మాగాణిఅయితే 3 సెంట్లని తారతమ్యం ఉంది. ఏ భూమిఅయినా 5 సెంటు ఇవ్వడానికి ప్రయత్నంచేయాలి. హరిజనుల విషయంలో అందరూ మాట్లాడారు. హరిజన క్రైస్తవుల విషయంలో చాలా అధ్వాన్న పరిస్థితి యేర్పడింది. కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడినతరవాత ఈ హరిజనక్రైస్తవులను చాలా హీనంగా చూడ్డం జరుగుతున్నది. వాళ్ల బిడ్డలకు హైస్కూల్లో హాఫ్ కన్‌సెషన్ ఇస్తున్నారుకాని పూర్తి కన్‌సెషన్ ఇవ్వలేదు. కాబట్టి వాళ్లకుకూడా పూర్తి కన్‌సెషన్ ఇవ్వమని కోరుతున్నాను. ఏదైనా ఒక ఉద్యోగానికి application పెట్టుకుంటే హరిజనులకు ఒకవిధంగాను వీళ్ళకు (క్రైస్తవులకు) ఒకవిధంగాను ఉంది. ఉ॥ కు Telegraphists కి application forms కు పెట్టుకుంటే అప్లికేషన్ ఫారం హరిజనులకు 4 అణాలకే ఇస్తున్నారు. వీళ్లకు ఒకరూపాయి వసూలుచేస్తున్నారు.”

THE HON. SRI D. SANJIVAYYA :—“ అది ఇండియా గవర్నమెంట్‌కు సంబంధించిందండి.”

SRI G. JOSEPH :—“ అది గవర్నమెంట్ ఆఫ్ ఇండియాదే అనుకోండి. అయినప్పటికీ మన ఆంధ్రప్రభుత్వం రికమండుచేసి ఈవిధంగా హరిజన క్రైస్తవులకు కూడా సహాయంచేయాలని కోరుతున్నాను.

“ఇక పరీక్షల విషయంలో మొదటి సంవత్సరంలో మాత్రమే సగంజీతం కట్టాలి, రెండవ సంవత్సరం తప్పితే నిండు జీతం కట్టాలని ఉంది. వీళ్ళకు అనేకపనులు ఉంటాయి. అందుచేత చదువుకోడానికి అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి 3 సంవత్సరాలూ కూడా జీతం కన్‌సెషన్ ఇవ్వాలి. హరిజనులకు సమానంగా అన్ని అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను. అస్పృశ్యతా నివారణ విషయంలో చట్టంఉంది. దిన్నేమాత్రం ఆచరణలో పెట్టినట్టు కనుపించదు. చావలి అనే గ్రామంలో హరిజనులు గ్రామమధ్యనుంచి సైకిలుమీదవెళ్ళడానికి వీలులేకుండాఉంది. అలా వెళ్ళిన వాళ్లను పట్టుకుకొడుతున్నారు. ఈవిధంగా జరుగుతోంటే, C.I.D. లు ఏమిచేస్తున్నారు? ఇక్కడకు వచ్చి C.I.D. లు ఎవరెవరు ఏమి చెప్తున్నది, ఏమిచేస్తున్నది నోట్ చేస్కుంటున్నారేకాని, ఈ చట్టాలు ఎక్కడెక్కడ ఆచరణలో పెట్టకుండా ఉన్నాయని చూడ్డంలేదు. కాబట్టి ఈ C.I.D. లను ఇటువంటి చట్టవిరుద్ధమైన పనులు చేస్తున్న సమయాల్లో ఉపయోగించాలిగాని మెంబర్లు ఓటు ఎటుచేస్తున్నది నోట్‌చేయుటకుమాత్రం ఉపయోగించరాదు.

“ఎరుకలు, ఏనాదులమీద చాలా నిర్బంధాలుఉన్నాయి. వీళ్ళమీద C.T. Act అనిఉండేది. ఈనాడు H.O. Act అని పెట్టడం జరిగింది. వీళ్ళు

[SRI G. JOSEPH] [25th March 1954

ఇదివరకుమాదిరిగానే పోలీసుస్టేషన్ దగ్గరకువచ్చి కాపలాపడవలసివస్తున్నది కాబట్టి ఈ Act ను తొలగించాలని చెపుతున్నాను.

" గుంటూరుజిల్లాలో సీతానగరంలో ఒక సెటిల్‌మెంటు ఉంది. అక్కడ ఒక స్కూలుఉంది. సెటిల్‌మెంటు మానేజరు లంచాలు తీసుకుంటున్నాడని సెట్లర్సు చెప్పితే, ఆ మేనేజరు సెట్లర్సు పిల్లలకు మధ్యాహ్నం పెట్టే భోజనంకూడా పెట్టడం మానివేశాడు. ఈ విషయమై నాకు ఉత్తరాలు వచ్చాయి. అదేకాకుండా తెనాలితాలూకా చదలవాడలో ఎవరో పొలాల్లో గడ్డి కోసుకుపోతున్నారని ఈ దొంగతనాలను అరికట్టాలని ఒక కమిటీ ఏర్పాటుచేసి పొలాలో ఒంటరిగా కనిపించిన హరిజనులను నిర్బంధించడం వారిపై దొంగతనాలు అంటగట్టి, నానా తప్పుడు కేసులుపెట్టి కోర్టులచుట్టు తిప్పుతున్నారు. మీరు అన్యాయం చేస్తున్నారని ఎదుర్కొన్న వాళ్ళను కూడా వీళ్ళతో కలిపి కేసులు పెట్టడం జరిగింది. ఈ విధంగా హరిజనులకు అన్యాయం జరుగుతున్నది. కాబట్టి దీని విషయంలో చర్య తీసోకమని Welfare Department వారితో చెప్పితే, వారు దీనిమీద చర్య తీసుకుంటాం అని చెప్పారు. కాని ఇంతవరకు చర్య తీస్కున్నట్లు కన్పించదు. కాబట్టి వీటన్నిటిని సక్రమంగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెనాలితాలూకా వేమూరుగ్రామంలో హరిజనవాడకు వెళ్ళేందుకు 10 గజాల దారిఉంది. ఆ దారిని ఇవ్వమని ప్రభుత్వానికి పిటిషన్‌లు పెట్టుకుంటే ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వలేదు. దీన్ని వంకపెట్టుకొని ఎలెక్షన్లలో మాకు ఓటు ఇవ్వండి మేము దారిఇస్తాం అని అక్కడున్నవారు చెప్పడం జరుగుతున్నది. కాబట్టి ఈ దారుల విషయంలో ప్రభుత్వం గట్టిగా కృషిచేసి వెంటనే పరిష్కారంచెయ్యాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను".

SRI M. RAJESWARA RAO:—"Mr Chairman' Sir, 1932 వ సంవత్సరం నుంచి హరిజనాభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం బాధ్యత వహించింది. అయితే 1932 సంవత్సరం తరవాత ఏ పరిస్థితులలో ప్రభుత్వం బాధ్యత వహించవలసి వచ్చిందనే విషయం దృష్టిలో పెట్టుకొని ఇకముందుకూడా వ్యవహరించాలి. 1932 సంవత్సరంనాటి రోజుల్లో హరిజనులు ఏమి అభిప్రాయపడేవారంటే they were the inheritors of the world. అటువంటి రోజుల్లో మరొక కల్లొలంకూడ తప్పించబడింది. లేకపోతే మరొక పాకిస్తాన్ ఇక్కడ తయారై ఉండేది. ఇది మహాత్మాగాంధీగారి నాయకత్వమున పూనా ఒడంబడికను అనుసరించి ప్రభుత్వంకూడ కొంత బాధ్యత వహించింది. అప్పటి పరిస్థితులు కొంతవరకు ఈనాటివరకు అక్కడక్కడ ఉన్నాయి. వాటిని జ్ఞాపకం ఉంచుకొని ప్రభుత్వంవారు పని చేయాలి, 1932 తరవాత పరిస్థితులు ఎలాఉన్నాయి, ఎంతవరకు

25th March 1954] [SRI M. RAJESWARA RAO]

సాధించామని ఆలోచిస్తే మద్రాసుప్రభుత్వంవారు పబ్లిష్‌చేసిన ఒక రిపోర్టులో ఇలా ఉంది.

'The problem of Harijans is very grave. The ameliorative measures undertaken by the Government till now have not gone to the root of the problem.'

"ఇది ప్రభుత్వంవారిచేత appoint చేయబడ్డ కమిటీవారు ఇచ్చిన రిపోర్టు. శ్రీ రామస్వామిగారిచ్చిన ఒక రిపోర్టులో ఇలా ఉంది.

'I would suggest if this department is to be continued, it should be changed into Sin Atonement Department atonement for all the sins committed by the other communities in this country in the name of religion and in the name of God. Anyhow, I feel that all the sympathy shown and all the help rendered by the Government or by the various departments, all this will not go far to help this community to rise up. For a sense of duty must rise in their own heart; then only will the spirit of help come in them.'

ఇలాటి అభిప్రాయంలో ప్రభుత్వం చేసే కార్యక్రమంవల్ల హరిజనులకు అభివృద్ధి కలుగుతుంది. ఇది ప్రభుత్వం చేస్తున్నాం అని చెప్పారు. ఎంత వరకు శాసనాలవల్ల, కార్యక్రమాలవల్ల హరిజనులు అభివృద్ధిచెందారని చూస్తే మీకు బోధపడుతుంది. ఈ Untouchablity, Temple Entry, Removal of Civil Disabilities విషయంలో Acts పెట్టారు. ఇవి ఎంత వరకు అమలు జరుగుతున్నదనే దానిని గురించి Dr. M. V. Krishna Rao గారు చెప్పిన దాన్ని చదివితే మీకు తెలుస్తుంది.

'Although the Removal of Civil Disabilities Act has been in force for more than a decade I regret and I have to confess that the provisions of this Act have not been observed in some parts of the State and especially in rural areas.

"ప్రభుత్వ చట్టాలు సరిగా అమలుజరగడంలేదన్న సంగతి వారే వప్పుకుంటున్నారు. అందుచేత మాకు legal assistance కావాలంటున్నాము. Legal assistance ఎంతవరకు యిచ్చారో చూడాలి. Civil Procedure Code లో కొన్నిpovisions వున్నాయి. హరిజనులకు house-sites, భూములు యివ్వడంలోను, బావులు త్రవ్వించడం విషయంలోను ఇంకా ఎన్నో యిబ్బందులున్నాయి. రెండు సంవత్సరాలక్రితం మనం శాసన సభ్యులుగా వచ్చాము. ఈరెండు సంవత్సరాలలోను ఒక్కసారికూడా Provincial

[SRI M. RAJESWARA RAO] [25th March 1954

Harijan Welfare Committee సమావేశం కాలేదు. వెనకటి కమిటీలు రద్దయాయికాని క్రొత్త కమిటీలు ఇంతవరకు వెయ్యలేదు.

"Provincial Service లో గెజెటెడ్ పోస్టుల్లో కొంతమందిని వేస్తున్నారు. All India Services లో ఒక్క హరిజనుడుకూడా లేడు. Union Public Service Commission చేసే సెలెక్షన్ల విషయం చాలా ఘోరంగా వుంది. నా విషయం చూడండి. నేను 1950 లో I.A.S. కు వెళ్లాను. మార్కుల్లో మిగతావాళ్లకు వచ్చిన Rank నాకురాలేదు. అయినా నాకు ప్రత్యేకమైన సౌకర్యం ఏమీ చూపించలేదు సరికదా తర్వాత appear అవడానికి సావకాశం యివ్వలేదు. హరిజనులకు ప్రత్యేక సౌకర్యాలు చూపిస్తున్నాము, వాళ్ళని పైకితీసుకువస్తామని చెప్పేదానికి చేసేదానికి ఎంత వ్యత్యాసంవుందో చూడండి. ప్రభుత్వ శాసనాలవల్ల నాకు నమ్మకంలేదు. Constitution లో

"Article 39.—The State shall, in particular, direct its policy towards securing that the citizens, men and women equally, have the right to an adequate means of livelihood; that the ownership and the control of the material resources of the comm nity are so distributed as to subserve the common good; that the operation of the economic system does not result in concentration of wealth and means of production to the common detriment."

It is only economic uplift that can eradicate untouchability and nothing else.

I think if the Harijan problem is solved, then the other problems in our society can easily be solved.

అందుచేత concentration of wealth, economic inequalities పోనంతవరకు హరిజనులు వృద్ధిలోకి వస్తారనే నమ్మకం లేదు. హరిజనులకు ఆర్థికాభివృద్ధి జరుగనంతవరకు మిగతా అభివృద్ధులు యేమీసాధ్యం కాదు. Classless society ని create చెయ్యాలన్నది రాజ్యాంగ విధానము. దానితో అందరూ వప్పుకుంటారు. మనం చేసేపను లన్నీ దీనిమీద కేంద్రీకరించి చెయ్యాలి. హరిజనులకు హాస్టల్సు పెట్టాము కదా అంటున్నారు. ఈ హాస్టల్సువల్ల ఎక్కువ లాభం వుందన్న దాని మీద నాకు నమ్మకంలేదు. హైకోర్టులో అనేక సందర్భాలలో తీర్పులిస్తూ హరిజనులను ఆర్థికంగా అభివృద్ధిచేస్తేనే తప్ప కొన్ని కొన్ని ఉద్యోగాలలో reservations యిచ్చినందువల్ల గాని, ఇతర చట్టాలవల్ల గాని యేమీ లాభంలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలవల్ల సమాజాన్ని కూలద్రోసేదిగా

25th March 1954] [SRI M. RAJESWARA RAO]

కాక రాజ్యాంగచట్టంలో చెప్పినవిధంగా వాళ్ల economic system ను అభివృద్ధిచెయ్యడానికి కావలసినచర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఒక విషయాన్ని గురించి చెపుతాను. క్రిందటిసారి అసెంబ్లీలో కూడా నేనుచెప్పాను. Removal of Untouchability Act క్రింద రెండు కేసులను గురించి నేను కలెక్టరుకు D.O. కూడా వ్రాశాను. కాని ఇంతవరకు చర్య తీసుకోలేదు. మా తాలూకా వాదాలగుంట గ్రామంలో ఒక నుయ్యివుంది సవర్ణులు హరిజనుల్ని ఆ నుయ్యినుంచి నీళ్ళు తీసుకుపోకుండా అభ్యంతరపెడుతున్నారు. దానినిగురించి మేము వారిని అడగ్గా మీకు 2000 రూపాయ లిస్తాము వేరే నుయ్యి త్రవ్వించుకొండి. మీరు మాత్రం ఈ నూతికి రావద్దని చెప్పారు. కొవ్వూరుతాలూకాలో లక్ష్మీపురంలో కూడా ఒక నుయ్యివుంది. అక్కడకూడా ఇట్లాగే జరిగింది. అసలు ప్రజలలో హృదయపరివర్తనం జరగాలి. ఇక్కడ వున్న పెద్దలలో చాలామంది పెద్ద పెద్ద ఉపన్యాసలుచేస్తూ వుంటారు. గాని practical గా యేమీచెయ్యడంలేదు. ఉద్యోగస్థులు కూడా మేమేదైనా చెప్పుకుంటే చాలా నిర్లక్షంగా వుంటున్నారు. పోయినసారిచర్చల్లో, సాధ్యమైనంత వరకు Sub-Inspectors వుద్యోగాలలో హరిజనులను వేస్తే ప్రభుత్వచట్టాలు అమలుపర్చడంలో వారు శ్రద్ధతీసుకుంటారని చెప్పాను. వాళ్ళకు స్పెషల్ డ్యూటీలు వెయ్యకుండా regular stations లోవేస్తే మంచిది. వాళ్ళకుచేసే సౌకర్యాల విషయంలో ప్రచారం చేసే సందర్భంలో Harijan Welfare Committees యిచ్చిన సూచనలను పురస్కరించుకుని ప్రభుత్వం ఎప్పటికప్పుడు సదుపాయాలు కలుగజెయ్యాలి. కేంద్రప్రభుత్వం యిచ్చే డబ్బుతో యీ propaganda చెయ్యాలి. ఈమధ్య జరిగిన జిల్లా కమిటీ మీటింగులకు మమ్మల్ని పిలవలేదు. కాబట్టి ప్రభుత్వానికి మంత్రిగారికి నా ప్రత్యేక మనవేమంటే ఇకముందైనా ప్రభుత్వం హరిజనులకోసం యే పని చెయ్యదలచినా దానిని హరిజనులకు సక్రమంగా అందేటట్లు వారు ఆ లాభాలను తీసుకోగలిగేటట్లు జాగ్రత్త వహించాలి. హరిజనులను ఆర్థికంగా అభివృద్ధిచేస్తే untouchability దానంతటఅదే పోతుందని మనవి చేస్తున్నాను."

*SRI P. SYAMASUNDARA RAO:—"అధ్యక్షా, హరిజన్ వెల్ ఫేర్ డిపార్టుమెంటును తీసివెయ్యడం అన్నది మంచిపనికాదు. దానిని వుంచి అది ఇంకా ఎక్కువ పనులు నిర్వహించడానికి వీలుగా చెయ్యాలని కోరుతూ ఈ క్రింది సూచనలను దృష్టిలో వుంచుకోమని అడుగుతున్నాను.

"హరిజనులకు జరుగుతున్న అన్యాయాలు కొన్ని చెపుతాను. గుడివాడ తాలూకాలో పెనుమల్లులో హరిజనపేటనుంచి పుంతవుంది. దానిమధ్యగా ఒక భూస్వామి ఒకబోది త్రవ్వించాడు. ఈ బోది రహదారికి అడ్డంగావుందని దాన్ని తీసివెయ్యాలని హరిజన్ వెల్ ఫేర్ డిపార్టుమెంటువారు వ్రాశారు. అదే విషయాన్ని రెవెన్యూ డిపార్టుమెంటు village adangals లో తిరిగి

[SRI P. SYAMASUNDARA RAO] [25th March 1954

వ్రాయడం జరిగింది. కాని ఆ బోదిని తీయించలేదు సరికదా అది అట్లే వుంచారు. ఇదేవిధంగా హరిజనుల సాంఘిక హక్కులకు బంగము కలిగే పనులనుగురించి చెపుతాను. గుడివాడతాలూకాలో గురజ అనే గ్రామంలో గ్రామమునసబు హరిజనుల అమ్మాయిని పెళ్ళిచేసుకున్నాడు. జిల్లా రిజస్ట్రారు పెళ్ళిచేశాడు. కాని అతనికి పుట్టినమనిషికి మునసబుగిరీ యివ్వడానికి వీలు లేదని వ్రాస్తూ అతని వివాహం శాస్త్రసమ్మతంకాదని దానిని వప్పుకోడానికి వీలు లేదని రెవెన్యూ డిపార్టుమెంటువారు వ్రాశారు. హరిజనులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి కొన్ని సొసైటీలు యేర్పాటు చెయ్యాలి. హరిజన్ వెల్ ఫేర్ డిపార్టుమెంటు స్వయంగా కృషిచేసి ఈ సొసైటీలను యేర్పాటుచెయ్యాలి. హరిజనులకు భూస్వాములకుమధ్య వచ్చే తగాదాలు, చివరకు క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు వారే పరిష్కరించేటట్లు చూడాలి. భూములిచ్చే అధికారం రెవెన్యూ డిపార్టుమెంటు చేతిలో వుంది.

" Harijan Welfare Department ను రద్దుచేయరాదని మనవి చేస్తున్నాను. ఇది హరిజనుల సౌకర్యముల నిమిత్తమై ఏర్పాటు చేయబడిన Department. హరిజనులకు సంబంధించిన విషయాలన్నీ ఈ Welfare Department చేతికివ్వాలని, దీనిని రద్దుచేయడం మంచిదికాదని నేను చెప్తున్నాను. ఇక హరిజన హాస్టళ్లవిషయం చూస్తే ఇవి ఎక్కడాకూడా సక్రమంగా నిర్వహింపబడడంలేదు. Hostel managements సరిగా ఉండడంలేదు. Hostel మేనేజిమెంటులలో ఉన్నవారు అనేకమైన అన్యాయాలు చేస్తున్నారు. కుర్రాళ్ల బాగోగులు, వాళ్ళవసతులు సౌకర్యములు చూడకుండా, స్వార్థపరులై హాస్టల్సును స్వప్రయోజనానికై వినియోగించు కుంటున్నారు. Hostel Committees లో హాస్టల్సులో ఉన్న కుర్రాళ్ళ యొక్క తల్లిదండ్రులకుకూడా ప్రాతినిధ్యం ఉండాలనీ నా సూచన. అలా వారికి ప్రాతినిధ్యం యిచ్చినట్లైతే వారుపిల్లలయడల స్వయంగా శ్రద్ధతీసుకోవ డానికి అవకాశం ఉంటుంది. Hostel Committee లలో పంచాయతీల అధ్యక్షులు Executive Officers కు కూడా ప్రాతినిధ్యం ఉంచినట్లైతే బాగుంటుంది. Hostels లో పంచాయతీల ప్రాతినిధ్యం పై విధంగా ఉండ వచ్చని నా అభిప్రాయం. ఇంకా ఎక్కువగా ఈ Hostels ను నెలకొల్పాలి. అవి సక్రమంగా నిర్వహింపబడేటట్టు చూడాలి. ప్రతి తాలూకా, జిల్లా headquarters లోను, Firkas లోను, Hostels పెట్టాలి. ప్రభుత్వం యింకా ఎక్కువగా హరిజన హాస్టళ్ళకు, హరిజనస్కూళ్ళకు గ్రాంట్లు ఇవ్వాలి. ఈ హాస్టల్సునుమాత్రం సక్రమంగా నడిపేటట్లు ఏర్పాటుచేయాలి. నేను కూడా Hostel లో వున్నవాడినే, నాకు ఆ హాస్టల్సులోజరిగే విషయాలన్నీ తెలుసును. నేను చెప్పినవిధంగా హాస్టల్సులోని విద్యార్థుల తల్లిదండ్రులకు, పంచాయతీ Executive officers కు Hostel Commitee లో ప్రాతినిధ్యం యివ్వాలి. అలాగ ప్రాతినిధ్యం యిచ్చినట్లైతే ఈ హాస్టల్సు సక్రమంగా

25th March 1954] [SRI P. SYAMA SUNDARA RAO]

నడుచుకొనేటట్లు చూడవచ్చు. అపుడే మన రాష్ట్రంలోని హరిజన విద్యార్థులకు విద్యా సౌకర్యాలు హాస్టలుసౌకర్యం సరిగాలభిస్తుందని భావించవచ్చు. అందుచేత నేను చెప్పినప్రకారం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కొన్నికొన్నిచోట్ల హరిజన హాస్టళ్ళలోని విద్యార్థులను ఎలెక్షన్ల ప్రచారానికి, ఇంకా ఇతరమైన స్వార్థపు పనులకు ఉపయోగించుకుంటున్నారు. నరసాపురం తాలూకా పాలకొల్లులో హరిజనవిద్యార్థుల హాస్టలులోని విద్యార్థులను, ఆ హాస్టల్ మేనేజరు ఎలెక్షన్ల ప్రచారానికి ఉపయోగించుకున్నారు. ఆ విషయాన్ని మేము ప్రభుత్వాధికారులకు తెలియజేశాము. కాని వారు ఆ విషయమై ఏమీ చర్యతీసుకొనలేదు. అధమపక్షం ఆ విధంగా రిపోర్టుచేసివారినైనా కలుసుకొని అడగడం జరగలేదు. అలాగ తెలియజేసినవాళ్ళలో నేనొకడిని. అసలు ఆలా రిపోర్టుచేసినవాళ్లను అడగకుండా మేనేజరునే కలుసుకుని అంతా సక్రమంగావుందని వ్రాసుకు వెళ్లిపోయారు. హాస్టళ్లలో ఈ విధంగా అన్యాయం జరుగుతోంది. దానిని అధికారులు సరిగా పరిశీలించి అసలు విషయం ఏమిటో తెలుసుకోకుండా ఉంటున్నారు. హరిజనులకు ఇళ్ళ స్థలములను కేటాయించడం విషయంలో చాలా అన్యాయం జరుగుతోంది. వారు చాలా అమాయకులైనందున వారిని గ్రామస్థులు ప్రభుత్వోద్యోగులుకలిసి అన్యాయం చేస్తున్నారు. ఉదాహరణకు నరసాపురంలో దిగమర్రు అనేగ్రామంలో హరిజనులకు మంచినీటి వసతిలేక, ఒక చెరువు కావాలనిచెప్పి దరఖాస్తుపెట్టి, రెండు సంవత్సరాలైంది. అప్పుడు భూస్వాములు ఆ హరిజనులకేదో నచ్చచెప్పి, Harijan Welfare Officer వస్తే ఆ officer తో ఈ హరిజనులకు చెరువు అవసరంలేదు, వారికి మంచినీటివసతిఉందని చెప్పడంతో ఆ ఆఫీసర్‌కూడా వాళ్ళకు చెరువు అవసరంలేదని వ్రాసేశాడు. దానితో వారికి ఇంక నీటివసతి లేకుండాపోయింది. ఇంక ఇళ్ళస్థలముల విషయంలో కూడా పాలమూరు గ్రామంలో ఒక చోట స్థలములు కావాలని కోరుతూ Welfare Officer కి దరఖాస్తుపెట్టుకుంటే అచ్చటి భూస్వాములు, ఆ స్థలం వారికి అవసరంలేదని, చెప్పి Welfare Officer తో వ్రాయించారు. మూడు సంవత్సరములక్రితం ఇండ్లకోసం దరఖాస్తులుపెట్టుకుంటే భూస్వాములువారికి అవసరంలేదని వ్రాయించడంవల్ల 300 వందల యిండ్లతో చూరుచూరు కలసిపోయి యిరుకుగావున్న ఒక హరిజనపేటకు ఒకమూల నిప్పంటుకుంటే మొత్తం పేటనంతటినీ 15 నిమిషాలలో అగ్ని భస్మం చేసేసింది.

"ఈ విధమైన అన్యాయంజరుగుతుంటే Welfare Officers కూడా శ్రద్ధ వహించి, వారియొక్క శ్రేయస్సుకోసం, వారికి ఉపయోగకరమైనపనులు చేయడంలేదు. వారుసాధారణంగా భూస్వాములపక్షము వహించడం జరుగుతోంది. అందుచేత Welfare Department ను సక్రమంగా నడపడానికి ప్రభుత్వం తగు శ్రద్ధతీసుకోవాలికాని వాటిని రద్దుచేస్తే యేమాత్రం ప్రయోజనం ఉండదు. అందువల్ల ఈ Harijan Welfare Department ను రద్దు

[SRI P. SYAMA SUNDARA RAO] [25th March 1954
చేయక సక్రమంగా నడపడానికి ప్రయత్నించాలని విజ్ఞప్తిచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను. ”

SRI K. VEERANNA PADAL:— “ అధ్యక్షా, అరిసూచక జాతులు, అరిసూచక జనాబా యొక్క అభివృద్ధికి, గిరజనుల అభివృద్ధికి, హరిజనుల అభివృద్ధికి, ఇంకా ఇతర వెనుకబడిన జాతుల అభివృద్ధికిగాను ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో కేటాయించిన ద్రవ్యమును సపోర్టుచేస్తూ నేను కొన్ని సూచనలను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంతకుముందు హరిజన శాసన సభ్యులు ప్రభుత్వానికి కొన్ని సూచనలను మనవి చేశారు. ఇప్పటికి సుమారు చాలా మంది సభ్యులు మాట్లాడారు. ఇంచుమించు వారంతా హరిజనుల తరఫున వారిని గురించె కొన్ని సూచనలు చెశారు. ఇంత వరకు ప్రభుత్వం, సభ్యులు, హరిజనులు హరిజనులు అని మాత్రమే అంటున్నారు. కాని గిరిజనులమాట, ఎవరూ చెప్పలేదు. గిరిజనులుకూడా హరిజనులవలెనె వెనుకబడియున్నారు. గిరిజనులు మొత్తం 7 లక్షల 10 వేలు ఉంటారు; గిరిజనులు అన్ని విషయములలోను చాలా వెనుకబడి యున్నారని మనవిచేస్తున్నాను. నేను గిరిజనులచే ఎన్నుకోబడిన వాడను. వారు విద్యా విషయికంగాను, ఉద్యోగాల విషయంలోనూకూడా అందరి కంటెచాల వెనుకబడి యున్నారు. ప్రభుత్వోద్యోగస్థులుగా కూడా గిరిజనులలో ఎవరూలేరు. మద్రాసు గవర్నమెంటు యిచ్చిన G. O. ప్రకారం ఒక student కుహాస్టల్‌లో వున్నవానికి 15 రూపాయలు, విడిగా ఉన్నవానికి 25 రూపాయలు అని వున్నది. మా ప్రాంతంలో students కు అసలే హాస్టల్స్ చాలా తక్కువగా ఉన్నాయి. అచట విద్యార్థులకు విద్యా సౌకర్యము, హాస్టల్స్‌కూడా లేవు. ఈ G. O. ప్రకారం హస్టల్‌లో ఉన్నవానికి 15 రూపాయలునండి. కాని ఒక్కొక్క student Private గా వున్న Hostel లో ఉంటే అతనికి యిచ్చే 15 రూపాయలు తీసుకొని ఎలాగ ఆ హాస్టల్‌ను నిర్వహించ గలరు ? మా ఏజన్సీ ప్రాంతంలో గవర్నమెంటు Management చేస్తున్న హాస్టల్సు లేవు. గవర్నమెంటు మానేజ్‌మెంటు చేస్తున్న హాస్టల్స్‌ను అచట నెలకొల్పాలని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అచ్చట Private Hostels మాత్రమే ఉన్నాయి. Private Hostel కు ఒక్కొక్క student కు subsidy గా యిస్తున్న పదిఅయిదు రూపాయలు అందరి students మధ్య పంపకంచేసి వారికి ఆ తక్కువ మొత్తంతో ఎలాగ సౌకర్యములు కల్గించగలరు ? అందువల్ల మా కొండ ప్రాంతంలో గవర్నమెంటు యాజమాన్యంక్రింద ఒక హాస్టలును స్థాపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కేవలం హరిజనులే బాగా వెనుకబడియుండ లేదు. ఇండియా రాజ్యాంగ పరిషత్తులో అరిసూచక జాతులు, అరిసూచక

25th March 1954] [SRI K. VEERANNA PADAL]

ప్రజానీకం వెనుకబడినట్లు సూచింపబడి యున్నది. అందుచేత కొండ జాతి ప్రజల యొక్క కష్ట సుఖాలను కూడా ప్రభుత్వం అతి శ్రద్ధతో పరిశీలించవలెనని మనవి చెసుకొంటున్నాను. రాజ్యాంగ చట్ట ప్రకారం అరిసూచక జాతులయొక్క అభివృద్ధికి కూడా హరిజనోద్ధరణకువలెనే అనేక సౌకర్యములు కల్గించవలసి ఉంటుంది. అందువల్ల ఏజన్సీ ప్రాంత ప్రజలకు సౌకర్యములను కల్గించుటకు, వారి కష్ట సుఖాలను కనిపెట్టి చూడడానికి ఒక Special Officer ను నియమించి, వారి యొక్క అభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. వారికి వైద్య విద్యా సౌకర్యములు కల్గించ వలయును. ఏజన్సి ప్రాంతంలో రాక పోకల సౌకర్యములు అసలే లేవు అందుచేత యేజన్సి ప్రాంతంలో ప్రతి చోటను రోడ్లు వేసి రాకపోకల సౌకర్యములు కల్గించ వలెను. వారికి తగు వైద్య సౌకర్యములు కూడా లేవు. యేజన్సీ ప్రజలందరికి, యేజన్సి ప్రాంతములో అంతటా Rural Dispensaries పెట్టి, వైద్య సౌకర్యములు కల్పించవలెనని ప్రభుత్వానికి మనవి చెస్తున్నాను. అచట కొండ జాతి ప్రజలు విద్యావంతులు కాక అమాయకులై ఉండుటకు కారణ మేమంటే, అచట విద్యార్థులకు విద్యా సౌకర్యములు అసలే లేవు. అందువలన అచ్చట పారశాలలు విరివిగా యేర్పాటుచేసి, వారికి విద్యా సౌకర్యములు కల్పించి, వారి పురోభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అచ్చట హాస్టల్లు కూడా చాల విరివిగా గవర్నమెంటు మేనేజ్ మెంటుతో యేర్పాటు చేయవలయును. ఈ విషయాల నన్నిటిని యేర్పాటు చేయుదురనే ఆశతో నేను ఈ విషయా లన్నిటిని ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ విషయముల నన్నింటిని పరిశీలించి వారికి సౌకర్యములు కల్గిస్తారని నేను ఆశిస్తున్నాను. East Godavary, West Godavary, Vizag, శ్రీకాకుళం జిల్లాల లోని యేజన్సీ ప్రాంతములలోని ప్రజలకు అన్ని సౌకర్యములను కల్గించు టకు ప్రభుత్వం ఒక కమిటీని, ఒక ప్రత్యేకప్రతినిధిని నియమించవలయును. విద్యార్థులకు పారశాలలు, హాస్టల్స్ విరివిగా యేర్పాటు చేయాలి. స్వతంత్రం వచ్చి 7 సంవత్సరములైనా, యీ 7 సంవత్సరములలోను, యీ యేజన్సీ ప్రాంత ప్రజలకు చెప్పుకోదగ్గ మేళ్ళు యేమీ జరగలేదు. నేను యీనాడు ప్రభుత్వదృష్టికితెచ్చిన విషయములన్నీ సమగ్రంగా పరిశీలించి వారికి సౌకర్య ములు కల్గించుటకు ఒక Committee ని, ప్రత్యేక ప్రతినిధిని నియమించు దురని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను."

SRI G. RAMA RAO :— " అధ్యక్షా, ఇప్పటి వరకు Harijan Welfare Department చేసిన పని ఒక propaganda, ఒక ప్రచార సాధనంగా హరిజనులకు ఇది చేశాం, అది చేశాం, అని చెప్పుకోడానికి మాత్రమే వుపయోగిస్తోంది. ఈ డిపార్టుమెంటు

[SRI G. RAMA RAO] [25th March 1954

ఫలితంగా హరిజనులు యే మాత్రం బాగుపడలేదు. ఈ యేడు సంవత్సరాలు ఈ డిపార్టుమెంటు క్రింద 7 కోట్లు ఖర్చు చేసినా అందులో మూడున్నర కోట్లు వుద్యోగస్థులకే సరిపోయింది. మిగతా మూడున్నర కోట్లలో కంట్రాక్టర్లకు హాస్టల్సు నడిపేవారికి చాల బాగం పోయింది. కొంత వరకు హరిజనులకు స్కాలరు షిప్పుల ద్వారా ముట్టింది. మిగతా వ్యయం అంతా దుర్వినియోగమే అయింది. ఏదో provision చేసినంత మాత్రంచేత హరిజనులు బాగైపోరు. ఆర్థికంగా వారిని ముందుకు తీసుకువస్తేనే బాగుపడతారు, లేకపోతే బాగుపడరని చరిత్ర అంతా చెబుతోంది. సంజీవయ్యగారు మంత్రి అయ్యాక Status లభించింది; గౌరవింప బడుతున్నారు. డబ్బున్న వాళ్ళకు గౌరవము లభిస్తుంది. లేని వాళ్ళను హీనంగాచూస్తారు. అందుచేత హరిజనులను ఆర్థికంగా బాగుచేయడానికి ప్రభుత్వం చేయవలసిన పనులు చాలా వున్నాయి. ఇందులో ముఖ్యమైనది assignment of lands. ఒక special department ను వీళ్లకు నిర్ణయించినపుడు రెవిన్యూ డిపార్టుమెంటుతో వీరిని కలిపివేస్తే ఏ పనీ జరుగదు. Assignment of Land విషయం పూర్తిగా Harijan Welfare Department కే వదలివేస్తే పని చురుకుగా జరగడానికి హరిజనులు ఆర్థికంగా బాగుపడడానికి వీలువుంటుంది. తాలూకా ఆపీసుల్లోను, కరణాలు అనేక రకాలుగా హింసిస్తున్నారు. Acquisition of Land విషయంలో Harijan Welfare Department ఉద్యోగులు ఒక lay out వేయడానికి కూడా line ఒక టింటికి రు 10 లు వసూలు చేసిన వారున్నారు. కరణం, Revenue Inspector, Tahsildar అందరూ వీళ్లను పీడించుచున్నారు. అందువల్ల assignment proposals అన్నీకూడా Harijan Welfare Department ద్వారానే జరగాలి. Co-operative Credit Facilities కూడా Harijan Welfare Department ద్వారానే జరగాలి. గ్రామాల్లోవుండే co-operative credit society లలో భూస్వాములు అధికారంలో వుండడంవల్ల ఒక దమ్మిడీకూడా హరిజనులకు ముట్టడం లేదు. నివాతపూడి అనే గ్రామంలో ఒకపెద్ద భూస్వామి చేతిలో co-operative society పెట్టారు ఆయన రు 100 లు ఇవ్వడం రు 150 లకు వ్రాయించుకోవడం; ఈ విధంగా రు 30,000 లు వరకు దగ్గరపెట్టుకొని బ్రతుకుతున్నాడు. వీళ్లకు co-operative credit facilities కావాలంటే ప్రెసిడెంటు గారు రు 30,000 లు పెట్టుకొని కూర్చున్నాడు కాబట్టి గ్రామానికి యివ్వడానికి వీలులేదు అంటున్నారు. ప్రెసిడెంటు మీద రిపోర్టు చేస్తే ప్రెసిడెంటుకు బదులు సెక్రటరీ పదవి ఇచ్చారు. ఈ విధంగా హరిజనులకు అన్యాయం జరుగుతోంది. హరిజనులకు కార్తికమాసంలో అయినా రు 100 ల వరకు ఏదో security తీసుకొని అప్పులివ్వడానికి పూనుకోకపోతే, హరిజనులు ఎన్ని ప్రణాళికలను తయారుచేసినా పైకిరారు. మరొక విషయం అనేక social injustices

25th March 1954] [SRI G. RAMA RAO]

జరుగుతున్నాయి. గ్రామాలలోవుండే భూస్వాములు తమ తరఫున వుండడం లేదనో, వోటు తమకు ఇవ్వలేదనో, కారణంతో కొట్టడంకూడా జరుగుతోంది. ఇటువంటి విషయాలు జరిగినప్పుడు పోలీసుకు రిపోర్టు చెస్తే భూస్వాములు వాళ్ళ చేతుల్లో ఏదోపెట్టి కేసులు తప్పించుకుంటున్నారు. Forest డిపార్టుమెంటువారు దీనికి సంబంధించిన prosecution కేసులు launch చేస్తారు. అదే విధంగా హరిజనులకు సంబంధించిన కెసులను హరిజన్ డిపార్టుమెంటువారు తీసుకొని police వారితో co-ordinate చెసి పెడితే బాగుంటుందని మనవి జేస్తున్నాను. ”

*SRI G. SURYANARAYANA :— “ అధ్యక్షా, ఈ హరిజన సమస్యలపై పలువురు జనుల కష్ట పరిస్థితులను గురించి మాట్లాడారు. హరిజనులు సంఘంలో ఆర్థికంగా సమానంగా బ్రతకాలి అంటే వారి కష్ట సుఖాలను ప్రభుత్వం గుర్తించాలి. హరిజనులను దేశంలో ఈనాడు అంటరానివారుగా పరిగణిస్తున్నారు. కాబట్టి హరిజనుల పరిస్థితులను మనం బాగుచేయాలని మహత్మా గాందీగారు చెప్పారు. అందు వలన హరిజన సమస్యపై ప్రభుత్వం పనిచేస్తోంది. కాని మహత్మాగాంధీ వున్నంతవరకు హరిజన సమస్యగురించి పదే పదే చెబుతూ వచ్చారు. ఆయన పోయిన తరువాత హరిజనులకు ఎక్కువ చెప్పడమేకాని కార్యక్రమం మాత్రం శూన్యం అని మనవి చేస్తున్నాను. అంటరాని తనాన్ని నిషేధిస్తూ శాసనంపెట్టారు. అది ఎంతవరకు అమలుజరిగింది అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం తాలూకాలో హరిజనులకు బట్టలు ఉతకడానికి చాకలి లేడు. మంగలికత్తులు ఇవ్వరు. చాకలి మాత్రం వస్తున్నాడు. దానిమీద ప్రజలు భూస్వాములు చాకళ్లను చాలా హింసలు పెడుతున్నారు. అలాగే విశాఖపట్నం జిల్లాలో ప్రతి గ్రామంలోను అంటరానితనం వున్నది. ఈనాడు శాసన సభ్యుడుగావున్న నేను గ్రామంలోనికి పోతే ప్రాతినిధ్యం లేదు. చెప్పులు వేసుకొని వెళ్లడానికి వీలులేదు. తెల్లటి చొక్కా వేసుకుని తిరగడానికి వీలులేదు. ఎట్లా అమలు జరుగుతోంది ఈ శాసనం అంటున్నా? హరిజనులకు ఈనాడు చేసుకునేందుకు వేరే వృత్తి లేదు. బతాషీలు, శనగలు అమ్ముకోడానికికూడా వీలులేదు. తినుబండారాలు అమ్ముకోడానికి లేదు. ఎందువల్ల? అస్పృశ్యతవున్నది కాబట్టి దీనిని ప్రభుత్వ దృష్టిలోనికి తీసుకువస్తున్నాను. ఈ చట్టాన్ని ప్రతి గ్రామంలోను తెలియచేయాలి. హరిజనులు ఆర్థికంగా ముందుకు రావాలంటే ప్రతి గ్రామంలోను co-operative society basis మీద ప్రభుత్వం ధనసహాయం చేసి హరిజనులకు వృత్తులు కల్పించాలి అని మనవి చేస్తున్నాను. ఇక హరిజన్ డిపార్టుమెంటువున్నది. ఇది ఏమి చేస్తోంది అని అడుగుతున్నాను. ఈ Welfare Department కు 73 గురు గుమాస్తాలు; 73 గురు Officers; పనులు మాత్రం శూన్యం. పేరుకు Welfare Department వున్నది.

[SRI G. SURYANARAYANA] [25th March 1954

ప్రతి గ్రామంలోను తాలూకాలోను హరిజనులంటే సానుభూతివున్న వారితో కమిటీలను ఏర్పాటుచేసి కార్యక్రమం సాగిస్తే బాగుంటుంది అని మనవి చేస్తున్నాను. ఈ డిపార్టుమెంటు ఎంత మాత్రం పనిచేయలేదు; ఇది అంద రికి బాగాతెలుసు

"Harijan Welfare Officer లు అస్పృశ్యతా నివారణకు సరిగా పనిచేయడంలేదని చెప్పవలసి వచ్చినందుకు విచారిస్తున్నాను. Harijan Welfare Department Officer లకు అనవసరంగా డబ్బు ఖర్చుచేయ వద్దని మనవి చేస్తున్నాను. శాసనసభ్యులందరు బాగా ఆలోచించి హరిజను లకు సౌకర్యములు కలిగించి వారి పురోభివృద్ధికి కృషిచేస్తారని ఆశిస్తున్నాను. హరిజన welfare కు మీరంతా సహాయం చేస్తారని ఆశిస్తూ హరిజనులకు సాంఘికంగా ఆర్థికంగా ముందుకు తీసుకుపోవడానికి మీరు తోడుపడాలని విజ్ఞప్తి చేస్తూ విరమిస్తున్నాను"

SRI P. GUNNAYYA:—" అధ్యక్షా, గత సంవత్సరం రాజగోపాలా చారిగారి ప్రభుత్వం 75 లక్షల రూపాయలు మొత్తం రాష్ట్రానికి బడ్జెటులో హరి జనులకు ఏర్పాటు చేస్తే ఆంధ్ర దేశంలో పూజ్యులైన ప్రకాశంపంతులుగారు 50లక్షల 21 వేయిపైన బడ్జెటులో ఏర్పాటు చేశారు. 50 లక్షలు హరిజనులకు ఏర్పరచినందుకు వారికి నా హృదయపూర్వక వందనములు 10 లక్షల రూపాయలు రివిన్యూ మినిస్టరుగా వున్నప్పుడు యిచ్చారు. దానికి చాల సంతోషిస్తున్నాను. ఈ పది లక్షల రూపాయలు పూజ్యులైన ప్రకాశం పం తులుగారి పేరున గ్రామానికి ఒకటి లేక తాలూకాకు 10 చొప్పున యిళ్లను కట్టి యివ్వాలని ఆంధ్ర ప్రభుత్వం వారిని ప్రార్థిస్తున్నాను. హరిజనుల హాస్టల్సు గురించి చాల మంది అపోజిషను సభ్యులు, కొంతమంది పార్టీ సభ్యులు చెప్పారు. ప్రభుత్వంవారి కున్న కష్టం అందరికి తెలుసు. హాస్టల్సు లేకుండా హరిజనులకు విద్య లేకుండా పోవడం చాలా విచారకరమైన సంగతి. హాస్టలు పెట్టే మేనేజరుకు Student కు 15 రూపాయలు చొ॥న యిస్తారని ప్రభుత్వానికి తెలుసు. అలాంటప్పుడు హాస్టలు మేనే జరుఎంత త్యాగం చేస్తున్నాడో చెప్పనక్కర లేదు. ఈ విధంగా సహా యం చేస్తున్న హరిజన హాస్టలు మేనేజరులకు నా ధన్య వాదాలు సమర్పిస్తున్నాను. ఎక్కడో నూటికి వొకరు కుటుంబ పోషణకోసము హాస్టలు నడపవచ్చు. కాని జనరలుగా హాస్టలు నడిపేవారు హరిజనుల యోగక్షేమం ఆలోచించి పనిచేస్తున్నారని మనవి చేస్తున్నాను. కాని మంత్రి గారు గత రాత్రి యీ హరిజను బడ్జెటు చదవడంలో అన్ని జిల్లాలకు 20, 30, 50 హాస్టల్సు వున్నాయని చదవి శ్రీకాకుళం విశాఖపట్నం జిల్లాలకు వచ్చి పుడు మెల్లగా చదివారు. నేను వెనుకనేవున్నాను. ఇప్పుడు రెండు సంవత్స

రాత్రైనది. హాస్టలు మేనేజి చేస్తాం అని నా దగ్గరకు 10 మంది వచ్చారు. వారి గురించి రెండు సంవత్సరాలనుంచి చెబుతున్నాను. ఆరు ఆహాస్టలు విశాఖపట్నంలోను, ఏడు ఆహాస్టళ్లు శ్రీకాకుళంలోను వున్నవంటె చాల విచారకరంగా వున్నది. బడ్జెటు అయిపోయిన తరువాత మా జిల్లాకు వస్తే హస్టల్సు నడిపించే మేనేజిమెంట్సుని చూపిస్తాను. తరువాత అస్పృశ్యతా నివారణ గురించి చాలమంది మాట్లాడారు. మంచి నీటి బావులు త్రవ్వించాలి వెల్ఫేరు ఆఫీసరు పని, ఆయన జీతం దండుగ అని నేనుకూడా అభిప్రాయ పడుతున్నాను. హరిజనులకోసం నియమింప బడిన ఆపీసరు హరిజనుల విషయంలో సరిగా ప్రవర్తించడం లేదు. ప్లానింగు కమిషనులో M. L. A. లు వుండాలన్నది రైటుగావుండని ఒప్పుకుంటు న్నాను. బంజరు భూములు గురించి చాలమంది చెప్పారు. బొబ్బిలి ఎస్టేటులో 4 వందల ఎకరాల బంజరు భూమివున్నది. ఇది హరిజనులకు పంచి పెట్టాలని కోరుతున్నాను. ప్రభుత్వం వారు, మంత్రిగారు హరిజనుల విషయంలో తగుశ్రద్ధ వహించాలని మనవి చేస్తున్నాను."

SRI M. DORAIKANNU:–"Mr. Speaker, I rise to support the Demand moved by the Hon. Minister for Planning and Public Health. In doing so, I would like to say a few words for favour of consideration. It is gratifying to note that a sum of Rs. 56 21,000 has been allotted for Harijan Uplift. Though we are grateful to the Government for this allotment yet I wish to invite the Hon. Minister's attention to the fact that we are not quite satisfied with this allotment. The Hon. Minister might be aware that there is great awakening among the members of the depressed classes. But water scarcity is to be seen in many Harijan cheris and we know that water is an essential thing for human beings. Therefore, let the Government spend the amount for sinking drinking water wells in every Harijan village. If we want to abolish untouchability effectively, we must spend more money in rural areas on such items as would bring the Harijan community to the level of other communities

One important question is that of providing living accommodation by the provision of house-sites. We

[SRI M. DORAIKANNU] [25th March 1954

do not ask the Government for housing schemes in all towns. What we demand of the Government is the provision of house-sites in rural areas where the Harijan cheris are congested. If the Government are anxious to do something for Harijans and if they feel that they must be properly cared for, then something real must be done for them.

Regarding appointments, well-educated Harijans should be given appointments. Their lot cannot be improved by merely giving scholarships or opening more educational institutions. The Government should give them some special treatment in the matter of appointments which alone will improve their position

"Regarding hostels, I wish to say a few words. In 1937 we had no Harijan hostels in the State. Today there are more than 300 Harijan hostels. But, where is supervision? Where is the staff for that? If the Government really want to help the Harijans, they must start one hostel in each taluk headquarters wherever there is a high school. Especially in the villages we find no change of heart on the part of Caste-Hindus though they behave as if they are sympathetic towards Harijans when the officers are present on the spot. The Caste Hindus should forget that they are superior to Harijans and that those days are gone. They must change their mind. I dare say, if the Government take proper steps to root out illiteracy and poverty in the State, the so-called untouchability will also disappear at once. Sir, it is a pity that our country is in such a terrible condition that we have to discuss regarding the Harijan uplift demand on the floor of the House. With these few words, Sir, I support the demand"

SRI K. VARADACHARI:—"MR. Speaker"

SRI T. NAGI REDDI:— "వరదాచారిగారు కూడా హరిజన సభ్యులేనా ?" (Laughter)

SRI K. SHANMUKGAM:—" అధ్యక్ష మహాశయా! యూనియన్ ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వాలుగాని హరిజనాభ్యుదయం కొఱకు కోట్ల కొలది నిధిని ప్రత్యేకించి యుగ యుగములనుండి అణగద్రొక్కబడిన హరిజనులకు వర్ణనాతీతమైన సేవజేయుచున్నవి. ఇందుకు హరిజనులెల్లరు కృతజ్ఞులు.

25th March 1954] [SRI K. SHANMUGAM]

" ప్రభుత్వంవారు అస్పృశ్యతా నివారణ–దేవాలయ ప్రవేశం–సాంఘిక అనర్హతలు–వీటినిగురించి ఎన్ని కఠినమైన శాసనములు చేసినను ఆ విషయములు పూర్తిగా నివారింపబడలేదు. నాగరికతగల పెద్ద పెద్ద పట్టణాలలోనే యీ అస్పృశ్యతా పిశాచం తాండవమాడుచున్నది. Temple Entry Act దేవాలయ ప్రవేశ చట్టం ప్యాసయిందేగాని ఈ మధ్య బీహారులోని దేవనగర్ దేవాలయములో ఆచార్య వినోబాబావే గారి యెడల సనాతనులు చూపిన దౌర్జన్యము తమకు తెలిసియేయున్నది. ఫిబ్రవరి 17 వ తేదిన కాశీ విశ్వనాథ దేవాలయములో కరపత్ర స్వాములవారు; వారి అనుచరులు 25 మంది కలిసి హరిజన దేవాలయ ప్రవేశాన్ని అరికట్టియున్నారు. ఇట్టి నాగరికతగల పెద్దపెద్ద పట్టణాలలోనే ఇట్టి విపరీతములు జరుగుతూ ఉంటె ఇక పల్లెటూళ్ల లోని అస్పృశ్యుల పరిస్థితులు యే విధముగా ఉండగలవో యోచించండి.

" Civil Disabilities Act ప్యాసయిందేగాని అది గట్టిగా అమలు జరగడం లేదు. హరిజన సంక్షేమ శాఖ ప్రత్యేకముగా ఏర్పడి వారి అభివృద్ధికొరకే అది కృషి చేస్తుంటేనే మాకు అభివృద్ధి ఏ మాత్రం కనబడడం లేదని హరిజనులంతా ఘోష పెట్టుచున్నారు. ఇక ఆ శాఖను గూడా రద్దు చేయడం చాల ఘోరమైన అన్యాయం. ఈ విషయమై హరిజన శాఖామాత్యులవారు దీర్ఘముగా యోచనచేసి హరిజన వెల్ఫేర్ డిపార్టు మెంటును రద్దు చేయకుండా నిలిపెదరని ప్రార్థిస్తున్నాను.

" కేంద్ర ప్రభుత్వం అస్పృశ్యతా నివారణకై ప్రత్యేకించిన నిధితో రాష్ట్రీయ ప్రభుత్వంవారు యిచ్చే నిధిని కలిపి ఆ మొత్తములో కొంతభాగం అస్పృశ్యతా నివారణకొరకు అనుభవజ్ఞులగు ప్రచారకులను తాలూకాకు ఒకరిని నియమించి గట్టి ప్రచారముజేయించి కరపత్రములు విరివిగ పంచి పెట్టించి మారుమూలలలోని పల్లెటూళ్లకుకూడా వార్తలందేటట్లు ప్రచారం చేయించవలెను. ప్రతి నెలలో తప్పని సరిగ హరిజన దినోత్సవం జయప్రదముగ జరిగేటట్లు కరణం–మునసబు మున్నగు గ్రామ పెద్దల సహకారముండేటట్లు కట్టుదిట్టం చేయించవలెను. అస్పృశ్యతా నివారణకొరకు చేయు ఖర్చు రెవిన్యూ శాఖ వారి వలనగాక హరిజన వెల్ఫేర్ డిపార్టుమెంటుద్వారా ఖర్చు పెట్టించవలెను. ఆంధ్ర పబ్లిక్ సర్వీసు కమీషనులో ఒక హరిజన సభ్యునికి ప్రాతినిధ్యమియ్యవలెను. హరిజన వసతి గృహములకు నెల 1 కి రూ 15 లు, వంతున 10 మాసములకు మాత్రమే గ్రాంటు నిస్తున్నారు. అట్లుగాక నెల 1 కి రూ 25 లు చొప్పున 11 నెలలకు మంజూరు చేయించవలెను. ఈ వసతి గృహములకు గత మూడు సంవత్సరములనుండి అదనపు గ్రాంట్లు మంజూరు చేయుటలేదు. కావున యీ సంవత్సరమైనను అదనపుగ్రాంట్లు మంజూరు చేయవలయును. రాష్ట్రములోని ప్రతి హైస్కూలుకు సంబంధించి ఒక హరిజన వసతి గృహమును ఏర్పాటు చేయవలయును. మధ్యాహ్నం భోజనం లేబరు పాఠశాలలలోనే పెట్టుచున్నారు.

[SRI K. SHANMUGAM] [25th March 1954

కావున అన్ని శాఖలకు చెందిన ప్రాథమిక పాఠశాల లన్నిటిలోను హరిజన విద్యార్థులకు భోజన వసతిని ఏర్పాటు చేయవలెను. కనీసం తాలూకాకు ఒకటి చొప్పున తోళ్ల పని-నేత-వడ్రంగము నేర్పెడి పరిశ్రమాలయములను స్థాపించి చేతి పనులకు ప్రోత్సాహమియ్యవలెను.

"ఎట్టి షరతులు లేకుండా నిరుపేదలైన హరిజనులకు ఇండ్ల స్థలములు ఉచితముగ ఇప్పించవలెను.

"హరిజనులు సాగు చేసుకునే బంజరు భూములు వారికే పట్టాలుకు ఇప్పించవలెను.

"సమాజ వికాస కేంద్రములు అన్ని తాలూకాలలోనూ స్థాపించవలెను.

"విద్యాశాఖావారి అధ్వర్యమున వయోజన విద్యాప్రచార కేంద్రములను స్థాపించి పల్లెటూళ్లలోని హరిజనులకు విజ్ఞానమును కలుగజేయవలెను. ఈ సంగతులన్నియు హరిజనామాత్యులవారు గ్రహించి-హరిజనాభివృద్ధికి సత్వర చర్యలను తీసికొనెదరని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను."

SRI T. NAGI REDDI:—"వరదాచారిగారు కూడా హరిజన సభ్యులేనా?"

SRI K. VARADACHARI:—"Mr. Speaker, my friend Mr. Nagi Reddi says that I am not a Harijan. I am a Harijan. It is a common name applicable to all communities. Gandhiji invented this for the purpose of specifying the real Harijan among the Hindu communities.

"Sir, from all that I have been hearing in this House, a lot of encomiums have been showered on the Government for allotting large sum of money in the budget for their uplift. I do not grudge the economic help that is being rendered to the Harijans at large in so many ways of amelioration and development. But I am surprised that member after member is, while appreciating the help rendered to them, thinking in terms of paying lip-service to removing untouchability, because the Harijans are asking for segregation of all sorts; they are asking separate wells in their hamlets, separate hostels, separate schools and separate treatment in so many other ways which will have the cumulative effect of not removing untouchability for ages together. We have been suffering from this defect in our Hindu Community from a very long time, for thousands of years. I want to bring to

the notice of the Government that this idea of separate treatment in every matter is the bane of their future welfare. Untouchability cannot be removed by merely passing legislation and enabling them to enter temples, while they keep themselves aloof in *cheris* and *malavadas*. They are simply prolonging their agony of untouchability for ages together. The only thing the Government should do, if they want to do real help to these Harijans, is to abolish the cheris once for all in our country. Our State must hereafter become famous for taking bold steps in these matters. I am sure Sri Prakasam Pantulu Garu who holds advanced views on these matters, must be able to boldly bring about this reform. Till then there will be no regeneration at all for the Harijans. I have been agitating for this year in and year out and in every budget session during the last 10 years that I have been in the Legislature. Nobody can object to such a reform. By this reform, the Harijans will be more contented and comfortable."

SRI G. BAPANAYYA— "మీరు యేమి చేశారో చెప్పండి."

SRI K. VARADACHARI:—"Yes I am telling the hon. Member that I supported admitting Harijan member into my house for dining with me first, by cheating my mother telling that he was a pucca Brahmin. That was how I began admiting them into my house. I induced the members in my house first to admit Non-Brahmins and then Harijans. My mother ultimately consented. Afterwards she allowed my friend Mr. Nagappa to come and stay with me and dine with me. Therefore, there is no difficulty so far as I am concerned. People who have got a real change of heart must put it into practice. There is no use paying lip-service to removal of untouchability and then spending crores of rupees over this and that. The policy of affording mere economic help is not going to solve the problem. I therefore urge upon the Government to remove untouchability once for all by abolishing the institutions of cheris."

SRI T. NAGI REDDI:—"Harijan uplift గురించి చాల మంది మాట్లాడుతూ, చాలావిషయాలుచెప్పారు. అ విషయాలు వింటూవుంటే అసలు ఇంతవరకు హరిజనులతో సంబంధించిన ఏ సమస్యలు పరిష్కరించ బడినవో తెలియుటలేదు. అస్పృస్యతా నివారణజరగచేయలేదు. దేవాలయ

[SRI T. NAGI REDDI] [25th March 1954

ప్రవేశం సాధింపబడినట్లు ఎక్కడాలేదు. పైగా మన వరదాచార్యులుగారు, వేరువేరుగా యిండ్లు, ప్రత్యేకమైనస్కూళ్లు, ప్రత్యేకమైన హాస్టల్సుమొదలైనవాటి ద్వారా అస్పృశ్యత నివారణకాదు, అన్నారు. ఇంక ఎట్లా నివారించాలి. ఇవన్ని విన్నతరువాత నాకుతోచిందియేమంటే, తమకుప్రత్యేకమైన అస్పృశ్యత నివారణ కార్యక్రమము ఒకటికావాలని వీరుకోరలేదు. ఎందుకు అవసరమైన దంటే, Hostels వీరికి free meals యిచ్చి నడపటానికి శిద్ధముగాలేవు. ఆ ఖర్చునంతా ప్రభుత్వం భరించలేదు. ప్రభుత్వం భరించలేదుగనుక, మా ఆత్మని, శరీరాన్ని పోగొట్టకుండా రూ 15-0-0 లతో తిండిపెట్టే Hostel దొరకదు గాబట్టి, ప్రత్యేక హాస్టల్సు వుండవలెనని చెప్పి, ఆ ప్రకారంగాపెట్టారు. అన్ని సదుపాయాలు చేయలేకపోతున్నారు ప్రత్యేకమైనబావులు ఎందుకు కోరవలసినఅవసరంవచ్చింది? మన బావులలోని నీరును త్రాగనీయకపోవటంవల్లనేగాని వారిని ఇతరత్రా రాలేదు. హరిజన Welfare Department ప్రత్యేకంగా వారికోసమేగాదు. కార్యములు నిర్వహించుటకే యేర్పడినదని చెప్పుతున్నాము. ఈహరిజన Welfare Department క్రింద ఎంతో ఖర్చుపెట్టుతున్నాం, అని చెప్పారు. Budget చదివితే తెలుస్తుంది. 10 లక్షలు యిచ్చామన్నారు. దానిక్రింద యింకాఎన్నో డిపార్టుమెంటులుచూపారు. అంటేయేమిటి ? ఈ 10 లక్షలలో Villages కు, ఖాదీస్కీమ్సుకు, కాటేజి Industries కు, హరిజన uplift కు ప్రత్యేకించబడిందని అర్థము. ఇవన్నీ హరిజన అభివృద్ధికోసమే యేర్పాటుచేసినట్లుగా, భావింపవలసివున్నది. ఇందులో ఉద్యోగస్థులకు ఎంత యిస్తున్నదీ తెలుసుకొనవచ్చును. ఒక లెక్కతయారుచేశాను. 57 వ పేజీలో Pay of ఆఫీసర్లక్రింద, వారిజీతాలకు అలవెన్సులకుగాను రు 14,33,600 లు ఖర్చు పెట్టబడుతున్నది. 138 వ పేజీలో ఉద్యోగస్తుల అలవెన్సులు, జీతాల కొరకు రు 10,100 లు ఖర్చు కనుపిస్తున్నది. అట్లాగే ఖాదీ స్కీముకుగాను, ఆఫీసర్ల జీతాలకుగాను ఖర్చు చాలా పెట్టబడుతున్నది. ఈ డిపార్టుమెంటుల కోసము, ఇంతఖర్చుపెట్టి, యిదంతా ఈ Depart-ment ద్వారా హరిజనోద్ధరణకే ఖర్చుపెట్టుతున్నామని చెబుతున్నారు. ఈ హరిజనఅభివృద్ధి పద్ధుల సంగతి నాకుతెలుసును. హరిజన M. L. A. లు 100 సంవత్సరాలపాటు, ఇక్కడవున్నా— నూరు సంవత్సరాలు అయిన తరువాతగూడ, వారికి జరిగేది యేమీలేదు. ఇండ్లస్థలాలగురించి ఒకమాట చెబుతున్నాను. 1950-51 సంవత్సరంలో ఎన్ని గ్రామాలలో ఇండ్ల స్థలాలు ఇచ్చారు ? ఎంతమందికి యిచ్చారో, లెక్కవేసిచూస్తే, 69 గ్రామాలలో 527 మందికి యిచ్చారు. ఆ ప్రకారం అడుగుపెడుతూపోతూవుంటే, ఎన్నిసంవత్సరాలలో ఈ ఇండ్లసమస్య తీర్చగలరు ? ఇప్పటి లెక్కల ప్రకారం, యిండ్లస్థలాలుయిస్తే, మాతరములో యీ సమస్య తీరుతుందాఅని అనుకుంటున్నాను. హరిజన uplift అంటే యేమిటి ? ఇండ్ల స్థలాలు యిస్తేను, స్కూళ్ళు పెడితేను, అయ్యేది గాదు. అవి అవసరమే ? హరిజనులు బాధపడుతున్నది దేనికి ? గ్రామాలలో కరువు వచ్చినప్పుడు మనం వారికి కొంతధాన్యం యిస్తాం. పల్లా గింజలు యిస్తే, 2 పల్లాలు ఆ తరువాత, యిచ్చి తీరాలి. దీనిని అరికట్ట

25th March 1954] [SRI T. NAGI REDDI]

డానికి ప్రభుత్వం యేమైనా చేస్తున్నదా ? చేయకపోతే, మీరు చేయగలిగిన సేవ యేమిటి ? వీరిని భూస్వామికి బానిసగాచేస్తున్నారు. ఆఫ్రికాలో మలాన్ గురించి వింటున్నాము. ఆ సంగతిచెప్పితే ఒక్కసారిగా కోపాలు, తాపాలు వస్తాయి. Slaves of Malan అని, జ్ఞాపకంపెట్టుకోవాలి. ఈ దోపిడిని అరికట్ట డానికి ప్రభుత్వం తీసుకొనవలసిన చర్యలు ఏమిటి ? వీటిని ఆచరణలో పెట్టడానికి యేర్పాటుచేయవలసిన పద్ధతులు యేమిటి ? గవర్నమెంటు దీనిని గురించి serious గా ఆలోచించటములేదు. సాధారణంగా, వారి ఆర్థిక పరిస్థితి, సాంఘిక పరిస్తితి తీసుకుంటే, వాళ్లు జీతగాళ్ళు, కూలీలు అయి నప్పుడు, వారి జీతముఎంత? వారి కూలీఎంత? వారుతీసుకున్న అప్పుమీదవడ్డీ ఎంత ? "గ్రామాలలోకి వచ్చి చూచినట్లైతే, ఈ అస్పృశ్యత అనేది ఏవిధ ముగా ఉన్నది. హరిజనులు ఏ విధముగా చూడబడుచున్నది తెలుస్తుంది. అధికారులు వీరివిషయములో ఏమిచేస్తున్నారు? నిజంగా దీనిని నివారించ డానికి ప్రభుత్వమేమైన చర్యతీసుకొంటుందా? లేక పోతే హరిజనాభ్యుదయం ఏవిధంగా సాగించదలచారు అని అడిగితే అందుకు జవాబుఇస్తారా? ఏదో ఇది తరతరాలనుంచి వచ్చింది కాబట్టి ఇది పోవడానికికూడ తరతరాలు పట్టు తుందని జవాబు యిచ్చినట్లైతే అభ్యుదయంజరుగదు అని చెప్పుచున్నాను.

"ఇక ఇళ్ల సమస్య విషయంలో చట్టము అడ్డము వస్తున్నదని చెప్పారు. ఈ విషయంలో నేను ఒకటి అడుగుతున్నాను. మనము చట్టముకుగాను ఏర్పడినామా లేక చట్టము మనకుగాను యేర్పడిందా? మన సౌకర్యాలకొరకు చట్టములు చేసుకొంటున్నాము. ఒక చట్టము బాగలేకపోతే, ఒక నిమిష ములో దాన్ని మార్చుకోవచ్చు. ఎన్నోచట్టాలను, గంట, రెండు గంటలలో మార్చడానికి ప్రయత్నంచేస్తున్నటువంటి ప్రభుత్వము ఒక చిన్న చట్టమును, లక్షలాది ప్రజలకు సంబంధించినటువంటి, వారిఅవస్థలకు కారణమైనటు వంటి చట్టాన్ని మార్చడానికి బదులు ఆచట్టము అడ్డమువస్తుందని చెప్పడం చాలా విచారకరంగా యున్నది. ఈ నాడు నిజంగా మనము సహృదయంతో పాటు సదుద్దేశ్యంతో కూడా పనిచేయదలచుకుంటే, దానికి ఒక చట్టము అడ్డము వస్తుందాఅని అడుగుచున్నాను. మాలాంటి వాళ్లు ఎక్కడైన ఒకచోట స్థలం occupy చేసుకొంటే అప్పుడు చట్టము అడ్డమురాదు. దానికి సం బంధించిన వాళ్లతో మాట్లాడి tea party లు ఇచ్చి, అందరిని తమపరము చేసుకోగలవారు ఒక స్థలం occupy చేసుకుంటే, దానినుండి తొలగించ గలవారు ఉండరు అనేధైర్యముంటుంది. కాని ఏబలము, పలుకుబడి లేనటువంటి హరిజనులు ఆ విధంగా చేస్తే చట్టము అడ్డము వస్తుం దంటారు. వారికి నిజంగా మేలు చేయదలచుకొంటే చట్టమును యే క్షణమైన మార్చలేమా అని అడుగుచున్నాను. తరువాత వీరికి house sites గురించి నేను General discussion లో చెప్పాను. House sites కు గాను కొంతమందికి అప్పులుఇవ్వడానికి 30 లక్షలు ప్రభుత్వము ఖర్చుపెట్టింది. ఇది House Building Co-operative Societies కు అనిఅన్నారు. ఇవి

[SRI T. NAGI REDDI] [25th March 1954

ఎవరికి ఉపయోగ పడుతాయని ఇంత ఖర్చు పెడుతున్నారని అడుగుచున్నాను. అటువంటి వాటికి 30 లక్షలు ఇవ్వడానికి నిర్ణయించి నటువంటి వారు, ఈ నాడు హరిజనులకు ఇవ్వదలచుకొన్న 3 లక్షల చిల్లరది అంటే ఈ ప్రభుత్వము ఈ హరిజనులకు ఎంత సహాయం చేస్తున్నదో ఆలోచించుకోవచ్చు. దాదాపు మూడింట ఒకభాగము హరిజనుల కుటుంబాలుంటే, వారి ఇళ్లకు గాను 3 లక్షల 60 వేలు కేటాయించి మిగతా వారికిగాను 30 లక్షలు ఖర్చు పెడుతున్నారు. "

THE HON. SRI D. SANJIVAYYA:—" ఇప్పుడు మిగత వారికి 30 లక్షల రూపాయలు provide చేసినారనేది, ఈ హరిజనులకు 3లక్షలు మాత్రమే ఇస్తున్నారనేది compare చేసి చూచుకొంటే చాలా ఆశ్చర్యంగా కన్పించ వచ్చును. అయితే ఇవి యేవిధంగా provide చేసినారనేది గుర్తించవలసి యుంటుంది. ధనికులకు 30 లక్షల రూపాయలు అప్పులుగా, వడ్డీతోసహా తీర్చవలసిందిగా ఇస్తున్నారు. కాని హరిజనులకు గ్రాంటు రూపములో ఇస్తున్నారనే విషయము గమనించవలసియుంటుంది."

SRI T. NAGI REDDI :— " అవును. మాకు కూడ తెలుసును అర్థము గ్రాంటుగా ఇస్తారని. వీరు 5 వందలు ఇవ్వగలగితే మీరు గ్రాంటు ఇస్తామని అంటున్నారు. ఐదు వందలు ఇవ్వలేకపోతే, వారికి ఇళ్ళ స్థళాలు రావని తెలుసును. "

THE HON. SRI D. SANJIVAYYA :— " ఇవ్వగలగిన వారి దగ్గర మాత్రము సగము వసూలు చేస్తున్నాము. ఇవ్వలేక పోయిన వారికి ఉచితంగా ఇస్తున్నాము."

SRI T. NAGI REDDI :— " ఇప్పుడు లెక్కలు చూచినట్లైతే, ప్రతి జిల్లాలోను వసూలు చేసినట్లు కన్పిస్తున్నది. జమీందార్లకు పెద్ద పెద్ద భూస్వాములకు, అప్పు లిస్తున్నా రెందుకని ? ఈ ప్రభుత్వము House Building Societies కు 20 సంవత్సరాల్లో తీర్చుకొమ్మని వారికి అప్పు లివ్వడ మెందుకని ? హరిజనులొక ప్రక్క బాధ పడుతున్నప్పుడు ధనికులకు అప్పు లివ్వవలసిన అవసరమెందుకని అడుగుచున్నాను. శాంతప్పగారు ఒక మాట అన్నారు. హరిజనులకు యేమేమోచేయాలని అందరు చెప్పడమేగాని చేయడం లేదు అని అన్నారు. వారు బాగానే చెప్పారు. Welfare Department బాగా పనిచేయడం లేదు. ఒక విషయము అడుగుతున్నాను. ఎన్ని గ్రామాలలో వీరికి ఇళ్ళ స్థళాలు ఇచ్చారో, రోడ్లు వేశారో, ఎన్నిబావులు త్రవ్వించారో తెలియజేయమని అంటున్నాను. అయితే ఈ Department సరిగా పనిచేయడానికి తగిన సౌకర్యములు ప్రభుత్వము కలిగించలేదు. Welfare Officer కు ఒక jeep కూడ లేకపోతే, గ్రామ గ్రామాలకు ఆయన ఏ విధంగా తిరిగి తన

25th March 1954] [SRI T. NAGI REDDI]

కార్యక్రమాన్ని చెసుకోగలడు అని అడుగు తున్నాను. ఇది కష్టసాధ్యమనేది అందరికిని తెలుసును. మాజిల్లాలో ఒక గ్రామానికి పోవాలంటే అక్కడ రొడ్డు కూడ ఉంపదు. కనుక ఈ చిన్నచిన్న విషయాలన్ని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. అందరు చెప్పినది జాగ్రత్తగా విని హరిజనులకు hostels విషయంలోను, ఇళ్ళ విషయంలోను, బావుల విషయంలోను త్వరగా తగిన సదుపాయాలు కల్పిస్తారని భావిస్తున్నాను. ఆదెసమయంలో బాపనయ్యగారి cut motion ను బలపరుస్తున్నాను."

*THE HON. SRI D. SANJIVAYYA:— "అధ్యక్ష మహాశయా, హరిజనాభ్యుదయ శాఖ క్రింద ఖర్చుపెట్టుటకుగాను ప్రవేశపెట్టినటువంటి ఈ డిమాండుమీద చర్చలో చాలామంది సభ్యులు పాల్గొన్నారు. దాదాపు 20 మంది సభ్యులు ఈచర్చలో పాల్గొన్నారు. నేను మొట్టమొదట మనవిచేయదలచుకొన్నది ఏమిటంటె, ఈ హరిజనాభ్యుదయశాఖ అనేది 1953 వ సం॥ అక్టోబరు 1 వ తేది వరకు ఒక మంత్రిగారి క్రింద, తరువాత కొన్ని నెలలు నాక్రింద, తరువాత, 1, 2 మాసాలు ఇంకొక మంత్రిగారి క్రింద, మళ్లీ ఇపుడు నా క్రిందకు వచ్చి ఇది చాలా అవస్థలపాలైనదని. అయినా, చేసినటువంటి కార్యక్రమాలు ఆలోచించినట్లైతే చాలావరకు బాగానె చేశామని నెను చెప్పవలసియుంటుంది. ఎందుకంటె, గత ఆరు మాసాలకు, అంటె 1953 వ సం॥ అక్టోబరు 1 వ తేది నుంచి, ఇప్పటికి, అనగా 31 మార్చి వరకు ఎంతడబ్బు ఖర్చు పెట్టారని ఆలోచించినట్లైతే, 22 లక్షల చిల్లర బడ్జెటులో కేటాయించి, మళ్లీ Supplementary Demands లో 11 లక్షల చిల్లర తీసుకొని, మొత్తము దాదాపు 30 లక్షలకు పైబడి ఈ ఆరు మాసాలలో హరిజనాభ్యుదయ శాఖ క్రింద ఖర్చు చూపించబడింది. ఈ మొత్తములో ఉద్యోగస్తులకుగాను ఎక్కువ ఖర్చుపెట్టుచున్నారని, ఇంత percentage పెడుతున్నారని నాగి రెడ్డిగారు చెప్పారు. కాని ఈ అంకెలనుబట్టి చూస్తే ఖర్చు పెట్టడము దాదాపు, 6 % కంటె ఉద్యోగస్తులకుగాను ఎక్కువ ఖర్చు పెట్టడము లేదని తెలుస్తున్నది. Pay of Officers క్రింద 80 వేలు, Establishment క్రింద 2 లక్ష. 62 వేలు; మొత్తము 3 లక్షలచిల్లర ఖర్చుఅవుతోంది. మొత్తము దీనికిగాను 56 లక్షలుంటే, దాంట్లో, 3 లక్షలు మాత్రము Establishment, Officers కు ఖర్చు పెడుతూంటే అనగా 6 per cent అవుతుందన్నమాట. అలాంటప్పుడు వారు యేవిధంగా calculate చేసి ఎక్కువ percentage చూపించారో నాకు తెలియడంలేదు.

"తరువాత untouchability గురించి చాలామంది సభ్యులు ఇది సక్రమంగా పనిచేయడంలేదని అస్పృశ్యత ఇంకా ఉన్నదని. పెద్దపెద్ద పట్టణాలలో ఇది పోయిఉంటే పోయి ఉండవచ్చుగాని, గ్రామాలలో ఇంకా ఉన్నదని, చట్టాల ద్వారా దీనిని పోగొట్టజాలమని చెప్పారు. ఒకరిద్దరిని శిక్షించినంత మాత్రమున, ఆంధ్రదేశములోని అన్ని గ్రామాలలోను వుండేటటు వంటి ఈ అస్పృశ్యత ఒకనాడే నిజంగా తొలగించలేము కాని, నాగిరెడ్డి

[SRI D. SANJIVAYYA] [25th March 1954

గారు ఇది తరతరాల నుంచి వచ్చింది కాబట్టి, ఇది పోవడానికి కూడ తరతరాలు పడుతుందని అంటున్నారు. నేను దీనిని నమ్మలేను. త్వరగానే నిజంగా తొలగించడానికి మనమంతా ప్రయత్నించవలెనని కోరుతున్నాను. ఇది సాధ్యమని నమ్ముతున్నాను.

"గ్రామాలలో యింకను పాత పద్ధతులనే అనుసరించేవారు, వెట్టి చాకిరీలుకూడా చేయిస్తున్నారు. ఈ సందర్భములో గ్రామ తలార్లు అందరు ఒక సమావేశము జరిపారు. ఆ సమావేశానికి నేనుగూడా హాజరైనాను. ఆ సమావేశములో గ్రామాలలో యిప్పటికికూడా జరిగే పరిస్థితులను కొన్ని నేను గ్రహించుకోగలిగాను. ఇంకను కొంతమంది శాసన సభ్యులుగూడా ఆ సమావేశంలో పాల్గొన్నారు. ఆ సమావేశంలో వారుచెప్పిన మాటలనుబట్టి గ్రామద్యోగస్థుల పరిస్థితులూ, వెట్టిచాకిరి చేసేవారి పరిస్థితి నిజంగా దుర్భరంగా వున్నదని తెలుసుకోగలిగాను. కొందరు హరిజన శాసన సభ్యులు కూడ ఈ ఆటంకాలను, యిబ్బందులనెదుర్కొనడం సహించరాని విషయంగా వున్నదని చెప్పారు. "గ్రామద్యోగస్థులు, తలయార్లు, వెట్టి చాకిరి చేసేవారి పరిస్థితులు ప్రభుత్వం గమనించడంలేదు. తగిన చర్య తీసుకోవలసియున్నదని" శ్రీ నాగిరెడ్డిగారు అన్నారు. గ్రామాలలోవున్న పరిస్థితులు ఎంత తీవ్రంగా వున్నదనీ నాకు తెలియకపోలేదు. ఒక చెంప ప్రస్తుతం ఉన్న అస్పృశ్యతా నివారణ చట్టం సక్రమంగా అమలు జరపడంలేదని అంటూ, మరొక చెంప కొత్త శాసనాలు అమలుకు తీసుకొని రాలేదని ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ఈ విధంగా విమర్శించడం సబబుకాదు. సవర్ణహిందువులలోను, హరిజనులలోను హృదయ పరివర్తనం రావాలి. ఇతర హిందువుల మాదిరిగా హరిజనులు గూడా మానవులేనని శాసన సభ్యులు వారి పర్యటనలో ప్రజలకు గుర్తుచేయాలి. అస్పృశ్యతా నివారణ శాసనం ద్వారా అమలు జరపడం కష్టం. అని నమ్మేవాళ్లలో నేనొకణ్ణి. చాలా కాలంగా అమలులోవున్న యీ దురాచారాన్ని శాసనం ద్వారా ఒక్కసారిగా తుడిచిపెట్టటం చాలా కష్టం. దాన్ని నివారించేందుకు మనమందరము కలిసి కృషిచేయాలని సోదర సభ్యులందరు గుర్తించాలి. ప్రభుత్వాన్ని నిందించిన ప్రయోజనములేదు. శుభ్రంగాను, శుచిగాను వుంటే హిందువులందరిలోను కలిసి మెలగుటకు వీలవుతుందని హరిజనులు గుర్తించాలి. హరిజనులకు యిది నా హృదయపూర్వకమైన సలహా. ఈ సందర్భములో నాకు ఒక పద్యము జ్ఞాపకము వస్తున్నది.

" మాసిన తలతోడ,
మాసిన వస్త్రముతోడ.
ఒడల జిడ్డుతోడ
ఉండెనేని అగ్రజన్ముడైన
ఒద్దు పొమ్మందురు.

25th March 1954] [SRI D. SANJIVAYYA]

" కాబట్టి తాను అగ్ర జాతిలో పుట్టిన బ్రాహ్మణుడై నప్పటికిని; తాను ఎంత చదువుకొన్నవాడైనప్పటికిని, మురికి గుడ్డలతోను, అశుభ్రంగావుండి, తాను అధికారం చెలాయించుకొవాలని అనుకున్నప్పటికినీ, దూరముగా పొమ్మని ఎవరైనా చెబుతారు. కనుక ఎవరైననుసరే, యే జాతికి చెందిన వారైనప్పటికినిగూడా, శుభ్రముగావుంటే, ఎవరైనా దగ్గరకు రానిత్తురు అనేది మనస్సునందుంచుకొని వ్యవహరిస్తే, యీ అస్పృశ్యత అనేది వుండదని నాకు గట్టి నమ్మకమువుంది. కనుక హరిజనులుగూడా శుభ్రంగాను, శుచిగాను వుంటే అందరు దగ్గర చేర్చుకుంటారని మనవిచేస్తున్నాను.

" తరువాత ఎవరైనాసరే ఆర్థికంగా బాగుపడాలంటే, వారియొక్క ఆర్థిక పరిస్థితి బాగుచేసుకొనుటకు కృషిచేసుకోవాలని శ్రీ రాజేశ్వరరావుగారు చెప్పారు. హరిజనులు ఆర్థికంగా అభివృద్ధి కావాలంటే భూములు బాగుచేసుకోవాలి. వారి.శక్తిసామర్థ్యాలు వుపయోగించుకొని డబ్బు సంపాదించుకోవాలి. హరిజనులలో ఆర్థికసమస్యను పరిష్కరించటానికి భూముల పంపిణీ ద్వారా ప్రభుత్వం కృషిచేయదలచింది. చాలామంది సభ్యులు హరిజనులకు బంజరు భూములను ఖాయముగా యివ్వాలని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయానికి రాబోతున్నది. సభ్యులుగూడ తొందరపడనక్కరలేదని మనవిచేస్తున్నాను.

" తరువాత Harijan Welfare Department రద్దు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. జిల్లా ప్లానింగు ఆఫీసర్లను ప్రభుత్వము ఏర్పాటు చేసింది. హరిజన్ వెల్‌ఫేర్ ఆఫీసర్లను తీసివేయకుండా, యింకా కొంత కాలము వుంచవలసిందిగా సభ్యులు చాలా మంది ప్రభుత్వాన్ని అర్థిస్తున్నారు. కొంతమంది జిల్లా కలెక్టర్లు గూడా వెల్‌ఫేర్ ఆఫీసర్లను వుంచడమునకు గూడ సమ్మతించారు. ప్రభుత్వము వెల్‌ఫేర్ డిపార్టుమెంటును ఎత్తివేయటము, అవసరమా లేదా అనే విషయములో పునరాలోచన చేయబోతున్నది. అందువల్ల ముఖ్యంగా హరిజన సభ్యులు ఆందోళనపడవలసిన అవసరంలేదు. సభ్యులందరు ఏకగ్రీవంగా యీ డిపార్టుమెంటు వుండడము మంచిదేనని, వెల్‌ఫేర్ ఆఫీసర్లు, ప్లానింగు ఆఫీసర్లు వుండడము అవసరమని ఆమోదిస్తే ఈ ప్లానింగుకు సంబంధించిన కార్యక్రమము నడిపించవచ్చు. హరిజన క్రైస్తవులకు యేవిధమైన సహాయము చేయడములేదనిన్ని హరిజనులకు యిచ్చిన సౌకర్యాలు హరిజన క్రైస్తవులకు గూడా యివ్వాలని కొందరు సభ్యులు చెప్పారు. హరిజనులకు scholarships క్రింద కేటాయించిన మొత్తాలు మనవి చేస్తున్నాను. హరిజనులకు విద్యా సౌకర్యములకు గాను scholarships క్రింద కేటాయించింది రూ. 1,52,552 ల పైచిల్లర. హరిజన క్రైస్తవులకు రూ. 1,36,647 పై చిల్లర కేటాయించబడ్డది. తరువాత యిదే విధంగా వెనుకబడినజాతులవారికి యేమిచేయలేదని శ్రీ సందా నారాయణప్ప గారు చెప్పారు. దీనికి సమాధానము యేమిటంటే, 2,28,486 రూపాయలు హరిజనులకు, హరిజన క్రైస్తవులకు, వెనుకబడ్డ జాతివారికి Scholarships క్రింద ప్రభుత్వం ఖర్చుచేస్తున్నదని మనవిచేస్తున్నాను.

[SRI D. SANJIVAYYA] [25th March 1954

" హరిజనులకు యిళ్ళస్థలాలను గురించి, బావులను గురించి Land Acquisition Act అడ్డమువస్తున్నది. ఈ చట్టాన్ని సవరించవలసిన అవసరమేమైనా వున్నదా, లేక చట్టములోని అవసర నిబంధనలను అమలుజరిపి త్వరగా అమలుజరిపించే అవకాశం ఉన్నదా లేదా, అనే విషయము పరిశీలించి, ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగా హరిజన సంక్షేమ శాఖను కోరి వున్నాము. చట్టము సవరించవలసిన అవసరము యేర్పడితే తప్పకుండా రాబోయే శాసనసభా సమావేశములో ఒక సవరణ బిల్లును ప్రభుత్వం ప్రవేశ పెట్టుతుంది.

"హరిజన హాస్టల్సు విషయములో కొంతమంది సభ్యులు హాస్టల్సు సక్రమంగా నడిపించబడడము లేదని గంభీరోపన్యాసాలు చేశారు. ఉపన్యాసాలు చేసే సభ్యులందరు ఒక హాస్టలును పెట్టించి యేవిధమైన విమర్శలు రాకుండా ఆదర్శప్రాయంగా నడిపించవలసిందిగా వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. నాకు తెలిసినంతమటుకు ఈ హాస్టల్సు సక్రమంగానే నడిపించబడుతున్నవని నా అభిప్రాయము. సభ్యులు కోరేటట్లైతే వారు ఎందుకు ఒక హాస్టలు నడిపించగూడదు ? వారు కోరినట్లు ఆదర్శప్రాయంగా నడపబడుతున్నది అని చెప్పబడే హాస్టలు ఒకటి నడిపి చూపించవలసిందిగా కోరుతున్నాను."

ఒక సభ్యుడు :—"గ్రాంటు యిస్తారా?"

THE HON. SRI D. SANJIVAYYA :—" సభ్యులు ఆదర్శప్రాయమైన హాస్టలు నడిపించి చూపిస్తానంటే, గ్రాంట్లు తప్పకుండా ప్రభుత్వము యిస్తుంది. సభ్యులు చెప్పే విమర్శలను పాటించుట యుక్తమని తోచి, నేను కొన్ని హాస్టల్సును పరిశీలించాను. మేనేజిమెంటు చేయడములో కొన్ని కష్టములున్నమాట నిజము. సభ్యులు భావించినంత తేలికకాదు. ప్రత్యేకంగా యే హాస్టలు విషయములోనైనా రుజువుకాగల పరిస్థితులు వుంటే, అవి ప్రభుత్వదృష్టికితెస్తే, ప్రభుత్వము తప్పకుండా చర్యతీసుకుంటుంది."

SRI K. MALAKONDAYYA:—"Point of information Sir. వుమ్మడి మద్రాసు రాష్ట్రములో మంత్రి పట్టాభి రామారావుగారు నెల్లూరు జిల్లాలో పర్యటన చేస్తున్నపుడు ఒక హాస్టలును గురించి తగిన విచారణజరిపి చర్యతీసుకోవలసిందని నేను ఒక మెమోరాండము యిచ్చాను; దాని విషయములో యేమి చర్య తీసుకున్నదిన్నీ యింతవరకు బయటికి రాలేదు."

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:—"పర్యటనలు చేసేటప్పుడు అనేకమైన విజ్ఞప్తులుచేస్తారు. అట్లాగేమాలకొండయ్యగారు మెమొరాండము యిస్తే నాకు యిచ్చివుండవచ్చు నేను ఆసమయములో హరిజనశాఖ పోర్టుఫోలియోలో లేను. నేను మంత్రిగా అక్కడికి వెళ్ళాను. యన శాసనసభ్యుడుగా ఒక పిటిషనుయిస్తే, శ్రీ కృష్ణారావుగారు హరిజన

25th March 1954] [SRI S. B. P. PATTABHIRAMA RAO]

శాఖమంత్రిగా వున్నారు గాన, నేను దానిని ఆ concerned departmen కు పంపివేశాను. దాని విషయములో ఇప్పుడు నన్ను అడిగితే నేనేమని సమాధానము చెప్పగలనో సభ్యుడు గుర్తించాలి. కాని సభ్యుడు ఆ విధంగా ఆరోపణ చేయడము సబబుకాదు."

THE HON. SRI N. SANJEEVA REDDI:—"It is not a point of information. It is a matter affecting somebody."

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:—"If the hon. Member says that he has given me some information, it is news to me. So I would like to tell what it is. నేను ఒంగోలుతాలూకాలో tour చేస్తూన్నపుడు అంటే ఐక్య మద్రాసురాష్ట్రంలో నేను గ్రామాభ్యుదయశాఖ మంత్రిగా వున్నపుడు, చాలా విషయాలు చెప్పారు. అసలు మంత్రి యెచ్చటికైనా tour కు పోయినప్పుడు, సాధారణంగా అక్కడి ప్రజలదగ్గరనుండి complaints రాకుండావుండటం వుండదు. Complaints వస్తూంటాయి. అవి అనేక departments కు సంబంధించి వుంటాయి. గౌరవసభ్యుడుకూడా ఆవిధంగా oral గా చెప్పారేమో కాని, వారు నాకు లిఖితపూర్వముగా యిచ్చివుంటే, దానిని నేను ఆ concerned Minister కు యిచ్చివుంటాను." అప్పుడు, ఐక్య మద్రాసు రాష్ట్ర హరిజనాభ్యుదయ శాఖ మంత్రిగారు Dr. M. V. Krishna Rao Garu. నేను యెప్పుడో రైలులో వెళ్తూన్నప్పుడు, దారిలోను చెబితే అది యింతవరకు జ్ఞాపకం వుంటుందా ? కనుక ఈ చర్చలో కాలం ఈ విధంగా వృథాచేయడం న్యాయం కాదు."

SRI K. MALAKONDAYYA:—"అప్పుడు నేను ఈ hostel ను గురించి చెప్పిఉన్నాను. (Interruption)."

THE Hon. SRI D. SANJIVAYYA :—"వారు మాట్లాడుతూ hostels సరిగా నడపటం లేదని అన్నారు. అందుచేత, వారొక hostel పెట్టి దానిని ఆదర్శప్రాయంగా నడిపిస్తే బాగుంటుందని, దానిని చూచి, మిగతా హాస్టళ్ళ మేనేజర్లు బాగానడిపించడానికి వీలుంటుందని నేను చెపుతున్నాను.

"శాసన సభ్యులు వుపన్యాసముల మూలముగా గాక, కార్యరూపేణ చేసి నిరూపించినయెడల చాల బాగుంటుందని నేను చెపుతున్నాను. సాధ్యమైనంత వరకు ఈ హరిజనాభ్యుదయముకోసం ప్రభుత్వము పాటుపడుతుందని చెపుతున్నాను. ఇప్పుడు ఈ విషయంలో శాసన సభ్యులు చేప్పిన సలహాలలో మంచివాటిని దృష్టిలో పెట్టుకొని నేను పని చేస్తానని ఈ సభవారికి హామీయిస్తున్నాను.

[SRI D. SANJIVAYYA] [25th March 1954

"శ్రీ వీరన్న పడాల్ గారు మాట్లాడుతూ" సభ్యులు, మంత్రిగారు హరిజనుల గురించే మాట్లాడారు కాని గిరిజనులను గురించి యెవ్వరూ ప్రస్తావించలేదని " అన్నారు. ప్రత్యేకంగా యీ గిరిజనుల శ్రేయస్సుకొరకు Government of India వారు ప్రతి సంవత్సరము కొంత grant యిస్తున్నారు. అందుకుగాను శ్రీ మలయప్పన్‌గారితో కూడిన ఒక కమిటీని ఐక్య మద్రాసు రాష్ట్రంలో వుండగా వేశారు. ఆ కమిటీ ఒక నివేదిక యిచ్చింది. కేవలం విద్య, వైద్య, ఆరోగ్య విషయాల్లో వారు శిఫార్సులను కొన్నింటిని చేశారు. ఆ సిఫార్సులను ప్రభుత్వము అంగీకరించి, అమలుపర్చడానికి వీలవుతుంది. అప్పుడే ఆ గిరిజనులకు మేలు కలుగుతుందని నాకు నమ్మకము వుంది. అందుచేత కోత తీర్మానమును withdraw చేసుకోమని, ఈ demand ను బలపర్చమని నేను కోరుతున్నాను."

SRI S. VEMAYYA:—Point of information, Sir, ఇప్పుడు ఈ హరిజనుల పద్దులోనుండి మంత్రిగారి జీతంయిస్తారా? లేక మరియేయితర పద్దులోనుంచి అయినా యిస్తారా ? "

SRI PILLALAMARRI VENKATESWARLU:—" మంత్రి గారు మాట్లాడుతూ కొన్ని hostels ను సభ్యులు ఆదర్శప్రాయంగా నడిపి చూపితే మంచిదని చెప్పారు. ఇప్పుడు ప్రతి విద్యార్థికి యిచ్చే రు 15 లు సరిపోదు కాబట్టి దానిని యే రూ 25 లకో పెంచడానికి ప్రభుత్వము ఏమైనా ఆలోచిస్తుందా ?

THE HON. SRI D. SANJIVAYYA:—" 15 రూపాయలు ఇస్తున్నప్పుడు దానితో ఆదర్శప్రాయంగా నడప వీలులేదని, దానిని రు 25 లకు హెచ్చిస్తే నడపగలమన్న వారు, ఇప్పుడు రు 15 లతో సక్రమంగా నడపబడటం లేదని వారే విమర్శిస్తున్నారు. ఇది యెంత సమంజసంగా వుంది ?

MR. SPEAKER:—The question is:—

"That the allotment of Rs. 56,21,000 under Demand XXII—Harijan Uplift, be reduced by Rs. 100."

The motion was declared lost.

A poll was demanded and the House divided thus:

Ayes.

1. Sri T. Nagi Reddi.
2. Sri Pillalamarri Venkateswarlu.
3. Sri H. Hanumantha Rao.
4. Sri K. Venkiah.

25th March 1954]

5. Sri C. Pulla Reddi.
6. Sri G. Bapanayya.
7. Sri C. V. K. Rao.
8. Sri K. Rajagopala Rao.
9. Sri K. Krishna Rao.
10. Sri Vavilala Gopalakrishnaiah.
11. Sri G. Latchanna.
12. Sri P. V. R. Gajapathi Raju.
13. Sri M. Venkata Subba Reddy.
14. Sri M. Veerabhadram.
15. Sri G. Satyanarayana.
16. Sri K. Govinda Rao.
17. Sri G. Yellamanda Reddi.
18. Sri D. Seetharamiah.
19. Sri P. Venkatasiviah.
20. Sri Saka Venkata Rao.
21. Sri T. Lakshminarayana Reddi.
22. Sri G. C. Kondayya.
23. Sri N. V. Rama Rao.
24. Sri K. V. S. Padmanabha Raju.
25. Sri R. Siddanna Goud.
26. Sri K. Venkatakurmi Naidu.
27. Sri V. Sri Krishna.
28. Sri Chandra Ramalingaiah.
29. Sri N. Sivarami Reddi.
30. Sri B. Sankarayya.
31. Sri G. Rama Rao.
32. Sri P. S. Ramachandra Rao.
33. Sri K. Subba Reddi.
34. Sri M. Bapaiah Chowdary.
35. Sri B. Gangayya Naidu.
36. Sri P. Pundarikakshacharyulu.
37. Sri K. Appala Naidu.
38. Sri A. Venkataramaraju.
39. Sri V. Rama Rao.
40. Sri B. Lakshminarasa Raju.
41. Sri P. Rama Rao.
42. Sri G. Anjaneyalu.
43. Sri G. Joseph.
44. Sri M. Narayanaswamy.
45. Sri K. Malakondayya.
46. Sri K. Pattabhiramaiah.
47. Sri N. Venkatayya.
48. Sri G. Suryanarayana.

[25th March 1954

49. Sri S. Kasireddy.
50. Sri D. Lakshmayya.
51. Sri K. Ranga Rao.
52. Sri P. Syamasundara Rao.
53. Sri G. Nageshwara Rao.
54. Sri P. Narasimha Reddi.
55. Sri R. Venkatajagga Rao
56. Sri M. Kune Rao.
57. Sri Kavali Narayana.
58. Sri M. Pentannaidu.
59. Sri Bojja Appalaswamy.
60. Sri S. Vemiah.

Noes.

1. The Hon. Sri T. Prakasam.
2. The Hon. Sri N. Sanjeeva Reddi.
3. The Hon. Sri K. Koti Reddi.
4. The Hon. Sri T. Viswanatham.
5. The Hon. Sri D. Sanjivayya.
6. The Hon. Sri S. B. P. Pattabhirama Rao.
7. The Hon. Sri P. Thimma Reddi.
8. Sri N. Sankara Reddi.
9. Sri Raja Meka Appa Rao.
10. Sri K. Venkata Shetty.
11. Sri N. Ramabhadra Raju.
12. Sri R. Lakshminarasimham Dora.
13. Sri Y. Audinarayana Reddi.
14. Sri K. V. Ramesam.
15. Sri Pragada Kotaiah.
16. Sri C. Subbarayudu.
17. Sri K. Veeranna Padal.
18. Sri Srungaram.
19. Sri Ch. S. R. V. P. Murthy Raju.
20. Sri A. Venkatramiah.
21. Sri K. Balanarayana Reddi.
22. Sri K. Varadachari.
23. Sri K. V. Vema Reddi.
24. Sri L. Lakshmana Das.
25. Sri T. N. Venkatasubba Reddi.
26. Sri P. Ranga Reddi.
27. Sri Asi Neeladrirao Reddi.
28. Sri K. Ramaiah.
29. Sri Raja Sagi Suryanarayana Raju.
30. Sri Y. V. Krishna Rao.

25th March 1954]

31. Sri M. Rajeswara Rao.
32. Sri T. Mallayya.
33. Sri P. Venkataswami Reddi.
34. Sri G. Nagabhushanam.
35. Sri P. Satyanarayana Reddi.
36. Sri H. Ramalinga Reddi.
37. Sri P. Sangamnaidu.
38. Sri Raja V. V. Krishnam Raja Bahadur.
39. Srimathi Thamma Kotamma Reddi.
40. Sri B. Ramakrishna Reddi.
41. Sri K. Ramamurthy.
42. Sri D. Basivi Reddi.
43. Sri D. Dasaratharamaiah.
44. Sri K. Chenchurama Naidu.
45. Sri P. Gopalakrishna Reddi.
46. Sri D. Narayana Raju.
47. Sri K. Shanmugam.
48. Sri K. Suryanarayana.
49. Sri T. C. Atchannaidu.
50. Sri H. Satyanarayana Dora.
51. Sri D. Ramabrahmam.
52. Sri K. Adikesavalu Naidu.
53. Sri R. B. V. Sudarsana Varma.
54. Sri M. Doraikannu.
55. Sri P. Gunnayya.
56. Sri P. Venkatasubbayya.
57. Sri Thota Ramaswamy.
58. Sri G. Sivasankara Reddi.
59. Sri S. Narayanappa.
60. Sri K. Santhappa.
61. Sri Ch. Indrayya.
62. Sri K. Venkatanarayana Dora.
63. Sri K. Srinivasulu.
64. Sri K. Ramiah Chowdary.
65. Sri P. Chinnamma Reddy.
66. Sri M. Subba Reddy.

Ayes 60. Noes 66.

The motion was lost.

MR. SPEAKER:—The question is:—

"That the Government be granted a sum not exceeding Rs. 56,21,000 *under Demand XXII—Harijan Uplift."*

[25th March 1954

The motion was carried and the grant was made.

MR. SPEAKER:— The House will now adjourn for lunch and meet again at 3-30 p.m.

The House then adjourned.

(After lunch—3-30 p.m.)

DEMANDS FOR GRANTS FOR FURTHER EXPENDITURE IN THE YEAR 1953-54 (SIX MONTHS).

A.—EXPENDITURE ON REVENUE ACCOUNT.

DEMAND VI—MOTOR VEHICLES ACTS.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 6,000 *under Demand VI—Motor Vehicles Acts."*

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 6,000 under Demand VI—Motor Vehicles Acts."

The motion was carried and the grant was made.

DEMAND VIII—IRRIGATION.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Execellency the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 9,88,700 *under Demand VIII—Irrigation."*

MR. SPEAKER:—"The motion moved is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 9,88,700 under Demand VIII—Irrigation."

* SRI VAVILALA GOPALAKRISHNAIAH:—" Sir I move: "that the further allotment of Rs 9,88,700–under Demand VIII–Irrigation, be reduced by Rs. 100" అధ్యక్షా! దీని మీద 100 రూపాయలకు తగ్గించాలనే కోత తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను. ధానికి కారణం నేను చెప్పవలసిన అవసర్ధంలేదు. ఇది ఇరిగేషనుకు

25th March 1954]

[SRI VAVILALA GOPALAKRISHNAIAH.

సంబంధించినదని నేను దానిమీద కోత తీర్మానాన్ని తీసుకొనివచ్చాను. పంచవర్ష ప్రణాళికలో చేర్చబడే స్కీములు ఈ సంవత్సరం దాటితే చేర్చ బడవు. నందికొండ స్కీమును వెంటనే చేర్చవలెను. ఇప్పుడు దీనిలో చేర్చకపోతే ఇంకా ఆలస్యం అవుతుందనే అనుమానంవుంది. వారు కొత్త బడ్జెట్ తయారుచేసుకునే లోపుగానే మన స్కీమును పంపించవలసిఉంది. దాని విషయంలో మనం ఏకగ్రీవ అభిప్రాయానికి రావలసిన అవసరంఉంది. దీనిమీద ఇంజనీర్సు రిపోర్టుకూడా ఉంది. ఈ సమయం దాటిపోతే కొత్త సంవత్సరంలో అడగవలసిఉంటుంది."

THE HON. SRI T. VISWANATHAM:—"ఇది సప్లిమెంటరీ డిమాండు. ఈ విషయం గోపాలకృష్ణయ్యగారికికూడా తెలుసు. ఇర్రిగేషన్ స్కీములన్నీ తయారుగావున్నాయి. Government of India కు పంపించ డానికి సిద్ధంగాఉన్నాం. మొదట నవంబరులో చేసుకున్న బడ్జెటుకంటె కొంచెంఖర్చు హెచ్చుఅయింది. మిగిలిన 9 లక్షల, 88 వేల 7 వందలకు అడు గుతున్నాం. అందుచేత శ్రీ గోపాలకృష్ణయ్యగార్ని cut motion withdraw చేసుకొని దీన్ని pass చేయమని కోరుతున్నాను."

MR. SPEAKER:— Cut motion withdraw చేసుకొన్నట్లేనా ?

SRI VAVILALA GOPALAKRISHNAIAH:—"యేదో ఒకవిధంగా కానివ్వండి" (నవ్వు)

MR. SPEAKER:—"The question is:—

"That the further allotment of Rs. 9,88,700 under Demand VIII—Irrigation be reduced by Rs. 100."

The motion was lost.

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 9,88,700 under Demand VIII—Irrigation."

The motion was carried and the grant was made.

DEMAND IX—HEADS OF STATES, MINISTERS AND HEADQUARTERS STAFF.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 2,58,100 under Demand IX—Heads of States, Ministers and Headquarters staff."

MR. SPEAKER:—"The motion moved is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 2,58,100 under Demand IX—Heads of States, Ministers and Headquarters staff."

SRI K. KRISHNA RAO:—I move, Sir, "to reduce the further allotment of Rs. 2,58,100 under demand IX Heads of States, Ministers and Headquarters staff by Rs. 100."

SRI C. V. K. RAO:—"నేను ఈ cut motion ను second చేస్తున్నాను.

" ఈ పద్దు క్రింద అదనంగా దాదాపు 3 లక్షల రూపాయలు ఖర్చు పెట్టాలని కోరుతున్నారు. దీనికి చెప్పేటటువంటి కారణం లోకల్ అడ్మినిస్ట్రేషను, మఫిసల్ చార్జెస్ క్రింద అని చెపుతున్నారు. కాని దీనిని మొదటి ఆరు నెలలకు ప్రవేశపెట్టిన 62 వేల రూపాయిల పద్దు క్రింద తెలియచేశారు. ఎప్పుడైతే 3 నెలలకు ఖర్చు నిర్ణయించారో మిగిలిన 3 నెలలకు కూడా నిర్ణయించవలసి ఉంది. తరువాత మిగిలిన 3 నెలలకు కోరినట్లైతే 26 వేల రూపాయలు మాత్రమే అయి ఉండేది. అట్లాకాకుండా 2½ లక్షల రూపాయలు కావాలని కోరుతున్నారు. ఇది ఒక పెద్ద అవకతవక అని, ప్రభుత్వపు డబ్బు ఖర్చు పెట్టే విధంలో ఇది పెద్ద అవకతవకను తెలియచేస్తోందని నేను విమర్శిస్తున్నాను. దాదాపు 50 వేల రూపాయలు Inspector of Local Boards క్రింద ఖర్చు అవుతోందని దీనివల్ల తెలుస్తున్నది. అదేకాక 6 నెలల బడ్జెటు తీసుకున్నప్పుడు 3 నెలలకని తెలియచేయడం జరిగింది. మొత్తం 9 కోట్ల రూపాయలు అదనంగా కోరడం అయిందన్న మాట. దాదాపు కోటి రూపాయలు loans and advances క్రింద తీసివేస్తే మిగతా సొమ్మును ఖర్చు పెట్టడానికి పూను కుంటోంది. అంటే ఇది అంతా ఖర్చు పెట్టి ఇప్పుడు ఈ అసెంబ్లీదగ్గరకు వచ్చింది. ఇది పూర్తిగా అవకతవకలతో కూడుకొన్నది. చాలా తెలిసినటువంటి ఆర్థిక మంత్రిగారు ఉన్నారు. దీన్ని Public Accounts Committe ముందు పెట్టాలని కోరుతూ ఇంతటితో ముగిస్తున్నాను. "

SRI K. KRISHNA RAO:—" అధ్యక్షా, ఈ extra establishment కు అదనపు ఖర్చు కావాలన్నారు. అసలు సంగతి ఏమిటో తెలియదు. బడ్జెట్ లో ఖర్చు చూపించినప్పుడు Secretariat లో Secretaries ఎంత మందో, Assistant Secretaries ఎంతమందో, Gazetted Officers ఎంత మందో, ఎవరెవరి గ్రేడు ఎంతెంతో, వాళ్లకిచ్చే జీతాలెంతెంతో యివన్నీ యివ్వాలి. ఈ వేళ బడ్జెట్ మేము ఒప్పుకుంటున్నామంటే మాకీ సంగతులన్నీ మీరు తెలియపర్చాలి. ఈ details అన్నీ మాకు తెలియాలి. ఎంతమంది ఉద్యోగులు, వారి వారి, scales of pay మొదలగు వివరాలు, యింతకు ముందు యిచ్చేవారు కాని ఈ సంవత్సరం మాకు యివ్వలేదు.

[25th March 1954 [SRI K. KRISHNA RAO]

Chief Secretary కి ఎంత జీతమో సూపరింటెండెంట్లకు ఇచ్చే జీత మెంతో యితర Secretariats ను గూర్చి వివరాలు మాకు చెప్పాలి. హోమ్ డిపార్టుమెంటులో ఎక్కువ జీతాలు, ఇంకొక డిపార్టుమెంటులో తక్కువ జీతాలు మీరు యివ్వవచ్చు. మీ యిష్టంవచ్చిన డిపార్టుమెంటులో ఎక్కువమంది ఉద్యోగస్థులను పెట్టుకోవచ్చు, కాని యీ వివరాలన్నీ మాకు తెలపాలి. నవాబుల పరిపాలన మాదిరిగా మీరు చేసినదానికల్లా మేము తల వూపే పరిస్థితి వుండకూడదు. మీరు ఈ సంజాయిషీ అంతా Appendix లో ఇచ్చివుండవలసింది. ఆరు నెలల బడ్జెటులో మీరు ఈ వివరాలు యివ్వలేదు. పోనీ అప్పుడు time లేదు, అవకాశంలేదని అన్నారు. ఇప్పుడెందు కివ్వలేదు? మీరావిధంగా చేసుకుపోతూవుండి మేము అడగకుండా వుంటే ఇదొక సాంప్ర దాయము అవుతుంది, దీనిని precedent గా తీసుకుని ఇకముందుకూడా యివ్వకపోవడం జరుగుతుంది. మీరు కొంత మొత్తాన్ని అడిగి తీసు కున్నారు. కాని ఇప్పుడది సరిపోలేదు. కొంతమంది అసిస్టెంటు సెక్రటరీలు ఇన్‌స్పెక్టర్లు కావాలి—అందుకుగాను 10 లక్షలు కావాలంటే వూరికే తల వూపితే మా బాధ్యత ఏమిటి ? ఇది ప్రజల సొమ్ము. పన్నులద్వారా వసూలు చేస్తున్నాము. రేపు మళ్లీ పన్నులు వేస్తామంటున్నారు. ఏ పద్దు క్రింద ఎంత ఖర్చు పెడుతున్నారో చెప్పకుండా అదనంగా పన్నులు వేస్తామంటే మేము ఒప్పుకోము—మేము అడిగిన స్టేటుమెంట్లు యివ్వకపోతే మీ బాధ్యత మీరు నిర్వహించడంలేదని చెపుతూ ఈ cut motion ను తీసుకొచ్చాను. '

THE HON. SRI T. VISWANATHAM.—" కృష్ణా రావుగారు చెప్పిన దానిని serious గా తీసుకుంటే చాలా ఎక్కువగా చెప్పవలసి వస్తుంది ? "

A HON. MEMBER:—" సి. వి. కె. రావుగారు చెప్పిన దాని మాటేమిటి ?"

THE HON. SRI T. VISWANATHAM:—" కృష్ణా గోదావరు లిద్దరు చెప్పినవికూడా అంతే. 1954–55 వ బడ్జెట్ ఒక్కసారి చూడండి. Inspector of Local Boards and Muncipalities పద్దుక్రింద ఖర్చు 8 లక్షలు వుంది. Revised estimate లో 2 లక్షల 50 వేలు అడుగు తున్నామంటే 6 నెలలకు క్రిందటి నవంబరులో ప్యాసుచేసిన డబ్బుగాక మిగిలిన దానికే అడుగుతున్నాము. ఇందులో మే మేమైనా 40 వేలనుంచి 1 కోటి రూపాయలకు పెంచమన్నామా ? ఇందులో, మన కృష్ణా రావుగారు చెప్పినట్లు, మీ కళ్లుమూసి చేసేది ఏమీ లేదు. నేను ఇక్కడికి వచ్చాక పూర్వకాలం మోస్తరుగా స్టేటుమెంటు తయారుచేసి అందులో ఎంతమంది ఉద్యోగస్థులు ఏ యే డిపార్టుమెంటులో వున్నారో, శాంక్షనుచేసిన strength ఎంతో ఇటువంటి వివరాలన్నీ తయారుచేసి మీకు సప్లయి చేద్దా మనుకున్నాను. కాని మనకు ప్రింటింగ్ ప్రెస్ పెద్దది ఇక్కడికి

[SRI T. VISWANATHAM] [25th March 1954

రాలేదు. అందువల్ల మనకు ముఖ్యంగా కావలసిన కాగితాలు ప్రింటింగు చేయించుకోడానికి కష్టంగావుంది. మనకే కాదు. పెద్ద ప్రింటింగ్ ప్రెస్ వుండి, అన్ని హంగులువున్న చెన్నరాష్ట్ర ప్రభుత్వం వారికే ఇటువంటి స్టేటుమెంటు యివ్వడం కష్టంగా వుంది. ఎంతమంది రాష్ట్రంలో కానిస్టేబుల్సు, ఇన్‌స్పెక్టర్లు, హెల్తాఫీసర్లు వగైరా ఆఫీసర్లున్నారో ఎంతెంత జీతం తీసుకుంటున్నారో వాటి వివరాలు సప్లయి చెయ్యడం చెన్న రాష్ట్ర ప్రభుత్వంవారికే కష్టమయిపోతే మనం అవన్నీ ఎక్కడ చేయించగలం. అసలు మన బడ్జెటు అచ్చుకూడా అక్కడే అయింది. వాళ్లకు నిర్ణీతమైన staff వుంది. మనకు అదికూడాలేదు. కాని గెజెటులో ఎంతమంది ఉద్యోగస్తులు ఆంధ్ర రాష్ట్రానికి వచ్చారో, ఎవరెవరు ప్రమోషన్లమీద వచ్చారో ఒక డిపార్టుమెంటు తర్వాత ఒక డిపార్టుమెంటుకు పేర్లతో సహా అచ్చు వేస్తున్నారు. ప్రింటింగ్‌ప్రెస్ పూర్తిగా ఇక్కడికి వచ్చేవరకుకూడా అచ్చువేసుకోడానికి వీలు లేదు. ఆ కారణం చేతనే 1951 వ సంగపు actuals కూడా అచ్చు వెయ్యడానికి వీలులేకపోయింది. Partition అయిన సంవత్సరం అవడం చేత అసలే వీలులేకపోయింది. దీంట్లో ద్రోహంగాని, మభ్యపెట్టడంగాని ఏమీ లేదు. నేను మాటకు మాట అనదల్చలేదు. Establishment యొక్క లిస్టు మీకు కావలిస్తే department after department మీ కందరికి గెజెటు రిఫరెన్సులు యిస్తాను. ప్రత్యేకంగా ఎవరిజీతం ఎంతోకూడా కొంత వరకు చెప్పగలను. మనకు 3 వేల రూపాయలకంటె ఎక్కువ తీసుకునే ఉద్యోగి లేడు. బాగా తక్కువ జీతాలే? ఏమిచేస్తారుపాపం. వాళ్ళ అదృష్టం. చెన్నపట్నం ప్రభుత్వంవారు 1952-53 వ బడ్జెటులో చివర Appendix యిచ్చారు. మీకుకూడా ఒక్కొక్క డిపార్టుమెంటులో ఎంతమంది పెద్ద ఉద్యోగస్తులు, ఎంతమంది చిన్న ఉద్యోగస్తులున్నారో వాళ్ల జీతాలెంతెంతో ఈ వివరాలన్నీ తరువాత సప్లయిచేస్తాము. సంవత్సరం పైచిలుకుకు 8 లక్ష లయినప్పుడు 6 నెలలకు 2 లక్షలు మాత్రమే అడుగుతున్నాము."

SRI C. V. K. RAO:—"ఒక clarification అడుగుతున్నాను. Board of Revenue అంతటికీ కలిపి 6 నెలలకు 1 కోటి 25 లక్షలైతే Inspector of Municipal Councils and Local Boards establishment కు మాత్రము దాదాపు 3 లక్షలు ఎందుకు కావలసి వచ్చిందో చెప్తారా ?"

THE HON. SRI T. VISWANATHAM:—"Exact గా comparison చూడాలి. Inspector of Local Boards and Municipal Councils కు Headquarters లోనేగాక muffasil లో ఖర్చులుకూడా ఈ పద్దులో కలిసివుంటాయి. మీకు వివరాలు కావలిస్తే యిస్తాను."

MR. SPEAKER:—"The question is:—

That the further allotment of Rs. 2,58,100 under Demand IX be reduced by Rs. 100."

25th March 1954]

The motion was lost.

MR. SPEAKER :—"The question is :—

That the Government be granted a further sum not exceeding Rs. 2,58,100 under Demand IX—Heads of States, Ministers and Headquarters staff."

The motion was carried and the grant was made.

DEMAND X—STATE LEGISLATURE.

THE HON SRI T. VISWANATHAM :—"On the recommendation of His Excellency the Governor, I move :—

That the Government be granted a further sum not exceeding Rs. 1,79,400 under Demand X—State Legislature."

MR. SPEAKER :—"The motion moved is :—

"That the Government be granted a further sum not exceeding Rs. 1,79,400 under Demand X—State Legislature."

* SRI VAVILALA GOPALAKRISHAIAH:—" Sir, I move, that the further allotment of Rs. 1,79,400 under Demand X – State Legislature, be reduced by Rs. 100 " అధ్యక్షా! నేను దీనికి 100 రూపాయలు తగ్గించాలని కోత తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను. ఆంధ్రరాష్ట్రం యేర్పడి యిప్పటికి 6 నెలలు అయినది. ఆంధ్ర రాష్ట్రం యేర్పడినతరువాత ఆలస్యంగా ఈ శాసనసభ సమావేశమైంది. కాని యేర్పాట్లేమీ సరిగాలేవు. శాసన సభలో answer లు యిచ్చేటందుకుగాను ప్రశ్నలను శాసన సభ్యులము అందరం చాలా ప్రశ్నలు పంపించాం. మొదట శాసనసభా సమావేశంలోమాత్రం ఈ ప్రశ్నలనుగురించి మేము అడగనేలేదు. ఎందుకంటె అదే ప్రథమ సమావేశం. ప్రశ్నలు రావటం అవేమో సెక్రటేరియట్‌కి వెళ్ళడం అప్పటికి సాధ్యమవ్వదు కనుక అడగలేదు. మేము పంపిన ప్రశ్నలకు, సమాధానాలు సరిగా రావడంలేదు. తేలికైన మామూలు ప్రశ్నలకు మాత్రం జవాబులు త్వరగావస్తున్నాయి. చాలా ముఖ్యమైన పెద్ద ప్రశ్నలకు, అంటే కొంచెం information ముఖ్యమైనది యివ్వవలసివుంటే, అవి ఇంతవరకూ రాలేదు. చాలా ముఖ్యమైన information రావలసినవి, ఎంతో ముఖ్యమైన సమస్యలకు సంబంధించినవి అయితే అవన్నీ pending లో అలా ఉంచబడుతున్నాయి. దీనికంతకు ఎక్కడో పొరపాటు జరుగుతోంది. ఈ విషయమై Legislature Secretariat లో అడిగితే, 'మాకు వచ్చిన ప్రశ్నలన్నిటిని గవర్నమెంటు Departments కు జవాబులకోసం పంపుతున్నాము, జవాబులు వచ్చిన వాటినన్నింటిని వరసగా పెడుతున్నాము, అన్నారు'. అలాగయితే గవర్నమెంటు సెక్రటేరియటులోనే ఈ ఆలస్యం

SRI V. GOPALAKRISHNAIAH] [25th March 1954

ఒప్పుకుంటున్న మాట. నేను ఈ విషయమై Legislature Secretariat లో అడగడానికి వీలుంటుందిగాని, గవర్నమెంటు సెక్రటేరియటులో నేను అడగడానికి వీలుండదు. Government Secretariat నుంచి ప్రశ్నలకు జవాబులు మామూలువాటికి వస్తున్నాయి. కాని తీవ్రమైన, నిజం తెలవలసిన, సమస్యలనుగురించి బాగా లోపలకు చొచ్చుకుపోయే సమస్యనుగురించి సరియైన జవాబు రాక చిన్న జవాబు ఒకటి జనరల్‌గా ఉండేలాగ వస్తుంది. మొత్తంమీద ప్రశ్నలకు జవాబులు సరిగా రావడంలేదు. ప్రశ్నలకు సరైన జవాబులు రాకపోతే ఇంక short notice questions పంపడం ఎందుకు? ప్రశ్నలుపంపి ఏం ప్రయోజనం ఏమిటి? ఈ ఆలస్యంఅంతా గవర్నమెంటు సెక్రటేరియటులోనే జరుగుతోంది. ఎందుకు జరుగుతోంది అంటే రాష్ట్రం క్రొత్తగా యేర్పడినది, ఇంకా records సర్దుకోలేదు, అని అంటున్నారు. ప్రశ్నలకు సరైన information రావటంలేదు. అన్ని ప్రశ్నలకు పూర్తిగా జవాబులు యివ్వడానికి, వాటిని పెండింగ్‌లో ఉంచకుండా త్వరలో జవాబులు యివ్వడానికి వెంటనే తగుచర్యలు తీసుకోవాలి. ఈ విషయంగురించి నేను 6 నెలల బడ్జెటు సమావేశంలో చెప్పలేదు. ఎందువల్లనంటే అప్పటికి ఒక సమావేశం మాత్రమే అయింది. ఈ సమావేశానికికూడా ముఖ్యమైన ప్రశ్నలకు జవాబులు ఏమీరాలేదు. అందువల్ల యిపుడు చెప్పవలసివచ్చింది. అందువల్ల ముఖ్యమైన ప్రశ్నలకు సరైన సమాధానములు వెంటనే వచ్చేటట్లు చూడాలని చెప్తున్నాను."

The motion was duly seconded.

THE HON. SRI T. VISWANATHAM:— "అధ్యక్షా! ఈ Supplementary Demands క్రింద Legislatur Secretariat లోని Library కి పుస్తకాలు కొనడానికి, steel racks కొనడానికి, మీరు మాట్లాడేవి మాకు మేముమాట్లాడేవి మీకు వినిపించడానికిగాను installation of mikes కు ఆఫీసులోని, furniture కు, వాటి repairs కు, తరువాత ఎలెక్షన్స్‌కు, ఈ ఎలెక్షన్లలో minor items కొరకు మనం కొంత ఖర్చు పెడతాము. వీటికి Central Government వారు యివ్వనే యిస్తున్నారు. ఇవి Supplementary Demands లోనివి. వావిలాల గోపాలక్రిష్ణయ్యగారు, ప్రశ్నోత్తర సమస్యలమీద ఉపన్యాసంచేశారు. నేను దీనిపై ప్రత్యుత్తర మహోపన్యాసం చేయక్కరలేదనుకుంటాను. ఈ విషయంలో నేను చెప్పడానికి మిగిలిందేమీ లేదు. ప్రశ్నోత్తరముల విషయమై మీరు చెప్పింది, మిగతా మంత్రులంతా కూడా వింటున్నారు. ప్రశ్నలకు జవాబులు సరిగా త్వరలోవచ్చునట్లు వారు చేస్తారని నేను అనుకుంటున్నాను. దీనిని మంత్రులు గమనించారని అనుకుంటున్నాను."

SRI VAVILALA GOPALAKRISHNAIAH:— "మంత్రులు కనుక దీనిని గమనించినట్లైతే నేను నా cut motion ను withdraw చేసుకుంటున్నాను."

25th March 1954]

MR. SPEAKER :—"The question is :—

That the further allotment of Rs. 1,79,400 under Demand X—State Legislature be reduced by Rs. 100."

The motion was lost.

MR. SPEAKER :—"The question is :—

That the Government be granted a further sum not exceeding Rs. 1,79,400 under Demand X—State Legislature."

The motion was carried and the grant made.

DEMAND XII—ADMINISTRATION OF JUSTICE.

THE HON. SRI T. VISWANATHAM :—"On the recommendation of His Excellency the Governor, I move :—

That the Government be granted a further sum not exceeding Rs. 1,19,700 *under Demand XII—Administration of Justice.*"

MR. SPEAKER :—"The question is :—

"*That the Government be granted a further sum not exceeding Rs.* 1,19,700 *under Demand XII—Aministration of Justice.*"

The motion was carried and the grant was made.

DEMAND XIV—POLICE.

THE HON. SRI T. VISWANATHAM :—"On the recommendation of His Excellency the Governor, I move :—

That the Government be granted a further sum not exceeding Rs. 100 *under Demand XIV—Police.*"

MR. SPEAKER :—"The motion moved is :—

That the Government be granted a further sum not exceeding Rs. 100 under Demand XIV—Police."

SRI C. PULLA REDDI :—(Point of Information) " ఇప్పుడు కర్నూలులో Police Department క్రింద ఈ మధ్య కొంచెం ఖర్చు పెరిగింది. ఇక్కడ ఒక Urban District కొత్తగా ఏర్పాటు చేశామని చెప్పారు. దానికిగాను 80 లక్షల రూపాయలు ఖర్చు చేయబడ్డాయన్నారు కొత్త Urban District యేర్పాటుచేస్తే ఉద్యోగస్థులను కర్నూలుకు మార్చటమే కదా, అలాంటప్పుడు 80 లక్షల రూపాయలు ఎలా ఖర్చయిందో మాకు బోధపడడంలేదు. కొంచెం బోధపరచాలని కోరుతున్నాను. "

[25th March 1954

THE HON. SRI N. SANJEEVA REDDI :— " ఇక్కడ కర్నూలు లో City కి గాను 3 క్రొత్త స్టేషన్లు పెట్టారు. కొత్త Police Urban District ఒకటి ఏర్పాటు చేశారు. అందువల్ల ఇంకా ఒకరిద్దరిని లేక 3 గురు D. S. P. లను వేసుకోవలసి వచ్చింది. దానికిగాను కొంతమందికి promotion యివ్వవలసి వచ్చింది. కొంతమంది Constables ను క్రొత్తగా recruit చేయవలసి వచ్చింది. కనీసం 3 స్టేషన్లకు కలిపి 100 మంది Constables ను వేయడం జరిగింది. వారికి జీతాలకోసం కొంతడబ్బు ఖర్చువుతుంది. కొంతమంది కొత్త Constables కు Traffic training యివ్వవలసి ఉంది దానికి కొంత ఖర్చువుతుంది. D.S.P. లకు జీతాలు యింకను ఈ విధంగా ఆ ఖర్చు అవుతుంది. "

SRI K. KRISHNA RAO :—" అధ్యక్షా! ఈ Constables ను చాలా మందిని ఇతర డిస్ట్రిక్టునుంచికూడా ఎందుకు తీసుకువచ్చారు ? ఈ కర్నూలు జిల్లాలోని పోలీసులు ఎందుకు పనికిరాలేదు ? వాళ్లు మళ్లీ వెనకకు వెళ్తామంటే, పంపుతారా ? ఈ విషయం తెలియజేస్తారా ? "

THE HON. SRI N. SANJEEVA REDDI :—" Police Constables ను ఇచ్చటికి కొన్ని ఇతర జిల్లాలనుండి తీసుకురావడం జరిగింది. ఎందువల్లనంటే, ఇతర జిల్లాలలోని headquarters లోని Police Constables కు కొంచెం Traffic Service తెలిసి ఉంటుంది. వాళ్లను 6 నెలలో ఒక సంవత్సరమో తాత్కాలికంగా ఉంచడానికి మాత్రమే తీసుకొచ్చాము. ఈ కర్నూలులో Traffic Service కని చెప్పి కొంతమంది temporary చేయడం కాని వారి emoluments తగ్గించడంకాదు కొత్తవాళ్లకు training యిస్తూన్నాము. వారికి training అయిన తరువాత వీరిని వెనుకకు పంపివేస్తాము. వారిని వెనుకకు పంపమని కొంత కాలమైన తరువాత అడిగితే పంపివేస్తాము. ఈలోగా పంపడానికి వీలుండదు. వారికి training అయిపోయిన తరువాత వారిని వెనుకకు తప్పకుండా పంపివేస్తాము. Boundary districts అంటే కడప, అనంతపురం, చిత్తూరు, జిల్లాలనుంచి, ఒక్కొక్క district నుంచి సుమారు, 30 40 మందిని తీసుకురావలసి వచ్చింది. ఎందువల్లనంటే యితర జిల్లాలలోని headquarters లో ఉన్నవాళ్లైతే కొంచెం Traffic Rules తెలుసును కనుక వారిని తీసుకురావలసివచ్చింది. ఈ కొత్తవాళ్లకు training అయిపోతే వారిని సాధ్యమైనంత త్వరలో పంపివేయడానికి ప్రయత్నం చేస్తాము. ఇలాగ వాళ్లని temporary గా తీసుకు వచ్చినందుకుగాను వారికి additionalగా కొంత డబ్బు నెలకు యింత అని చెప్పి యివ్వాలని ఆలోచిస్తున్నాము. 6 నెలలలో వీరిని మరల వెనుకకు పంపడానికి వీలవుతుంది. వీరిని సాధ్యమైనంత త్వరలో వెనుకకు పంపడానికి ప్రయత్నిస్తాము."

SRI V. SRIKRISHNA :—"అక్కడ తగ్గినంత కదా ఇక్కడ పెరిగింది. అటువంటప్పుడు extra expenditure ఎందుకు అయినది ?"

25th March 1954]

The Hon. Sri N. SANJEEVA REDDI :— "స్టేషన్లు అన్నీ హెచ్చుఅయినాయి. Additional staff వచ్చింది."

Sri K. KRISHNA RAO:— I move "that the further allotment of Rs. 100 under Demand XIV—Police be reduced by Rs. 100-" "సంజీవరెడ్డిగారు చెప్పింది నాకు కొంచెం అర్థం అయింది. చిన్న చిన్న ఆఫీసర్లు అయినప్పుడు దగ్గరవాళ్లను transfer చేస్తే బాగుంటుంది. అనంతపురం దగ్గర వాళ్ళయితే నయం; ఎక్కడో distance లో వున్నవాళ్ళను తెచ్చే దానికన్న గెజెటెడ్ ఆఫీసర్లు అయితే పరవాలేదు. కాని చిన్న వుద్యోగులను, చాలా దూరాలనుండి తెచ్చి పరాయి ప్రాంతాల్లో వుంచుమంటె వారిని యిబ్బందులకు లోనుగావించడమే. అందువల్ల cut motion యిచ్చాను. నెల్లూరు జిల్లాలో వుండె District Police Office గుమాస్తాలు విషయంలో కొన్ని విషయాలు జరిగాయని తెలుస్తుంది. వారిలో కొందరు Public Service Commission pass పూర్తి అయిన వాళ్లను probation పూర్తి అయిన వాళ్ళను, D. P. O. లలో పనిచేస్తూవుంటే వాళ్ళను యిక్కడికి transfer చేసి, వారిని temporary గుమాస్తాలుగా నియమించినట్లు తెలుస్తూంది. ఒకసారి Public Service Commission చే select చేయబడి, probation complete అయిన వారిని sudden గా temporary గుమాస్తాలుగా తక్కువ జీతంతో, గ్రేడ్లు లేకుండా వుండే 9 (a) (1) గుమాస్తాలుగా ఎట్లా తీసుకు వచ్చారో తెలియకుండా వున్నది. సాధారణంగా ఒక మనిషి probation complete చేస్తే శిలాశాసనం మాదిరి వారిని సామాన్యంగా మార్పు జరగదు. కాని యీ విధంగా permanent వారిని, temporary clerks గా మార్చి వీళ్ళను తిరిగి lowest grades లోకి ఎట్లా తీసుకు వస్తున్నారో తెలియడం లేదు. అటువంటిది జరుగకుండా చూడాలని నేను cut motion యిచ్చాను."

The motion was duly seconded

The Hon. Sri N. SANJEEVA REDDI:—" దగ్గర వాళ్లనే వేయాలి అన్నారు. ఈ జిల్లాలోని వాళ్లనే వేయడానికి అభ్యంతరం ఏమిలేదనుకుంటాను. మార్కాపురం, ఆదోని ఈ జిల్లాలోనివే. మార్కాపురం నుంచి ఆదోని మార్చే బదులు అనంతవురంనుంచి మారిస్తేనే దగ్గరగా వుంటుంది. ఏమైనా యిది Temporary యే. Town Stations లో అనుభవం వున్న వాళ్ళు అయితే కొంచెం advantageous గా వుంటుంది. అందుచేతనే 30 మందికి మించకుండాs urrounding districts నుంచి తెచ్చాము. వీళ్ళను కూడాకోరితే, trained వాళ్ళు వచ్చిన తరువాత, వాళ్ళచోట్లకు వాళ్లను పంపి వేస్తాము. Promotions గురించి ఆయన చెప్పినదానికి off hand గా నేను ఏమిచెప్పలేను. Lower grades లోకి ఎట్లా వేస్తారనేది నాకు తెలియకుండా వున్నది. కృష్ణరావుగారు నా నోటీసుకు తీసుకువస్తే విచారిస్తాను."

[25th March 1954

THE HON. SRI T. VISWANATHAM:—"Cut motion ను withdraw చెసుకొవాలి అని ప్రార్థిస్తున్నాను."

MR. SPEAKER:—"The question is:—

"*That the further allotment of Rs. 100 under Demand XIV—Police be reduced by Rs. 100.*"

The motion was lost.

MR. SPEAKER:—"The question is:—

That the Government be granted a further sum not exceeding Rs. 100 under Demand XIV—Police."

The motion was carried and the grant was made.

DEMAND XV—EDUCATION.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

That the Government be granted a further sum not exceeding Rs. 7,69,200 under Demand XV—Education."

"ఇందులోకూడా ఇదివరకువున్న services అదనంగా అప్పుడు calculation సరిగ్గా తెకపోడంవల్ల ఎక్కువైనది. ఇందులో ఏమీ కొత్తలేదని చెబుతున్నాను. అంతా explanations లో వ్రాసేవున్నాము. అయితే ఒక Item మాత్రం కొత్తది వున్నది. ఢిల్లీలో Andhra Association వారు ప్రత్యేకంగా ఆంధ్రుల కొసం ఒక స్కూలు అక్కడ కడుతున్నారు. కాబట్టి ఒక లక్ష రూపాయిలు దానికి grant ఇచ్చాము. మిగతావి అన్నీ పాతవే.

MR. SPEAKER.—"The motion moved is:—"That the Government be granted a further sum not exceeding Rs. 7,69,200 under Demand XV—Education."

SRI C. V. K. RAO:—"ఢిల్లీలో ఆంధ్రులకువుండే పాఠశాల గురించి లక్ష రూపాయలు ఖర్చు పెడుతున్నాం అన్నారు. ఇది Extra Jurisdiction అవుతుందని అంటున్నాను. రెండవది, కేంద్ర ప్రభుత్వం వున్నచోట ఆంధ్రులను నిర్లక్ష్యం చేశారా అనిపిస్తుంది. ఈ స్కూలు ఉద్యోగులకు, వారి బిడ్డలకు అయివుంటుంది. వారికి Central Government ఖర్చు పెట్టవలసి వుండగా మనం grant యివ్వడం సబబేనా అంటున్నాను. మంత్రులు తమ influence ఉపయోగించి యితరుల దగ్గరనుంచి చందాలు వసూలుచేసి అక్కడ ఆంధ్రులకు అందచేయవచ్చును. ఈ పద్ధతి సబబైనదేమో మంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా కోరుచున్నాను.

25th March 1954]

THE HON. SRI N. SANJEEVA REDDI:—" నేను, ముఖ్య మంత్రిగారు ఢిల్లీకి పోయినప్పుడు జరిగింది. ఢిల్లీలో ఆంధ్రుల పిల్లలకు చదువు చెప్పించుటకు తెలుగు స్కూళ్లు లేదు. ఉన్నవి అన్నీ హిందీ స్కూళ్ళు. Members of Parliament అందరూ కలిసి చందాలు కొంతవరకు వసూలుచేశారు. మంచి చోట స్థలం సంపాదించినారు. పునాదుల వరకు లేచి నిలిచిపోయింది. చందాలు వసూలు చేయడానికి వీలులేదని ముఖ్యమంత్రిగారిని తీసుకువెళ్లి చూపించారు. ఒక లక్ష రూపాయలు ఇప్పించి foundation వేయించారు. కొంతవరకు encourage చేసినట్లు అవుతుందని, building అంతటికి రాకపోయినా, మన sympathy, support వున్నదని చూపించడానికి ఒక లక్ష రూపాయలు మాత్రం, వారు అడుగకపోయినా ముఖ్య మంత్రిగారూ నేనూ ఆలోచించి ఇస్తే బాగుంటుంది అని ఆ విధంగా చేశాము. private influence మీద చందాలు వసూలుచేస్తే బాగుంటుందని అన్నారు. అది పూర్తిగా reverse. ఆ రకంగా చేయడం wrong policy. అలా కాకుండా మీరు అంతా అంగీకరించి మరొక లక్ష యిస్తే బాగుంటుందని అంటారని అనుకున్నాను. మంత్రిగా వున్నప్పుడు ఏది చేసినా మంత్రిగానే అవుతుంది. Non మంత్రిగా కాదు. Person is the same. దీనివల్ల ఢిల్లీలోవుంటె ఆంధ్రులందరు చదువుకొనేందుకు స్కూళ్లను కట్టించే విషయములో encourage చేసినట్లు అవుతుంది. అందరు బలపరుస్తారని ఆశిస్తున్నాను. వీరు చదువుకునేందుకు స్కూలు కట్టుకునె విషయంలో encourage చేసినట్లు అవుతుంది; అందరూ బలపరుస్తారని కోరుతున్నాను.

SRI C. V. K. RAO:—" మంత్రిగారు చెప్పినదాన్నిబట్టి ఒక లక్ష రూపాయలు చాలదు అని తెలుస్తోంది. Central Government వారిని ఎక్కువ Grant యిమ్మని ఎందుకు అడుగకూడదు.

THE HON SRI N. SANJEEVA REDDI:- "అది Association వాళ్లు చెస్తారు; మనం కాదు."

*SRI VAVILALA GOPALAKRISHNAIAH:— " ఇది మంచిదెనని నేను అభిప్రాయపడుతున్నాను. ఇటువంటి associations చాలా చోట్ల వున్నాయి. మద్రాసు గవర్నమెంటులో వుండగా అడిగినప్పుడు మిగతా Associations వారికి యిచ్చారు. కాని ఆంధ్రులకు యివ్వ లేదు. ఆ రోజుల్లో ఆంధ్రుల స్థితి తెలుసు. ఫిజీఐలెండ్స్‌లోను, బర్మాలోను, South Africa లోను ఆంధ్రులు అడిగారు. వీళ్లందరికి పెద్ద మొత్తాలు యివ్వాలి అని నేను అనడంలేదు. ఆంధ్రులకు ఒక రాజ్యం వచ్చింది. కాబట్టి ఆప్యాయత, సోదరత్వం కనబరుస్తూ చిన్న మొత్తాలుగా యిచ్చినా గవర్నమెంటు recognition యిచ్చినట్లు అవుతుంది. అందుచేత ఈ విషయంలో యితర సంఘాలనుకూడా గుర్తులో వుంచుకోవాలి అని కోరుతున్నాను.

[25th March 1954

THE HON. SRI T. PRAKASAM:—"ఢిల్లీలో చాలా కాలంనుంచి ఆంధ్రులు ఎక్కువ మందిగా వుంటూ వచ్చారు. వాళ్ళు యెక్కువ మందిగా వున్నప్పుడు కొంతమంది సహాయముతోటి ఒక కట్టడం యేర్పాటు చేసుకోవాలని చెప్పి ప్రయత్నం చేసుకున్నారు. దుర్గాబాయమ్మ గారు పెండ్లి చేసుకోక పూర్వము ఆమె విరివిగా చందాలు వసూలు చేయడానికి ప్రయత్నం చేసింది. ఆమె చేసిన ప్రయత్నాలువల్ల డబ్బు యేమి వసూలుకాలేదు. అసలు ఢిల్లీలోని ఆంధ్రుల స్థితి ఆలోచించి నట్లయితే దిక్కులేని ప్రజలలాగ కనపడుతూవుండేవారు యిప్పటివరకుకూడా. ఆమెకు వివాహం అయిపోయిన తరువాత చందాల కోసం తిరగడానికి అవ కాశం లేకుండా పోయింది. స్కూలుకు డబ్బు వసూలుకు ఇంత బ్రహ్మాండ మైన ప్రయత్నం దేనికి, తడకలతోటి తాటాకుల పాకలు వేసుకుండర్రా అని చెప్పేవాడిని నేను. అటువంటి వారను నేను యీ రోజున మీతోకూడా యిక్కడ వుండడం తటస్థ పడడంచేత వాళ్ళు ఏదో గ్రాంటు కావాలని అడి గితే మేము ఆ విషయంబాగా ఆలోచించాము. వెనుకా ముందూ అంతా బాగా ఆలోచించి వాళ్ళకు యిస్తే అది మనకోసం మనకు యిచ్చుకున్నట్టుగా భావించుకొని యిస్తున్నాం. మనకుకూడా వాళ్ళతో ఎన్నో పనులు వున్నాయి. ఇందులో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు నందికొండ ప్రాజెక్టుగురించి పట్టుదలగా వున్నారని అందరికీ తెలుసు. ఏ పని కావాలని ఢిల్లీకి పోయినా మనం వాళ్లను అడిగి నప్పుడు మన పని చేస్తారని ఆశకూడా వుండింది. అందుచేత సంజీవ రెడ్డిగారు నన్ను తీసుకువెళ్లి వాళ్ళు కట్టిన సగం బిల్డింగు చూపించారు. ఢిల్లీగురించి నాకు చాలా కాలంనుంచి, అంటే మీలో చాలమంది పుట్టక పూర్వంనుంచి తెలుసు. ఢిల్లిలో నక్కలమోత యిప్పటికికూడావుంది. ఈ రోజుకూడా వినిపిస్తూవుంటాయి. రాత్రిపూట నక్కలు వాయిద్యము చేస్తూవుంటాయి. అక్కడవారు గవర్నమెంటు దగ్గరనుండి స్థలం సంపా దించుకున్నారు. అక్కడ మన ఆంధ్రులకు స్థలం దొరికిందంటే ఆశ్చర్య పోయాను. ఆ స్థలం బాగు చేసుకున్న తరువాత అనేకమంది పోటీకి వచ్చారు. మన కందరకు యిప్పుడు ఆంధ్రదేశానికి అంత పెద్ద కట్టడం వుంటుందికదా, ప్రోత్సాహం యివ్వాలని అనుకున్నాం పాపం! ఆ కట్టడాన్ని సగం కట్టి ఆపివేశారు. కొంతదూరం వచ్చిన తరువాత చూచి అటువంటి సంస్థకు ఎంత డబ్బయినా యివ్వవచ్చునని ఆలోచించి యెక్కువ యివ్వ లేము కాబట్టి ఒక లక్ష రూపాయలు మాత్రం గ్రాంటు యివ్వదలచాము. అటువంటి సంస్థలకు లక్ష రూపాయలు యివ్వడం వల్ల మనకు వచ్చిన నష్టం యేమీలేదు.

"అందులో ఢిల్లీలో అరవ సంస్థలు ఎన్నో వున్నాయి. అక్కడ చిన్నలు పెద్దలు అరవవారు మీటింగులు పెట్టుకుని ఎంతోమంది వారి అరవదేశంలో వున్నమోస్తరుగా వుత్సవాలుచేస్తారు. అందుచేత మనఆంధ్రులు ఆరంభించిన ఆకట్టడానికి ప్రోత్సాహం యివ్వవలసిన విధి మనదికాబట్టి చేశాముకాని వారికి

25th March 1954] [SRI T. PRAKASAM]

ప్రత్యేకంగా చేయమినాము అనుకోకూడదు. ఢిల్లీలో ఆమాత్రం స్థలం దొరుకుతుందని నేను అనుకోలేదు. దొరికిన రవ్వంత స్థలం వృద్ధిలోకి తీసుకువస్తారని కూడా అనుకోలేదు. అయితే కార్యాంతరాలుచేత యిక్కడ పనిచేసుకుంటూ వస్తున్నాం కనుక వారికి సహాయంగా చేయడం మంచిదని అనుకొనినాము. కనుక మీరంతా అంగీకరిస్తారని నా నమ్మకం."

TEMPORARY CHAIRMAN (SRI G. NAGABHUSHANAM).—"The question is:—

That the Government be granted a further sum not exceeding Rs. 7,69,200 under Demand XV—Education."

The motion was carried and the grant was made.

DEMAND XVI—MEDICAL.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 3,90,600 *under Demand XVI—Medical."*

At this stage Mr. Speaker resumed the chair.

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 3,90,600 *under Demand XVI—Medical."*

The motion was carried and the grant was made.

DEMAND XVII—PUBLIC HEALTH.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 7,26,000 *under Demand XVII—Public Health."*

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 7,26,000 *under Demand XVII—Publice Health."*

The motion was carried and the grant was made.

DEMAND XIX—VETERINARY.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 1,93,900 *under Demand XIX—Veterinary."*

[25th March 1954

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 1,93,900 under Demand XIX—Veterinary."

The motion was carried and the grant was made.

DEMAND XXII—HARIJAN UPLIFT.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 11,77,600 under Demand XXII—Harijan Uplift."

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 11,77,600 under Demand XXII—Harijan Uplift."

The motion was carried and the grant was made.

DEMAND XXIV—CIVIL WORKS—WORKS.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 29,19,100 under Demand XXIV—Civil Works."

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 29,19,100 under Demand XXIV—Civil Works."

The motion was carried, and the grant was made.

DEMAND XXVI—CIVIL WORKS—GRANTS-IN-AID.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 32,16,500 under Demand XXVI—Civil Works—Grants-in-aid."

MR. SPEAKER:—"The motion moved is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 32,16,500 under Demand XXVI—Civil Works—Grants-in-aid."

SRI K. KRISHNA RAO:—"I move:—

"That the further allotment of Rs. 32,16,500 under Demand XXVI—Civil Works—Grants-in-aid be reduced by Rs. 100."

25th March 1954]

"ఈ Demand ను చూస్తుంటే 1921 వ సంవత్సరములో పెద నందిపాడు సత్యాగ్రహ ప్రభావము గమనానికి వస్తూంది. అప్పుడు పన్నుల నిరాకరణ ఉద్యమం వచ్చింది. అప్పుడు శిస్తులు వసూలు చేయడానికి ఆ ప్రాంతాలలో రోడ్లు లేని చోట్లకు రోడ్లు వేశారు. అదే విధంగా ఇప్పుడుకూడా జరుగుతూన్నట్లున్నది. చాలా గ్రామాలకు మన రాష్ట్రంలో బాటలేదు, వంకలేదు. అనేకచోట్ల మోకాళ్ళనీళ్లలో దిగి పోవలసి వుంటుంది. కాని యీ రోజు చాలా అవసరమై, బాటవంకలేని గ్రామాలకు కాదు రోడ్లువేసేది, అవసరంగా రోడ్లుకావలసినచోట్లకుకాదు రోడ్లు నిర్మించేది. రైతులు ఎక్కడ తమహక్కులకొరకు, పోరాడుతున్నారో, ఆ గ్రామాలకు అట్టి పోరాటములను అణగద్రొక్కుటకు పోలీసు వాన్లు వెళ్ళడానికి అనువుగా వుండేటందుకు రోడ్లు నిర్మించడము జరుగుతూంది. చైతన్యంచేత పోరాటాలు జరిగేచోట్లకుమాత్రం రోడ్లువేయబడును. అలాగాక ప్రజల అవసరాలను అను సరించి రోడ్లునిర్మాణానికి డబ్బును గ్రాంటు చేయవలెనని నా ఉద్దేశం."

MR. SPEAKER:—"Motion moved:—

"That the further allotment of Rs. 32,16,500 under Demand XXVI—Civil Works—Grants-in-aid be reduced by R. 100."

SRI C. V. K. RAO:—" 15 లక్షల వరకు కొరారు. కాబట్టి అదన ముగా రెండులక్షలకుపైగా కొరారు. ఇపుడు గ్రాంట్సు ఇచ్చారన్న మాట. రోడ్లు వేయుటకు, బ్రిడ్జిలు కట్టుటకు ఇచ్చుట మంచిదే. దరిదాపులేని కాకినాడ మునిసిపాలిటీ గ్రాంటు కొరినపుడు ఇవ్వకుండా చేశారు. కాకినాడలో సగముసగము కట్టిన రోడ్లకు బ్రిడ్జీలకు ఏమైనా కేటాయించితే మంత్రిగారి ఉద్దేశాన్ని నేను హర్షించుతాను. ఆసలుకు మించి రెట్టింపు ఖర్చు పెడుతూ ఉన్నాం."

THE HON. SRI T. VISWANATHAM:—" క్రిష్టారావు గారు చెప్పే పాయింటు ఇప్పుడు చెసిందికాదు. కొన్ని డిస్ట్రిక్టు బోర్డులలో చాలా deficit లు వచ్చాయి. ఈ గవర్నమెంటు వచ్చినతరువాత, మన District Board employees జీతాలు బాకీలు చెల్లించవలసి వచ్చింది. అందు కొసం District Board లకు కొన్ని గ్రాంట్సు యివ్వవలసి వచ్చింది. Famine relief కు అనేక గ్రాంటులు యివ్వవలసి వచ్చింది. గోదావరి floods వల్ల ఏర్పడిన నష్టంవల్ల కొంతఖర్చు అయింది. కాకినాడకు యేమి ఇవ్వలేదని చెపుతూఉన్నారు. కాకినాడంత ముఖ్యాపట్టణాన్ని ఎందుకు వదలిపెట్టామో తెలియకున్నది. దాని అవసరాన్నిబట్టి ఒకవేళ అందులో include కాకపోయేనా, ఇపుడైనా చేస్తారని చెపుతున్నాను,"

SRI T. LAKSHMINARAYANA REDDI;—"Famine contractors కు డబ్బు ఇవ్వబడలేదు. వాండ్లకు దానిని ఇప్పించు తారా?"

[25th March 1954

THE HON. SRI T. VISWANATHAM :— "Famine Works కు sanction ఇంకా అదనముగ రెండులక్షల డెబ్బయి వేలు అయినది. అందుచేతనే appropriation చేయవలసి వచ్చింది. మనకు కష్టముగఉన్నప్పటికి District Board లకు గ్రాంటు ఇవ్వవలసి వచ్చింది."

MR. SPEAKER:—"The question is:—

"That the further allotment of Rs. 32,16,500 under Demand XXVI—Civil Works—Grants-in-aid be reduced by Rs. 100."

The motion was lost.

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 32,16,500 under Demand XXVI—Civil Works—Grants-in-aid."

The motion was carried, and the grant was made.

DEMAND XXVII—ELECTRICITY.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 3,20,800 *under Demand XXVII—Electricity."*

This is a provision for transfer to the depreciation fund.

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 3,20,800 under Demand XXVII—Electricity."

The motion was carried and the grant was made.

DEMAND XXVIII—FAMINE.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 21,31,800 *under Demand XXVIII—Famine."*

25th March 1954]

MR. SPEAKER:— The question is:—

That the Government be granted a further sum not exceeding Rs. 21 1,800 under Demand XXVIII—Famine.

The motion was carried and the grant was made.

DEMAND XXIX—PENSIONS.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"*That the Government be granted a further sum not exceeding Rs. 1 63,000 under Demand XXIX—Pensions.*"

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 1,63,0C0 under Demand XXIX—Pensions."

The motion was carried and the grant was made.

DEMAND XXX—STATIONERY AND PRINTING.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"*That the Government be granted a further sum not exceeding Rs. 3,66,600 under Demand XXX—Stationery and Printing.*"

MR. SPEAKER:—"The motion moved is:—

"That the Government be granted a sum not exceeding Rs. 3,66,600 under Demand XXX—Stationery and Printing."

SRI VAVILALA GOPALAKRISHNAIAH:—"I move:—

"That the further allotment of Rs. 3,66,600 under Demand XXX—Stationery and Printing be reduced by Rs. 100."

" నేను దీనికి నూరురూపాయలు తగ్గించడానికి కోత తీర్మానమును ప్రతిపాదిస్తున్నాను. మద్రాసు స్టేటునుండి మనకు రావలసిన మెషినరీ యేస్థితిలోవుందో నాకు తెలియదు. ఆంధ్ర ప్రావిన్సు యేర్పడినతరువాత గెజెటులు యింకా రాలేదు. ఇది లేక పోవడంవల్ల చాలా యిబ్బంది కలుగుతుంది. అది గవర్నమెంటుకు ముఖ్యము. వాటిని కొనుగొనుటకు కూడా వీలు

[SRI V. GOPALAKRISHNAIAH] [25th March 1954

లేకుండా పోయింది. అనేక అక్టులు అచ్చుకానందున, civil criminal కేసులలో యిబ్బంది కలుగుతుంది. Assembly Proceedings అచ్చు కాలేదు. మెషినరీ యేమియు లేదు. గెజటు పూర్తి కాలేదు. గెజటు ముద్రణలో యెక్కడనె ఎవరికొ యిచ్చారు. ఇది అందరకు తెలిసినదే. గెజటును తెలుగులో అచ్చు వేయవలెనని కోరుతూఉన్నాను.

"కొన్నిచోట్ల గెజిట్ నోటిఫికేషనులు ఇంతవరకు అందటంలేదు. తెలుగులో అచ్చు వేయించాలని ఇదివరకే చెప్పాను. మెషినరీకి తెలుగుకు సంబంధములేదు. తెలుగులో గెజెట్ అచ్చు వేయించి అందరికి supply అయేటట్లు చెయ్యాలి. ఇదివరకు అచ్చువేసిన పుస్తకాలు మదరాసులో వుండిపోయినవి. మనం కొనుక్కుందామంటె విలు లేకుండా పోయింది. State వచ్చింది గాబట్టి Act మనకు దొరకటంలేదు. సామాన్యజనంగూడ కొనుక్కోకుండా, వాటిని మదరాసులో వుంచడానికి అవుసరంలేదు. ఈ ప్రిటింగుదాంట్లో ముఖ్యంగా Bills అందరికి అందేటట్లుగా తెలుగులో అచ్చువేశి, పంపవలెనని కొరుతున్నాను. అసలు ప్రింటింగు మిషనులు, మనవి ఏమైనవి ? వారు యివ్వలేదా ? ఒక ఏజెన్సీని ఏర్పాటుచేయించితే గవర్నమెంట్ Bills వేస్తారు. కాబట్టి తెలుగులో గజెట్, వేసే సౌకర్యమును వెంటనే చేయవలసినదిగాను దానిని అందరికి అందుబాటు అయ్యేలాగు చేయవలసినదిగాను కోరుతున్నాను."

The motion was duly seconded.

MR. SPEAKER :—"Motion moved :—

"That the further allotment of Rs. 3,66,600 under Demand XXX—Stationery and Printing be reduced by Rs. 100."

THE HON. SRI T. VISWANATHAM :—"శ్రీ గోపాలకృష్ణయ్యగారు చెప్పినదాంట్లో, నేను చాలావరకు ఏకీభవిస్తున్నాను. కాని వున్న యిబ్బందులు అందరికి సామాన్యంగా వుంటున్నవే. ఏజెన్సీని appoint చేసి బిల్సును ప్రింటు చేయించాలని చెప్పారు. Budget matter ను 30 పేజీలు తెలుగులో అచ్చు వేయమంటే (దానిని 25 పేజీలకు తగ్గించినా) చాలా ఆలస్యంగా అచ్చువేసి యిచ్చారు. రెండు రోజులకు యిచ్చారు. అటువంటప్పుడు తెలుగులో గెజెట్ వేయమంటే అంత తేలికగా వారు వేసి యివ్వలేరు. అంటే తెలుగులో వేయటమంటే నాకు అయిష్టం అని చెప్పటం లేదు. ఒక్కొక్కప్పుడు మాత్రమే ఇంగ్లీషు వాడుతున్నాము గాని మిగతా వ్యవహారమంతా తెలుగులోనే జరుగుతున్నది. మేముగూడ ఈ విషయంలో తొందరపడుతూనే వున్నాం. Printing Press అక్కడినుంచి వచ్చింది. కాని మనకు 30 పర్సెంటు రావాలని Actలో వున్నది. దీనిని గురించి తేల్చుకోవటం అంత తేలికైన పనిగాదు. ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిని గురించి దెబ్బలాడుకోవలసిన అవుసరం లేదు. వారు ఒక ఒప్పం

25th March 1954] [SRI T. VISWANATHAM]

దమునకు రాక మానదు. అంతగా కాకపోతే Central Government ద్వారా వస్తుంది. ప్రింటింగ్ మెషినరీ కొంటున్నాము. దానికోసం, ఇక్కడ ఒక పెద్ద building కట్టాం. ఇంకా మనకు రావలసిన 30 పర్సెంటు, మెషినరీవస్తే ఇంకా హెచ్చు buildings కావాలి. మరొక 5, 6 మాసాలకు మనకు కావలసిన అచ్చు కూర్పు అంతా పూర్తిగా సంపాదించటానికి అవకాశం వుంటుందని, నేను మనవి చేస్తున్నాను. గవర్నమెంట్ ఒక ప్రకటన చేసింది. అప్పుడు యీ విషయాలను గురించి, ప్రశ్నోత్తరాల సమయములో గూడ చెప్పాను. ఒక్క ఏడాదిలో మన వ్యవహారాలన్నీ తెలుగులో జరుగవలసి వుంటుంది. దానికి అన్నివిధములైన ఏర్పాట్లు చేస్తున్నాం. తెలుగు షార్టుహేండు తెలుగు టైపు మెషినులలో చేయవలసిన ఏర్పాట్లను గురించి వాటిని అభివృద్ధిచేసే పద్ధతులను గురించి ఒక కమిటీని గూడా వేశాము. వారుగూడ దానికి తగిన ఏర్పాట్లలోవున్నారు. ఒక్క ఏడాదిలో Administration Reports మొదలైనవి మన రాష్ట్రమునకు సంబంధించిన అన్ని వ్యవహారాలు తెలుగులో జరపాలని తెలుగులో అన్నింటిని అచ్చు వేయించాలని మా మనో సంకల్పము. దీనికి గౌరవ సభ్యులు ఏకీభవిస్తారని మనవి చేస్తున్నాను. కాబట్టి శ్రీ గోపాలకృష్ణయ్యగారి కోత తీర్మానం త్రోసి వేయాలని కోరుతున్నాను.

SRI K. VARADACHARY :— " Telugu Shorthand reporters ట్రెజరీ బిల్లుమీదవచ్చే motions కు బదుళ్ళను, ఎక్కువ వేగముతో మాట్లాడుతున్నప్పుడు, అంతా వ్రాస్తున్నారా ? అంతా రికార్డు చేస్తారా ? "

THE HON. SRI T. VISWANATHAM :—" నేను మెల్లగా మాట్లాడే speaker నని, అనుకుంటున్నాను. హెచ్చు వేగముగా వ్రాయవలసివస్తే అనవసరమైనవి వారు వదలివేస్తారని అనుకుంటున్నాను."

SRI V. GOPALAKRISHNAIAH :—" రెండు తెలుగు లినో టైపు మెషీనులు వుండాలి. ఒకటి మద్రాసులో వుంది ? రెండవది మనకు వచ్చిందా ? దాని సంగతి ఏమైంది ? "

THE HON. SRI T. VISWANATHAM :—" ప్రస్తుతం రాలేదు. వచ్చేటట్లు ఏర్పాటు చేస్తాను. "

MR. SPEAKER :—"The question is :—

"That the further allotment of Rs. 3,66,600 under Demand XXX—Stationery and Printing be reduced by Rs. 100."

The motion was lost.

[25th March 1954

MR. SPEAKER:—"The question is:—

"That Government be granted a further sum not exceeding Rs. 3,66,600 under Demand XXX—Stationery and Printing."

The motion was carried and the grant was made.

DEMAND XXXI—MISCELLANEOUS.

THE HON. SRI T. VISWANATHAM:—"Mr. Speaker, Sir, on the recommendation of the Governor, I move:—

"That Government be granted a further sum not exceeding Rs. 7,26,800 under Demand XXXI—Miscellaneous."

ఇది మ్యునిసిపాలిటీలకు, జిల్లా బోర్డులలోని వుద్యోగస్థులకు, కరువు భత్యం యివ్వవలసిన గ్రాంటు.

MR. SPEAKER:—Motion moved:

"That the Government be granted a further sum not exceeding Rs. 7,26,800 under Demond XXXI—Miscellaneous"

SRI K. KRISHNA RAO:—Sir, I beg to move:

"That the further allotment of Rs. 7,26,800 under Demand XXXI—Miscellaneous be reduced by Rs. 100."

దీనిపైన ఒక cut motion యిచ్చాను. ఇప్పుడు, జిల్లా బోర్డులు deficit లో వున్నాయని, అందువల్ల యివి వుండవీలులేదనే వాదన వస్తూంది. కాని జిల్లా బోర్డుల deficit కు ప్రభుత్వ విధానమే కారణము. ఉదాహరణకు, మనకు యిచ్చిన Local Boards Administration Reports చూస్తే 1950-51 రిపోర్టులోను, అంతకుముందు రిపోర్టులలోను జిల్లా బోర్డులకు 1930-31 వరకు రావలసిన మొత్తం 1950-51 లోను ఆ యా సంవత్సరాలలోను, adjust చేసినట్లు తెలుస్తూంది. అందువల్ల, జిల్లాబోర్డులకు ప్రభుత్వం యివ్వవలసిన మొత్తాలుచాలా బకాయి పెట్టబడిన కారణము చేతవానివల్లహెచ్చుగాయేర్పడిన deficit కు జిల్లాబోర్డులేకారణమని చూపెట్టి వాటిని ఎత్తివేయాలి, అనేవాదన తెస్తున్నారు. అందువల్ల ప్రభుత్వం జిల్లాబోర్డులను chronic deficit లు ప్రభుత్వ విధానాల వల్లే కలుగునట్లు చేసి ఆ deficits వలనె, వాటిని ఎత్తివేయాలి అనే కారణంగా చూపడం జరుగుతూంది.

"ప్రభుత్వం జిల్లాబోర్డులకు యివ్వవలసిన మొత్తాలు బకాయి లేకుండా ఇవ్వాలి. ఇంతేకాదు. జిల్లాబోర్డులవంటి సంస్థలు ఇతరదేశాలలో వున్నాయి. అవి productive enterprises లో పాల్గొని వారి ఆదాయాన్ని వృద్ధిచేసు

కుంటూ self-supporting గా వున్నాయి. అదే విధంగా మనదేశంలో కూడా పల్లె పాఠశాలలు ఉపాధ్యాయులు వృద్ధిచేసినట్లు వారు తగుపనులు చేయునట్లు చేసి వాటిని self-supporting గా చేసి వాటిని అభివృద్ధి పర్చాలిగాని ప్రభుత్వమిచ్చే పద్ధతి, వారి లోపాలవల్ల యేర్పడిన deficit ను సాకుగా తీసుకొని వాటిని విద్యాపరాలని విధానం సరికాదని చెప్తున్నాను. ఈ విధానాన్ని ఖండించడానికే, నేను ఈ cut motion యిచ్చాను."

The motion was duly seconded.

MR. SPEAKER:—Motion moved:

"That the further allotment of Rs. 7,26,800 under Demand XXXI—Miscellaneous, be reduced by Rs. 100."

SRI S. VEMAIAH:—"ఒకసంగతి తెలుసుకోవాలి. Employers అన్నారు. ఏ రకమైన employers ? పల్లెలోని teachers గూడ వస్తారా? మద్రాసు ప్రభుత్వంలో శ్రీ శంకర రెడ్డి గారు మంత్రిగా వున్నప్పుడు నెల్లూరు జిల్లాలో ఒక ఉపాధ్యాయుడు మరణించగా బాధపడుతూ జిల్లా బోర్డు వారిని ముందు కొరకు కొంత అలవెన్సు యివ్వమని అడిగితే యివ్వలేమని చెప్పారు. ఆ తరువాత యిప్పుడు శ్రీ తిమ్మారెడ్డి గారి వద్దకు ప్రజెంటేషను పంపగా వారు ఆలోచిస్తామని చెప్పారు. ఈ కరువు భత్యం మరేదియూ అలవెన్సు క్రిందగూడ వుద్యోగస్థులకు యిస్తారా అని తెలుసుకొన గోరుచున్నాను. దీనిని గురించి ప్రభుత్వమును అడుగుతున్నాను."

THE HON. SRI T. VISWANATHAM:—"అందరికి కూడ అంటే masters కు కావచ్చును, యితరులకుకూడ కావచ్చును. తరువాత ఆలస్యమెందుకైందని కృష్ణారావుగారు అడిగారు. ఇది నిర్ణయం కావలసివస్తే వారియొక్క పరిస్థితులను బట్టి బోర్డు యొక్క ఆర్థికాభివృద్ధిని బట్టి admissible amount ఎంత అనేది Director of Public Instruction తెలియజేయాలి. ముఖ్యంగా యిదివాలమటుకు teachers కొనసమైయున్నది. దాని గురించి తెలియజేయుటంలో ఒకప్పుడు ఆలస్యమైపోతుంది. యిది ఒకపెద్ద correspondence అయిపోతుంది. ఒక్కొక్కప్పుడుయిది finalise చేసే దానికి ఒక యేడాది అవుతుంది. అప్పుడు మొత్తము కొంత మిగిలి పోతుంది. బుద్ధిపూర్వకంగా ఎవరుకూడ D. A. ఆపి వుండరు అని విశ్వసిస్తున్నాను. ఇది పాత చరిత్ర. ఈ గవర్నమెంటులో యిక ముందు యిటువంటిది జరుగదు."

MR. SPEAKER:—"The question is:—

"That the further allotment of Rs. 7,26,800 under Demand XXXI—Miscellaneous be reduced by Rs. 100."

The motion was lost.

[25th March 1954

MR. SPEAKER:—"The question is:—

"That Government be granted a further sum not exceeding Rs. 7,26,800 for further expenditure under Demand XXXI—Miscellaneous."

The motion was carried and the grant was made.

B. OTHER EXPENDITURE.

DEMAND XXXV—CAPITAL OUTLAY ON IRRIGATION.

THE HON. SRI T. VISWANATHAM:—"Mr. Speaker, Sir, on the recommendation of the Governor, I beg to move:—

That Government be granted a further sum not exceeding Rs. 13,27,000 under Demand XXXV—*Capital Outlay on Irrigation.*"

MR. SPEAKER:—"The question is:—

"*That Government be granted a further sum not exceeding Rs.* 13,27,000 *under Demand XXXV—Capital Outlay on Irrigation.*"

The motion was carried and the grant was made.

DEMAND XXXVII—CAPITAL OUTLAY ON CIVIL WORKS.

THE HON. SRI T. VISWANATHAM:—"Mr. Speaker, Sir, on the recommendation of the Governor I beg to move:—

That Government be granted a further sum not exceeding Rs. 21,72,400 *under Demand XXXVII—Capital Outlay on Civil Works.*"

MR. SPEAKER:—"The motion is:—

"That Government be granted a further sum not exceeding Rs. 21,72,400 under Demand XXXVII—Capital Outlav on Civil Works."

SRI C. V. K. RAO:—"అధ్యక్షా ! ఈ డిమాండులో Industrial Development క్రింద ఖర్చుపెట్టాలని వున్నది. అయితే కొన్ని Government buildings కట్టాలని యిందులోనే 21 లక్షలు కోరుతున్నారు. ఆ buildings యేమిటో వివరించలేదు. గవర్నమెంటు ధర్మబుద్ధితో వుండి నట్లైతే యింతకు ముందే దీనిని House లోకి తీసుకొని వచ్చి యుండవలసింది. అట్లు కాకుండా యిప్పుడు వేరే ఒక trick పన్ని అదనంగా 21 లక్షలు గవర్నమెంటు buildings కు కావాలని యిక్కడ దీనిని తెచ్చిపెట్టారు. ఇది యేమిటో చెప్పడం సహజముగా వుంటుంది. ఇక పోతే యిది "Capital

25th March 1954] [SRI C. V. K. RAO]

Outlay on Civil works " క్రింద చెప్పబడుచున్నది. అట్లు కాకుండా " Capital Outlay on Industrial Development " క్రింద ఖర్చు పెట్టుతున్నారు. ఈ విషయాన్ని వివరించ వలసినదని మంత్రి గారిని కోరుతున్నాను."

THE HON SRI T. VISWANATHAM:—"I am sorry it is a mis-print. It is 'Capital Outlay on Civil Works'. I beg to be excused for the mistake."

SRI C. V. K. RAO:—అయితే "Capital Outlay on Industrial Development " అనేది wrong అంటారా? "

THE Hon. SRI T. VISWANATHAM :—"అవును. అది printing mistake అని చెప్పాను. అందుకే excuse కూడ అడిగాను.

The motion should be as follows:—

"That Government be granted a further sum not exceeding Rs. 21,72,400 under Demand XXXVII—Capital Outlay on Civil Works."

* SRI VAVILALA GOPALAKRISHNAIAH :— "ఇక్కడ పొరబాటు అయింది. ఇది Capital outlay on Civil Works అని అంటున్నారు. కాని పైనేమో 'Industrial Development అని, క్రింద Civil Works.' అని ఉన్నది. ఇందులో యేది తప్పంటారు."

THE HON SRI T. VISWANATHAM:—"ఈ, 36, 37, అనేవి print చేయడంలో పొరబాటు అయింది. అంటే క్రిందిది మీద, మీదిది క్రింద పడిందన్నమాట. ఓంట్లో ఉన్న explanation చూచి నట్లైతే యిది " Capital Outlay on Civil Works " అని తెలుస్తుంది. అయితే ఒక దానిలో charged item వల్ల వోటుకు రాదు. యిప్పుడు move చేసింది వస్తుంది."

SRI C. V. K. RAO:—"యిప్పుడు Detailed Budget Estimate for the second six months, చూచి నట్లైతే, 198 వ పేజీలో, 82 వ Account Head క్రింద ' Capital Account of other works outside the Revenue Account' అని ఉన్నది. దాని క్రింద 3 లక్షలకు పైగా ఖర్చుపెట్టడానికి కోరారు. ఇది Capital Outlay on Indudstrial Development క్రింద వస్తుంది. అదేవిధంగా యిక్కడ అదనంగా ఖర్చు కోరుతున్నారు. అది major head గా యిక్కడ చేసేస్తున్నారు. యిది సరిగా ఉన్నదేమో చూడవలసియున్నది. యిప్పుడు యిదంతా పొరబాటు అన్నట్లయితే 36 వ item లేదు అన్నమాట."

[25th March 1954

THE HON SRI T. VISWANATHAM:— "ఇప్పుడు మన కొత్త బడ్జెటు అంటె 1954-55 వ దాంట్లో 'Capital Outlay on Civil Works అనేది 36 వది అయింది. పాతదాంట్లోఅంటె 53-54 వ బడ్జెటులో ఈడిమాండు 37 వది అయింది. అదే విధముగా, దింట్లో 'Capital Outlay on Industrial Development' అనేది 37 వ item వ అయితే, పాతదాంట్లో అది 36 వ item గా ఉంది అందుచేత అక్కడ అంకెలు అచ్చు వేయ డంలో పొరబాటు అయింది.

"మరొక మాట చెప్తాను. 1953-54 వ బడ్జెటులో item 36 వచ్చి 'Capital Outlay on Industrial Development' అయి ఉన్నది. 'Capital Outlay on Civil works అనేది 37 వ item గా ఉన్నది గదండీ. యిప్పుడు దీనిలో Capital Outlay on Civil Works 36 అయింది. 37 item Electricity' లోకి వెళ్ళి పోయింది. ఈ పాత బడ్జెటు చెన్నపట్నంలో అచ్చు వేయడంవల్ల ఇందులో నంబరు పొరబాటు అయింది. గవర్నమెంటు staff కు కట్టవలసిన quarters అని civil works అని ఇప్పుడు ఈ గవర్నమెంటు డిమాండు 36 లోకి వస్తుంది కాని year చూచు కోకుండా, పాతదాన్ని బట్టి నంబరు వేయడంవల్ల Industrial Development నంబరులో వేశారు. యిది పొరబాటు I beg to be excused for the mistake. అక్కడ అచ్చు వేయడంవల్ల proof చూసుకోడానికి అవకాశము లేక పొరబాటు జరిగింది. So the Demand is on " Capital Outlay on Civil Works.

"I beg to be excused. The Demand should be as revised, now. "

MR. SPEAKER:—"The question is:—

"That Government be granted a further sum not exceeding Rs. 21,72,400 under Demand XXXVII—Capital Outlay on Civil Works."

The motion was carried and the grant was made.

DEMAND XXXVIII—CAPITAL OUTLAY ON ELECTRICITY SCHEMES.

THE HON. SRI T .VISWANATHAM:—"Mr. Speaker, Sir, on the recommendation of the Governor, I beg to move:—

That Government be granted a further sum not exceeding Rs. 400 *under Demand XXXVIII—Capital Outlay on Electricity Schemes."*

MR. SPEAKER:—"Motion moved:—

"That the Government be granted a further sum not exceeding Rs. 400 under Demand XXXVIII—Capital Outlay on Electricity Sceemes."

25th March 1954]

SRI K. KRISHNA RAO :—"I have given notice of a cut motion."

"ఈ డిమాండుకు నేను యీ క్రింది కోత తిర్మానమును ప్రతి పాదించు చున్నాను. "that the further allotment of Rs. 400 under Demand XXXVIII—Capital Outlay on Electricity Schemes be reduced by Rs. 100."

"ఇక్కడ కర్నూలుకు వచ్చిన తరువాత మేము చూస్తున్నదేమిటంటే electric దీపాలు యిండ్లలో సాయంత్రం ఆరుగంటలు మొదలు 11 గంటల వరకు మంచికాంతిగా వెలుగుతున్నవి. కాని నెల్లూరులో సాయంకాలం 6 గంటలనుండి 11 గంటలవరకు బాగా cinema లు ఎక్కువగా పనిచేసె time లో మిగిలిన consumers కు సరఫరాచెయబడె power voltage తక్కువగా వుంటుంది. మా నెల్లూరు టౌనులో యిక్కడ వుపయోగించే నూరు కాండిల్ పవరుగల బల్బులు ఆ time లో వేసినా, కాంతి యివ్వడం లేదు. అందువల్ల కొందరు, connections వుండి కూడా petromax లైట్లు వినియోగించాల్సివస్తుంది. దీనికి కారణము విచారిస్తె ఆక్కడ transformers నెల్లూరు నుండి కర్నూలుకు తీసుకొనివెళ్లారనీ, పవరు transform చేయటానికి సౌకర్యాలులేని కారణము చేత అవిధంగా పవరుచాలని దీపాలు కొద్ది కాంతియిస్తూ వెలుగుతున్నవని తెలిసింది. యిక్కడ కర్నూలుకు నెల్లూరులోని transformers తెచ్చిపెట్టినందువల్ల బాగాకాంతిగా దీపాలు వెలుగుతున్నవని తెలిసింది. నెల్లూరు జిల్లా హెడ్క్వార్టర్సు, పెద్ద టౌను. అటువంటి పెద్దటౌనులోనే transformers లేకుండా విద్యుచ్ఛక్తి దీపాలు వెలిగించడము జరుగుతున్నది. అటువంటి పెద్దటౌను, మంచి Intelligentia వుండే ప్రాంతంలోనే యీవిధంగా electricity ప్రజలకు అనుపయోగముగా ప్రభుత్వము జరుపుతున్నది. దీన్ని గురించి ఈ capital outlay క్రింద transformers నెల్లూరు టౌనులోగూడా ఏర్పాటుచేసి, విద్యుచ్ఛక్తి దీపాల యొక్క కాంతిని సక్రమంగా యిచ్చే ఏర్పాటు ప్రభుత్వము చేయవలసి వున్నదిగాన, ప్రభుత్వము శీఘ్రంగా చర్యతీసుకోవాలని కోరుతూ యీ కోత తీర్మానమును నేను ప్రతిపాదిస్తున్నాను."

The motion was duly seconded.

MR. SPEAKER :—"Motion moved :—

"That the further allotment of Rs. 400 under Demand XXXVIII—Capital Outlay on Electricity Schemes be reduced by Rs. 100."

* SRI VAVILALA GOPALAKRISHNAIAH:—"మొన్న Supreme Court ఒక judgment యివ్వడం జరిగింది. Private గా పెట్టిన Power House ను గవర్నమెంటు తీసుకున్నప్పటికి కూడా,

[SRI VAVILALA GOPALAKRISHNAIAH]

దానికి ప్రభుత్వం యివ్వవలసిన compensation గురించి Judgment వచ్చింది. దానియొక్క పలితము, పరిణామాలు యేవిధంగా వుంటవో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

"సుప్రీం కోర్టు యిచ్చిన తీర్పు ప్రకారం యిది వరకు మునిసిపల్ అధి కారంనుంచి యీ electricity సప్లయి వ్యవహారము అంతా గవర్నమెంటు తీసుకొన్నది. ఈ విషయములో గవర్నమెంటు తీసుకొన్న electric undertakings అన్నీ కూడా Local Boards కు Municipalities కు అందజేయాలి కాబట్టి ఎప్పుడు చేస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

THE HON. SRI T. VISWANATHAM :—"ఈ విషయమై యింకా ఆలోచిస్తున్నామండి. సుప్రీం కోర్టు జడ్జిమెంటు వచ్చింది. అది నిజమే. అక్కడ యిద్దరు పార్టీలు race చేసిన argument మీద వచ్చింది కాదు. వారి ఆదాయముమీద కాదు. వారికి కొత్తగా ఒక point తోచింది. 1935 లో commercial undertakings తీసుకొటానికి State Legislature కు power లెదనే కారణముపైన, యిదిఅంతా కొట్టిపారవేశారు. అంతేకాని National Extension Policy తప్పు అని కాని వారికి యాక్టు ప్రధానమని కాదు. అది ముందు తీసుకుంటే తప్పు అని పవరు లేదని అన్నారు. తిరిగి పవరు ఏవిధంగా తీసుకోవాలి అని ప్రభుత్వం ఆలోచి స్తున్నారు. దాన్ని గవర్నమెంటుతీసుకొని National Extension Scheme క్రింద తీసుకొన్న వ్యవహారాన్ని మళ్ళీ వెనుక యిబ్బంది లేకుండా ప్రభు త్వానికి పవరు తీసుకోటానికి legal opinion తీసుకొన్నాము. అందుకు త్వరలోనే ఒక బిల్లును తీసుకురావటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

"ఇదే విధంగా చెన్నపట్నం గవర్నమెంటువారుకూడా ఆలోచిస్తున్నారు. యిక్కడవున్న పరిస్థితులు అక్కడవారికి వున్నవి. కాని దానివల్ల యే మునిసి పాలిటీకి కూడా నష్టము వచ్చేపద్ధతిలో ప్రభుత్వం చేయదలచుకోలేదు. ఇది వరకు Local Boards and Municipal Administrationలో వుండేది యిప్పుడు State Administration క్రిందికి వచ్చింది."

SRI C. V. K. RAO :—" పూర్వకాలమునుంచి ఇది మునిసిపాలి టీల చేతులలో వుంటున్నప్పుడు అది బాగాలేదని యిప్పుడు ప్రభుత్వం తీసుకున్నదా?"

THE HON. SRI T. VISWANATHAM :—" ఇప్పుడు C. V. K. RAO గారు మునిసిపల్ చేర్మను అయినారుకాబట్టి, వారు ఆ విధంగా చెప్పితే చెప్పవచ్చు. కాని మునిసిపాలిటీలు నేషనలైజు చేయాలనే వుద్దేశ్యముతో, ప్రభుత్వం review చేస్తున్నది."

25th March 1954]

MR. SPEAKER:—"The question is:—

"That the further allotment of Rs. 400 under Demand XXXVIII—Capital Outlay on Electricity Schemes be reduced by Rs. 100

The motion was lost.

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 400 under Demand XXXVIII—Capital Outlay on Electricity Schemes."

The motion was carried and the grant was made.

DEMAND XLI—CAPITAL OUTLAY ON SCHEMES OF STATE TRADING.

THE HON. SRI T. VISWANATHAM:—"Mr. Speaker, Sir, on the recommendation of the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 4,54,65,800 *under Demand XLI—Capital Outlay on Schemes of State Trading."*

MR. SPEAKER:—"Motion moved:—

"That the Government be granted a further sum not exceeding Rs. 4,54,65,800 under Demand XLI—Capital Outlay on Schemes of State Trading."

SRI K. KRISHNA RAO:—"I beg to move:—

"That the further allotment of Rs. 4,54,65,800 under Demand XLI—Capital Outlay on Schemes of State Trading, be reduced by Rs. 100."

దీని విషయములో నేను ఒక సంగతి మనవి చేస్తున్నాను. ఈ State Trading Schemes విషయములో Composite State లో ప్రభుత్వమువారు విపరీతమైన నష్టాలకు గురిఅయారు. ఈ trade కు సంబంధించినవి stock on hand లో deficit లు ఎక్కువగా కనుపించడం, దానిపై ఆ నష్టమును యేదోవిధంగా write off చేయడం జరుగుచున్నది. యిదేవిధంగా వకచోటునుండి డిపోకు పంపేటప్పుడు 10 టన్నులు వకచోట నుండి పంపితే అవి చేరునప్పటికి, దాదాపు 3, 4 టన్నులు తగ్గిపోవడం జరుగుతూంది. ఇంతకుముందు మనరాష్ట్రంలో యీ విషయంలో కూడా ఎక్కువ నష్టం కల్గుతూంది. ఇది State Trading Schemes క్రిందకు వస్తుంది గదా! ఈ విషయంలో, accounts కూడా, సరియైన ఫారాలలో వుంచక పోవడంకూడా యింతకుముందు జరిగింది. ఈ accounts అన్నియు యింత

[SRI K. KRISHNA RAO] [25th March 1954

వరకు మన provincial గవర్నమెంటు Local Fund Audit Department చేత check చేయించడం జరిగేది. అట్లు కాకుండా యీ అకౌంట్ల యొక్క ఆడిటు పూర్తిగా, Accountant-General క్రిందనే జరగాలి. కాని ప్రభుత్వంయొక్క భాగమగు మరిఒక Department అనగా Local Fund Department ద్వారా చేసే audit తో అంతము కాకూడదని నా అభిప్రాయము. అంటే యీ Local Fund Department–Revenue Board క్రింద డైరెక్టుగా పనిచేయుచున్నది. అటువంటి Auditor కు యీ accounts యిచ్చి audit చేయిస్తే అందులో వున్న లోపాలు బయటికి రాజాలవు. Accountant-General కు పంపితే అతను central government servant కాబట్టి అతనియొక్క scrutiny మన గవర్నమెంటు కన్న యింకా ఎక్కువ scrupulous గా వుండగలదు. పైగా యీ accounts యేవిధంగా వుంచాలి. ఏయే forms లో తయారుచేయాలి, అనె విషయాలు కూడ సూచించగలడు. Provincial గవర్నమెంటు ముఖమాటము అతనికిఅవసరము వుండదు. Audit కూడ చాల detailed గా చూడటానికి వీలుంటుంది. ఇప్పుడు Local Fund Auditor చేత మన గవర్నమెంటు accounts ను audit చేయిస్తే అతడుగూడ యీ Provincial Government Servant కాబట్టి ఆయన చేసే audit ఎట్లావుంటుందంటే మనము తప్పులు వ్రాసుకుని మనమే దిద్దుకున్నట్లుగా వుంటుంది. ఈ విధంగాచేస్తే అటువంటి audit సరియైన audit క్రిందకురాదు. కాబట్టి ప్రభుత్వమువారు State Trading Schemes క్రింద తయారుచేసిన accounts అన్నీకూడ Accountant-General కు audit కు పంపి వారి చేత audit చెయించవలసిందిగా కోరుచూ, యీ డిమాండును నేను వ్యతిరేకిస్తూ, యీ కోత తీర్మానమును ప్రతిపాదించాను. సభ్యులు దీనిని బలపరచి ప్యాసు చేయాలని కోరుచున్నాను.

The motion was duly seconded.

MR. SPEAKER:—"Motion moved:—

"That the further allotment of Rs. 4,54,65,800 under Demand XLI—Capital Outlay on Schemes of State Trading be reduced by Rs. 100."

THE HON. SRI T. VISWANATHAM:—"అధ్యక్షా! బడ్జెటు యే form లో వేసివున్నప్పటికికూడ, ప్రభుత్వమువారి Accounts ప్రతి సంవత్సరము Accountant-General కు general scrutiny కి పంపబడుచున్నది. Accountant-General ను audit చేయమంటే ఆయన మటుకు ప్రతి item detailed గా scrutiny చేయగలడా? ఇప్పుడు మన ప్రభుత్వము తయారుచేసే accounts అన్నీకూడ, Accountant-General యిచ్చిన forms కాబట్టి, మరల ఆయన వద్దకు, audit కు పంపనవసరం వుండదు.

25th March 1954] [THE HON. SRI T. VISWANATHAM]

[illegible], Travancore, Cochin మొదలైన States కు మనము మాకు లభించు టన్నులు బియ్యము supply చేస్తున్నాము. వారు డబ్బు కట్టి మనము పంపుతున్నాము. అంతకన్న హెచ్చుగా ఖర్చు మనకు జరుగలేదు. పూర్వము యుద్ధము సమయములో ఈ State Trading Schemes విషయములో అనేకమైన పద్దులు వుండేవి. అప్పుడు ఆ విషయము పరిశీలించవలసిన సమస్యయే. కారణమేమిటంటే ఆ విషయములో అనేక States తో transactions వుండేవి. గనుక అప్పుడు scrutiny [illegible] కావచ్చునుగాని మనకు యిప్పుడు అన్ని [illegible]. కాబట్టి యిప్పుడు మనకు Accountant-General చేత audit చేయించవలసిన అవసరము మనకు గలుగలేదు. మనము యిప్పుడు ఆ విధంగా audit చేయవలెననేది అక్కరలేదు. కాబట్టి కోత తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందిగా సభ్యుని ప్రార్థిస్తున్నాను.

MR. SPEAKER:—"The question is:—

"That the further allotment of Rs. 4,54,65,800 under Demand XLI—Capital Outlay on Schemes of State Trading, be reduced by Rs. 100."

The motion was lost.

MR. SPEAKER:—"The question is:—

"That Government be granted a further sum not exceeding Rs. 4,54,65,800 under Demand XLI—Capital Outlay on Schemes of State Trading."

The motion was carried and the grant was made.

DEMAND XLII—LOANS AND ADVANCES BY THE STATE GOVERNMENT.

THE HON. SRI T. VISWANATHAM:—"Mr. Speaker, Sir, on the recommendation of the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 2,23,400 under Demand XLII—Loans and Advances by the State Government."

MR. SPEAKER:—"Motion moved:—

"That the Government be granted a further sum not exceeding Rs. 2,23,400 under Demand XLII—Loans and Advances by the State Government."

SRI VAVILALA GOPALAKRISHNAIAH:—"Mr. Speaker, Sir, I beg to move:—

"That the further allotment of Rs. 2,23,400 under Demand XLII—Loans and Advances by the State Government, be reduced by Rs. 100."

గాపు ఇది తరతరాల నుంచి వచ్చింది కాబట్టి, ఇది పోవడానికి కూడ తరతరాలు పడుతుందని అంటున్నారు. నేను దీనిని నమ్మలేను. త్వరగానే నిజంగా తొలగించడానికి మనమంతా ప్రయత్నించవలెనని కోరుతున్నాను. ఇది సాధ్యమని నమ్ముతున్నాను.

"గ్రామాలలో యింకను పాత పద్ధతులనే అనుసరించేవారు, వెట్టి చాకిరీలుకూడా చేయిస్తున్నారు. ఈ సందర్భములో గ్రామ తలార్లు అందరు ఒక సమావేశము జరిపారు. ఆ సమావేశానికి నేనుగూడా హాజరైనాను. ఆ సమావేశములో గ్రామాలలో యిప్పటికికూడా జరిగే పరిస్థితులను కొన్ని నేను గ్రహించుకోగలిగాను. ఇంకను కొంతమంది శాసన సభ్యులుగూడా ఆ సమావేశంలో పాల్గొన్నారు. ఆ సమావేశంలో వారుచెప్పిన మాటలనుబట్టి గ్రామద్యోగస్థుల పరిస్థితులూ, వెట్టిచాకిరి చేసేవారి పరిస్థితి నిజంగా దుర్భరంగా వున్నవని తెలుసుకోగలిగాను. కొందరు హరిజన శాసన సభ్యులు కూడ ఈ ఆటంకాలను, యిబ్బందులనెదుర్కొనడం సహించరాని విషయంగా వున్నదని చెప్పారు. "గ్రామద్యోగస్థులు, తలయార్లు, వెట్టి చాకిరి చేసేవారి పరిస్థితులు ప్రభుత్వం గమనించడంలేదు. తగిన చర్య తీసుకోవలసియున్నదని" శ్రీ నాగిరెడ్డిగారు అన్నారు. గ్రామాలలోవున్న పరిస్థితులు ఎంత తీవ్రంగా వున్నదనీ నాకు తెలియకపోలేదు. ఒక చెంప ప్రస్తుతం ఉన్న అస్పృశ్యతా నివారణ చట్టం సక్రమంగా అమలు జరపడంలేదని అంటూ, మరొక చెంప కొత్త శాసనాలు అమలుకు తీసుకొని రాలేదని ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ఈ విధంగా విమర్శించడం సబబుకాదు. సవర్ణహిందువులలోను, హరిజనులలోను హృదయ పరివర్తనం రావాలి. ఇతర హిందువుల మాదిరిగా హరిజనులు గూడా మానవులేనని శాసన సభ్యులు వారి పర్యటనలో ప్రజలకు గుర్తుచేయాలి. అస్పృశ్యతా నివారణ శాసనం ద్వారా అమలు జరపడం కష్టం. అని నమ్మేవాళ్లలో నేనొకణ్ణి. చాలా కాలంగా అమలులోవున్న యీ దురాచారాన్ని శాసనం ద్వారా ఒక్కసారిగా తుడిచిపెట్టటం చాలా కష్టం. దాన్ని నివారించేందుకు మనమందరము కలిసి కృషిచేయాలని సోదర సభ్యులందరు గుర్తించాలి. ప్రభుత్వాన్ని నిందించిన ప్రయోజనములేదు. శుభ్రంగాను, శుచిగాను వుంటే హిందువులందరిలోను కలిసి మెలగుటకు వీలవుతుందని హరిజనులు గుర్తించాలి. హరిజనులకు యిది నా హృదయపూర్వకమైన సలహా. ఈ సందర్భములో నాకు ఒక పద్యము జ్ఞాపకము వస్తున్నది.

"మాసిన తలతోడ,
మాసిన వస్త్రముతోడ.
ఒడల జిడ్డుతోడ
ఉండెనేని అగ్రజన్ముడైన

25th March 1954] [SRI D. SANJIVAYYA]

" కాబట్టి తాను అగ్ర జాతిలో పుట్టిన బ్రాహ్మణుడై నప్పటికినీ; తాను ఎంత చదువుకొన్నవాడైనప్పటికినీ, మురికి గుడ్డలతోను, అశుభ్రంగావుండి, తాను అధికారం చెలాయించుకొవాలని అనుకున్నప్పటికినీ, దూరముగా పొమ్మని ఎవరైనా చెబుతారు. కనుక ఎవరైనను సరే, యే జాతికి చెందిన వారైనప్పటికినిగూడా, శుభ్రముగావుంటే, ఎవరైనా దగ్గరకు రానిత్తురు అనేది మనస్సునందుంచుకొని వ్యవహరిస్తె, యీ అస్పృశ్యత అనేది వుండదని నాకు గట్టి నమ్మకమువుంది. కనుక హరిజనులుగూడా శుభ్రంగాను, శుచిగాను వుంటే అందరు దగ్గర చేర్చుకుంటారని మనవిచేస్తున్నాను.

" తరువాత ఎవరైనాసరే ఆర్థికంగా బాగుపడాలంటే, వారియొక్క ఆర్థిక పరిస్థితి బాగుచేసుకొనుటకు కృషిచేసుకొవాలని శ్రీ రాజేశ్వరరావుగారు చెప్పారు. హరిజనులు ఆర్థికంగా అభివృద్ధి కావాలంటే భూములు బాగుచెసుకోవాలి. వారి శక్తిసామర్థ్యాలు వుపయోగించుకొని డబ్బు సంపాదించుకోవాలి. హరిజనులలో ఆర్థికసమస్యను పరిష్కరించటానికి భూముల పంపిణి ద్వారా ప్రభుత్వం కృషిచేయదలచింది. చాలామంది సభ్యులు హరిజనులకు బంజరు భూములను ఖాయముగా యివ్వాలని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయానికి రాబోతున్నది. సభ్యులుగూడ తొందరపడనక్కరలేదని మనవిచేస్తున్నాను.

" తరువాత Harijan Welfare Department రద్దు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. జిల్లా ప్లానింగు ఆఫీసర్లను ప్రభుత్వము ఏర్పాటు చేసింది. హరిజన్ వెల్ఫేర్ ఆఫీసర్లను తీసివేయకుండా, యింకా కొంత కాలము వుంచవలసిందిగా సభ్యులు చాలా మంది ప్రభుత్వాన్ని అర్థిస్తున్నారు. కొంతమంది జిల్లా కలెక్టర్లు గూడా వెల్ఫేర్ ఆఫీసర్లను వుంచడమునకు గూడ సమ్మతించారు. ప్రభుత్వము వెల్ఫేర్ డిపార్టుమెంటును ఎత్తివేయటము, అవసరమా లేదా అనే విషయములో పునరాలోచన చేయబోతున్నది. అందువల్ల ముఖ్యంగా హరిజన సభ్యులు ఆందోళనపడవలసిన అవసరంలేదు. సభ్యులందరు ఏకగ్రీవంగా యీ డిపార్టుమెంటు వుండడము మంచిదేనని, వెల్ఫేర్ ఆఫీసర్లు, ప్లానింగు ఆఫీసర్లు వుండడము అవసరమని ఆమోదిస్తే ఈ ప్లానింగుకు సంబంధించిన కార్యక్రమము నడిపించవచ్చు. హరిజన క్రైస్తవులకు యేవిధమైన సహాయము చేయడములేదనిన్ని హరిజనులకు యిచ్చిన సౌకర్యాలు హరిజన క్రైస్తవులకు గూడా యివ్వాలని కొందరు సభ్యులు చెప్పారు. హరిజనులకు scholarships క్రింద కేటాయించిన మొత్తాలు మనవి చేస్తున్నాను. హరిజనులకు విద్యా సౌకర్యములకు గాను scholarships క్రింద కేటాయించింది రూ. 1,52,552 ల పైచిల్లర. హరిజన క్రైస్తవులకు రూ. 1,36,647 పై చిల్లర కేటాయించబడ్డది. తరువాత యిదే విధంగా వెనుకబడినజాతులవారికి యేమిచేయలేదని శ్రీ సందా నారాయణప్ప గారు చెప్పారు. దీనికి సమాధానము యేమిటంటే, 2,28,486 రూపాయలు హరిజనులకు, హరిజన క్రైస్తవులకు, వెనుకబడ్డ జాతివారికి Scholarships

[SRI D. SANJIVAYYA] [25th March 1954

" హరిజనులకు యిళ్ళస్థలాలను గురించి, బావులను గురించి Land Acquisition Act అడ్డమువస్తున్నది. ఈ చట్టాన్ని సవరించవలసిన అవసరమేమైనా వున్నదా, లేక చట్టములోని అవసర నిబంధనలను అమలుజరిపి త్వరగా అమలుజరిపించే ఆవకాశం ఉన్నదా లేదా, అనే విషయము పరిశీలించి, ప్రభుత్వానికి తెలియజెయవలసిందిగా హరిజన సంక్షేమ శాఖను కోరి వున్నాము. చట్టము సవరించవలసిన అవసరము యేర్పడితే తప్పకుండా రాబోయే శాసనసభా సమావేశములో ఒక సవరణ బిల్లును ప్రభుత్వం ప్రవేశ పెట్టుతుంది.

"హరిజన హాస్టల్సు విషయములో కొంతమంది సభ్యులు హాస్టల్సు సక్రమంగా నడిపించబడడము లేదని గంభిరోపన్యాసాలు చేశారు. ఉపన్యాసాలు చేసే సభ్యులందరు ఒక హాస్టలును పెట్టించి యేవిధమైన విమర్శలు రాకుండా ఆదర్శప్రాయంగా నడిపించవలసిందిగా వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. నాకు తెలిసినంతమటుకు ఈ హాస్టల్సు సక్రమంగానే నడిపించబడుతున్నవని నా అభిప్రాయము. సభ్యులు కోరేటట్లైతే వారు ఎందుకు ఒక హాస్టలు నడిపించగూడదు ? వారు కోరినట్లు ఆదర్శప్రాయంగా నడపబడుతున్నది అని చెప్పబడే హాస్టలు ఒకటి నడిపి చూపించవలసిందిగా కోరుతున్నాను."

ఒక సభ్యుడు :—"గ్రాంటు యిస్తారా?"

THE HON. SRI D. SANJIVAYYA :—" సభ్యులు ఆదర్శప్రాయమైన హాస్టలు నడిపించి చూపిస్తానంటే, గ్రాంట్లు తప్పకుండా ప్రభుత్వము యిస్తుంది. సభ్యులు చెప్పే విమర్శలను పాటించుట యుక్తమని తోచి, నేను కొన్ని హాస్టల్సును పరిశీలించాను. మేనేజిమెంటు చేయడములో కొన్ని కష్టములున్నమాట నిజము. సభ్యులు భావించినంత తేలికకాదు. ప్రత్యేకంగా యే హాస్టలు విషయములోనైనా రుజువుకాగల పరిస్థితులు వుంటే, అవి ప్రభుత్వదృష్టికితెస్తే, ప్రభుత్వము తప్పకుండా చర్యతీసుకుంటుంది."

SRI K. MALAKONDAYYA:—"Point of information Sir. వుమ్మడి మద్రాసు రాష్ట్రములో మంత్రి పట్టాభి రామారావు గారు నెల్లూరు జిల్లాలో పర్యటన చేస్తున్నపుడు ఒక హాస్టలును గురించి తగిన విచారణజరిపి చర్యతీసుకోవలసిందని నేను ఒక మెమోరాండము యిచ్చాను; దాని విషయములో యేమి చర్య తీసుకున్నదిన్ని యింతవరకు బయటికి రాలేదు."

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:—"పర్యటనలు చేసేటప్పుడు అనేకమైన విజ్ఞప్తులుచేస్తారు. అట్లాగేమాలకొండయ్యగారు మెమొరాండము యిస్తే నాకు యిచ్చివుండవచ్చు నేను ఆసమయములో హరిజనశాఖ పోర్టుఫోలియోలో లేను. నేను మంత్రిగా అక్కడికి వెళ్ళాను. ఆయన శాసనసభ్యుడుగా ఒక పిటిషనుయిస్తే, శ్రీ కృష్ణారావుగారు హరిజన

25th March 1954] [SRI S. B. P. PATTABHIRAMA RAO]

శాఖమంత్రిగా వున్నారు గాన, నేను దానిని ఆ concerned departmen కు పంపివేశాను. దాని విషయములో ఇప్పుడు నన్ను అడిగితే నేనేమని సమాధానము చెప్పగలనో సభ్యుడు గుర్తించాలి. కాని సభ్యుడు ఆ విధంగా ఆరోపణ చేయుటము సబబు కాదు."

THE HON. SRI N. SANJEEVA REDDI:—"It is not a point of information. It is a matter affecting somebody."

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:—"If the hon. Member says that he has given me some information, it is news to me. So I would like to tell what it is. నేను ఒంగోలుతాలూకాలో tour చేస్తూన్నప్పుడు అంటే ఐక్య మద్రాసురాష్ట్రంలో నేను గ్రామాభ్యుదయశాఖ మంత్రిగా వున్నప్పుడు, చాలా విషయాలు చెప్పారు. అసలు మంత్రి యెచ్చటికైనా tour కు పోయినప్పుడు, సాధారణంగా అక్కడి ప్రజలదగ్గరనుండి complaints రాకుండావుండటం వుండదు. Complaints వస్తూంటాయి. అవి అనేక departments కు సంబంధించి వుంటాయి. గౌరవసభ్యుడుకూడా అవిధంగా oral గా చెప్పారేమో కాని, వారు నాకు లిఖితపూర్వముగా యిచ్చివుంటే, దానిని నేను ఆ concerned Minister కు యిచ్చివుంటాను." అప్పుడు, ఐక్య మద్రాసు రాష్ట్ర హరిజనాభ్యుదయ శాఖ మంత్రిగారు Dr. M. V. Krishna Rao Garu. నేను యెప్పుడో రైలులో వెళ్తూన్నప్పుడు, దారిలోను చెబితే అది యింతవరకు జ్ఞాపకం వుంటుందా ? కనుక ఈ చర్చలో కాలం ఈ విధంగా వృధాచేయడం న్యాయం కాదు."

SRI K. MALAKONDAYYA:—"అప్పుడు నేను ఈ hostel ను గురించి చెప్పిఉన్నాను. (Interruption)."

THE Hon. SRI D. SANJIVAYYA :—"వారు మాట్లాడుతూ hostels సరిగా నడపటం లేదని అన్నారు. అందుచేత, వారొక hostel పెట్టి దానిని ఆదర్శప్రాయంగా నడిపిస్తే బాగుంటుందని, దానిని చూచి, మిగతా హాస్టళ్ళ మేనేజర్లు బాగానడిపించడానికి వీలుంటుందని నేను చెపుతున్నాను.

"శాసన సభ్యులు వుపన్యాసముల మూలముగా గాక, కార్యరూపేణ చేసి నిరూపించినయెడల చాల బాగుంటుందని నేను చెపుతున్నాను. సాధ్యమైనంత వరకు ఈ హరిజనాభ్యుదయముకోసం ప్రభుత్వము పాటుపడుతుందని చెపుతున్నాను. ఇప్పుడు ఈ విషయంలో శాసన సభ్యులు చేప్పిన సలహాలలో మంచివాటిని దృష్టిలో పెట్టుకొని నేను పని చేస్తానని ఈ సభవారికి హామీయిస్తున్నాను.

[SRI D. SANJIVAYYA] [25th March 1954

"(శ్రీ వీరన్న పడాల్ గారు మాట్లాడుతూ" సభ్యులు, మంత్రిగారు హరిజనుల గురించే మాట్లాడారు కాని గిరిజనులను గురించి యెవ్వరూ ప్రస్తావించలేదని " అన్నారు. ప్రత్యేకంగా యీ గిరిజనుల శ్రేయస్సుకొరకు Government of India వారు ప్రతి సంవత్సరము కొంత grant యిస్తున్నారు. అందుకుగాను శ్రీ మలయప్పన్‌గారితో కూడిన ఒక కమిటీని ఐక్య మద్రాసు రాష్ట్రంలో వుండగా వేశారు. ఆ కమిటీ ఒక నివేదిక యిచ్చింది. కేవలం విద్య, వైద్య, ఆరోగ్య విషయాల్లో వారు శిఫార్సులను కొన్నింటిని చేశారు. ఆ సిఫార్సులను ప్రభుత్వము అంగీకరించి, అమలుపర్చడానికి వీలవుతుంది. అప్పుడే ఆ గిరిజనులకు మేలు కలుగుతుందని నాకు నమ్మకము వుంది. అందుచేత కోత తీర్మానమును withdraw చేసుకోమని, ఈ demand ను బలపర్చమని నేను కోరుతున్నాను."

SRI S. VEMAYYA:—Point of information, Sir, ఇప్పుడు ఈహరిజనుల పద్దులోనుండి మంత్రిగారి జీతంయిస్తారా? లేక మరియేయితర పద్దులోనుంచి అయినా యిస్తారా ?"

SRI PILLALAMARRI VENKATESWARLU:—" మంత్రిగారు మాట్లాడుతూ కొన్ని hostels ను సభ్యులు ఆదర్శప్రాయంగా నడిపి చూపితే మంచిదని చెప్పారు. ఇప్పుడు ప్రతి విద్యార్థికి యిచ్చే రు 15 లు సరిపోదు కాబట్టి దానిని యే రూ 25 లకో పెంచడానికి ప్రభుత్వము ఏమైనా ఆలోచిస్తుందా ?

THE HON. SRI D. SANJIVAYYA:—" 15 రూపాయలు ఇస్తున్నప్పుడు దానితో ఆదర్శప్రాయంగా నడప వీలులేదని, దానిని రు 25 లకు హెచ్చిస్తే నడపగలమన్న వారు, ఇప్పుడు రు 15 లతో సక్రమంగా నడపబడటం లేదని వారే విమర్శిస్తున్నారు. ఇది యెంత సమంజసంగా వుంది ?

MR. SPEAKER:—The question is:—

"That the allotment of Rs. 56,21,000 under Demand XXII—Harijan Uplift, be reduced by Rs. 100."

The motion was declared lost.

A poll was demanded and the House divided thus:

Ayes.

1. Sri T. Nagi Reddi.
2. Sri Pillalamarri Venkateswarlu.
3. Sri H. Hanumantha Rao.
4. Sri K. Venkiah.

25th March 1954]

5. Sri C. Pulla Reddi.
6. Sri G. Bapanayya.
7. Sri C. V. K. Rao.
8. Sri K. Rajagopala Rao.
9. Sri K. Krishna Rao.
10. Sri Vavilala Gopalakrishnaiah.
11. Sri G. Latchanna.
12. Sri P. V. R. Gajapathi Raju.
13. Sri M. Venkata Subba Reddy.
14. Sri M. Veerabhadram.
15. Sri G. Satyanarayana.
16. Sri K. Govinda Rao.
17. Sri G. Yellamanda Reddi.
18. Sri D. Seetharamiah.
19. Sri P. Venkatasiviah.
20. Sri Saka Venkata Rao.
21. Sri T. Lakshminarayana Reddi.
22. Sri G. C. Kondayya.
23. Sri N. V. Rama Rao.
24. Sri K. V. S. Padmanabha Raju.
25. Sri R. Siddanna Goud.
26. Sri K. Venkatakurmi Naidu.
27. Sri V. Sri Krishna.
28. Sri Chandra Ramalingaiah.
29. Sri N. Sivarami Reddi.
30. Sri B. Sankarayya.
31. Sri G. Rama Rao.
32. Sri P. S. Ramachandra Rao.
33. Sri K. Subba Reddi.
34. Sri M. Bapaiah Chowdary.
35. Sri B. Gangayya Naidu.
36. Sri P. Pundarikakshacharyulu.
37. Sri K. Appala Naidu.
38. Sri A. Venkataramaraju.
39. Sri V. Rama Rao.
40. Sri B. Lakshminarasa Raju.
41. Sri P. Rama Rao.
42. Sri G. Anjaneyalu.
43. Sri G. Joseph.
44. Sri M. Narayanaswamy.
45. Sri K. Malakondayya.
46. Sri K. Pattabhiramaiah.
47. Sri N. Venkatayya.
48. Sri G. Suryanarayana.

[25th March 1954

49 Sri S. Kasireddy.
50 Sri D. Lakshmayya.
51 Sri K. Ranga Rao.
52 Sri P. Syamasundara Rao.
53 Sri G. Nageshwara Rao.
54 Sri P. Narasimha Reddi.
55 Sri R. Venkatajagga Rao
56 Sri M. Kune Rao.
57 Sri Kavali Narayana.
58 Sri M. Pentannaidu.
59 Sri Bojja Appalaswamy.
60. Sri S. Vemiah.

Noes.

1. The Hon. Sri T. Prakasam.
2. The Hon. Sri N. Sanjeeva Reddi.
3. The Hon. Sri K. Koti Reddi.
4. The Hon. Sri T. Viswanatham.
5. The Hon. Sri D. Sanjivayya.
6. The Hon. Sri S. B. P. Pattabhirama Rao.
7. The Hon. Sri P. Thimma Reddi.
8. Sri N. Sankara Reddi.
Sri Raja Meka Appa Rao.
10. Sri K. Venkata Shetty.
11. Sri N. Ramabhadra Raju.
12. Sri R. Lakshminarasimham Dora.
13. Sri K. Audinarayana Reddi.
14. Sri [illegible]. V. Ramesam.
15. Sri Pragada Kotaiah.
16. Sri C. Subbarayudu.
17. Sri K. Veeranna Padal.
18. Sri Srungaram.
19. Sri Ch. S. R. V. P. Murthy Raju.
20. Sri A. Venkatramiah.
21. Sri K. Balanarayana Reddi.
22. Sri K. Varadachari.
23. Sri K. V. Vema Reddi.
24. Sri L. Lakshmana Das.
25. Sri T. N. Venkatasubba Reddi.
26. Sri P. Ranga Reddi.
27. Sri Asi Neeladrirao Reddi.
28. Sri K. Ramaiah.
29. Sri Raja Sagi Suryanarayana Raju.
30. Sri Y. V. Krishna Rao.

31. Sri M. Rajeswara Rao.
32. Sri T. Mallayya.
33. Sri P. Venkataswami Reddı.
34. Sri G. Nagabhushanam.
35. Sri P. Satyanarayana Reddi.
36. Sri H. Ramalinga Reddi.
37. Sri P. Sangamnaidu.
38. Sri Raja V. V. Krishnam Raja Bahadur.
39. Srimathi Thamma Kotamma Reddı.
40. Sri B. Ramakrishna Reddi.
41. Sri K. Ramamurthy.
42. Sri D. Basivi Reddi.
43. Sri D. Dasarathararamaiah.
44. Sri K. Chenchurama Naidu.
45. Sri P. Gopalakrishna Reddi.
46. Sri D. Narayana Raju.
47. Sri K. Shanmugam.
48. Sri K. Suryanarayana.
49. Sri T. C. Atchannaidu.
50. Sri H. Satyanarayana Dora.
51. Sri D. Ramabrahmam.
52. Sri K. Adikesavalu Naidu.
53. Sri R. B. V. Sudarsana Varma.
54. Sri M. Doraikannu.
55. Sri P. Gunnayya.
56. Sri P. Venkatasubbayya.
57. Sri Thota Ramaswamy.
58. Sri G. Sivasankara Reddi.
59. Sri S. Narayanappa.
60. Sri K. Santhappa.
61. Sri Ch. Indrayya.
62. Sri K. Venkatanarayana Dora.
63. Sri K. Srinivasulu.
64. Sri K. Ramiah Chowdary.
65. Sri P. Chinnamma Reddy.
66. Sri M. Subba Reddy.

Ayes 60. Noes 66.

The motion was lost.

MR. SPEAKER:—The question is:—

"That the Government be granted a sum not exceeding Rs. 56,21,000 *under Demand XXII—Harijan Uplift."*

[25th March 1954

The motion was carried and the grant was made.

MR. SPEAKER: — The House will now adjourn for lunch and meet again at 3-30 p.m.

The House then adjourned.

(After lunch—3-30 p.m.)

DEMANDS FOR GRANTS FOR FURTHER EXPENDITURE IN THE YEAR 1953-54 (SIX MONTHS).

A.—EXPENDITURE ON REVENUE ACCOUNT.

DEMAND VI—MOTOR VEHICLES ACTS.

THE HON. SRI T. VISWANATHAM: —"On the recommendation of His Excellency the Governor, I move: —

"That the Government be granted a further sum not exceeding Rs. 6,000 *under Demand VI—Motor Vehicles Acts."*

MR. SPEAKER: —"The question is: —

"That the Government be granted a further sum not exceeding Rs. 6,000 under Demand VI—Motor Vehicles Acts."

The motion was carried and the grant was made.

DEMAND VIII—IRRIGATION.

THE HON. SRI T. VISWANATHAM: —"On the recommendation of His Execellency the Governor, I move: —

"That the Government be granted a further sum not exceeding Rs. 9,88,700 *under Demand VIII—Irrigation."*

MR. SPEAKER: —"The motion moved is: —

"That the Government be granted a further sum not exceeding Rs. 9,88,700 under Demand VIII—Irrigation."

* SRI VAVILALA GOPALAKRISHNAIAH:—" Sir I move: "that the further allotment of Rs 9,88,700–under Demand VIII–Irrigation, be reduced by Rs. 100" అధ్యక్షా! దీని మీద 100 రూపాయలకు తగ్గించాలనే కోత తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను. ధానికి కారణం నేను చెప్పవలసిన అవసర్థంలేదు. ఇది ఇరిగేషనుకు

25th March 1954]

[SRI VAVILALA GOPALAKRISHNAIAH.

సంబంధించినదని నేను దానిమీద కొత్త తీర్మానాన్ని తీసుకొనివచ్చాను. పంచవర్ష ప్రణాళికలో చేర్చబడే స్కీములు ఈ సంవత్సరం దాటితే చేర్చబడవు. నందికొండ స్కీమును వెంటనే చేర్చవలెను. ఇప్పుడు దీనిలో చేర్చకపోతే ఇంకా ఆలస్యం అవుతుందనే అనుమానంవుంది. వారు కొత్త బడ్జెట్ తయారుచేసుకునే లోపుగానే మన స్కీమును పంపించవలసిఉంది. దాని విషయంలో మనం ఏకగ్రీవ అభిప్రాయానికి రావలసిన అవసరంఉంది. దీనిమీద ఇంజనీర్సు రిపోర్టుకూడా ఉంది. ఈ సమయం దాటిపోతే కొత్త సంవత్సరంలో ఆగవలసిఉంటుంది."

THE HON. SRI T. VISWANATHAM:—"ఇది సప్లిమెంటరి డిమాండు. ఈ విషయం గోపాలకృష్ణయ్యగారికికూడా తెలుసు. ఇరిగేషన్ స్కీములన్నీ తయారుగావున్నాయి. Government of India కు పంపించడానికి సిద్ధంగాఉన్నాం. మొదట నవంబరులో చేసుకున్న బడ్జెటుకంటె కొంచెంఖర్చు హెచ్చుఅయింది. మిగిలిన 9 లక్షల, 88 వేల 7 వందలకు అడుగుతున్నాం. అందుచేత శ్రీ గోపాలకృష్ణయ్యగార్ని cut motion withdraw చేసుకొని దీన్ని pass చేయమని కోరుతున్నాను."

Mr. SPEAKER:— Cut motion withdraw చేసుకొన్నట్లేనా ?

SRI VAVILALA GOPALAKRISHNAIAH:—"యేదో ఒకవిధంగా కానివ్వండి" (నవ్వు)

MR. SPEAKER:—"The question is:—

"That the further allotment of Rs. 9,88,700 under Demand VIII—Irrigation be reduced by Rs. 100.'

The motion was lost.

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 9,88,700 under Demand VIII—Irrigation."

The motion was carried and the grant was made.

DEMAND IX—HEADS OF STATES, MINISTERS AND HEADQUARTERS STAFF.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 2,58,100 *under Demand IX—Heads of States, Ministers and Headquarters staff."*

MR. SPEAKER:—"The motion moved is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 2,58,100 under Demand IX—Heads of States, Ministers and Headquarters staff."

SRI K. KRISHNA RAO:—I move, Sir, "to reduce the further allotment of Rs. 2,58,100 under demand IX Heads of States, Ministers and Headquarters staff by Rs. 100."

SRI C. V. K. RAO :—"నేను ఈ cut motion ను second చేస్తున్నాను.

" ఈ పద్దుక్రింద అదనంగా దాదాపు 3 లక్షల రూపాయలు ఖర్చు పెట్టాలని కోరుతున్నారు. దీనికి చెప్పేటటువంటి కారణం లోకల్ అడ్మిని స్ట్రేషను, మఫిసల్ చార్జెస్‌క్రింద అని చెపుతున్నారు. కాని దీనిని మొదటి ఆరు నెలలకు ప్రవేశపెట్టిన 62 వేల రూపాయిల పద్దు క్రింద తెలియ చేశారు. ఎప్పుడైతే 3 నెలలకు ఖర్చు నిర్ణయించారో మిగిలిన 3 నెల లకు కూడా నిర్ణయించవలసి ఉంది. తరువాత మిగిలిన 3 నెలలకు కోరినట్లైతే 26 వేల రూపాయలు మాత్రమే అయి ఉండేది. అట్లాకాకుండా 2¼ లక్షల రూపాయలు కావాలని కోరుతున్నారు. ఇది ఒక పెద్ద అవక తవక అని, ప్రభుత్వపు డబ్బు ఖర్చు పెట్టే విధంలో ఇది పెద్ద అవక తవకను తెలియచేస్తోందని నేను విమర్శిస్తున్నాను. దాదాపు 50 వేల రూపా యలు Inspector of Local Boards క్రింద ఖర్చు అవుతోందని దీనివల్ల తెలుస్తున్నది. అదేకాక 6 నెలల బడ్జెటు తీసుకున్నప్పుడు 3 నెలలకని తెలియ చేయడం జరిగింది. మొత్తం 9 కోట్ల రూపాయలు అదనంగా కోరడం అయిందన్న మాట. దాదాపు కోటి రూపాయలు loans and advances క్రింద తీసివేస్తే మిగతా సొమ్మును ఖర్చు పెట్టడానికి పూను కుంటోంది. అంటే ఇది అంతా ఖర్చు పెట్టి ఇప్పుడు ఈ అసెంబ్లీదగ్గరకు వచ్చింది. ఇది పూర్తిగా అవకతవకలతో కూడుకొన్నది. చాలా తెలిసినటువంటి ఆర్థిక మంత్రిగారు ఉన్నారు. దీన్ని Public Accounts Committe ముందు పెట్టాలని కోరుతూ ఇంతటితో ముగిస్తున్నాను. "

SRI K. KRISHNA RAO:—" అధ్యక్షా, ఈ extra establishment కు అదనపు ఖర్చు కావాలన్నారు. అసలు సంగతి ఏమిటో తెలియదు. బడెట్‌లో ఖర్చు చూపించినప్పుడు Secretariat లో Secretaries ఎంత మందో, Assistant Secretaries ఎంతమందో, Gazetted Officers ఎంత మందో,ఎవరెవరిగ్రేడు ఎంతెంతో, వాళ్లకిచ్చే జీతాలెంతెంతో యివన్నీ యివ్వాలి. ఈ వేళ బడ్జెట్ మేము ఒప్పుకుంటున్నామంటే మాకీ సంగతులన్నీ మీరు తెలియపర్చాలి. ఈ details అన్నీ మాకు తెలియాలి. ఎంతమంది ఉద్యోగులు, వారి వారి, scales of pay మొదలగు వివరాలు, యింతకు ముందు యిచ్చేవారు కాని ఈ సంవత్సరం మాకు యివ్వలేదు.

[25th March 1954 [SRI K. KRISHNA RAO]

Chief Secretary కి ఎంత జీతమో సూపరింటెండెంట్లకు ఇచ్చే జీతమెంతో యితర Secretariats ను గూర్చి వివరాలు మాకు చెప్పాలి. హోమ్ డిపార్టుమెంటులో ఎక్కువ జీతాలు, ఇంకొక డిపార్టుమెంటులో తక్కువ జీతాలు మీరు యివ్వవచ్చు. మీ యిష్టంవచ్చిన డిపార్టుమెంటులో ఎక్కువమంది ఉద్యోగస్థులను పెట్టుకోవచ్చు, కాని ఆ వివరాలన్నీ మాకు తెలపాలి. నవాబుల పరిపాలన మాదిరిగా మీరు చేసినదానికల్లా మేము తల వూపే పరిస్థితి వుండకూడదు. మీరు ఈ సంజాయిషీ అంతా Appendix లో ఇచ్చివుండవలసింది. ఆరు నెలల బడ్జెటులో మీరు ఈ వివరాలు యివ్వలేదు. పోనీ అప్పుడు time లేదు, అవకాశంలేదని అన్నారు. ఇప్పుడెందు కివ్వలేదు? మీరావిధంగా చేసుకుపోతూవుంటే మేము అడగకుండా వుంటే ఇదొక సాంప్రదాయము అవుతుంది, దీనిని precedent గా తీసుకుని ఇకముందుకూడా యివ్వకపోవడం జరుగుతుంది. మీరు కొంత మొత్తాన్ని అడిగి తీసుకున్నారు. కాని ఇప్పుడది సరిపోలేదు. కొంతమంది అసిస్టెంటు సెక్రటరీలు ఇన్‌స్పెక్టర్లు కావాలి—అందుకుగాను 10 లక్షలు కావాలంటే వూరికె తల వూపితే మా బాధ్యత ఏమిటి? ఇది ప్రజల సొమ్ము. పన్నులద్వారా వసూలు చేస్తున్నాము. రేపు మళ్లీ పన్నులు వేస్తామంటున్నారు. ఏ పద్దు క్రింద ఎంత ఖర్చు పెడుతున్నారో చెప్పకుండా అదనంగా పన్నులు వేస్తామంటే మేము ఒప్పుకోము—మేము అడిగిన స్టేటుమెంట్లు యివ్వకపోతే మీ బాధ్యత మీరు నిర్వహించడంలేదని చెపుతూ ఈ cut motion ను తీసుకొచ్చాను.’

THE HON. SRI T. VISWANATHAM.—“కృష్ణా రావుగారు చెప్పిన దానిని serious గా తీసుకుంటే చాలా ఎక్కువగా చెప్పవలసి వస్తుంది?”

A HON. MEMBER:—“సి. వి. కె. రావుగారు చెప్పిన దాని మాటేమిటి?”

THE HON. SRI T. VISWANATHAM:—“కృష్ణా గోదావరు లిద్దరు చెప్పినవికూడా అంతే. 1954-55 వ బడ్జెట్ ఒక్కసారి చూడండి. Inspector of Local Boards and Muncipalities పద్దుక్రింద ఖర్చు 8 లక్షలు వుంది. Revised estimate లో 2 లక్షల 50 వేలు అడుగుతున్నామంటే 6 నెలలకు క్రిందటి నవంబరులో ప్యాసుచేసిన డబ్బుగాక మిగిలిన దానికే అడుగుతున్నాము. ఇందులో మేమేమైనా 40 వేలనుంచి 1 కోటి రూపాయలకు పెంచమన్నామా? ఇందులో, మన కృష్ణా రావుగారు చెప్పినట్లు, మీ కళ్లుమూసి చేసేది ఏమీ లేదు. నేను ఇక్కడికి వచ్చాక పూర్వకాలం మోస్తరుగా స్టేటుమెంటు తయారుచేసి అందులో ఎంతమంది ఉద్యోగస్థులు ఏ యే డిపార్టుమెంటులో వున్నారో, శాంక్షనుచేసిన strength ఎంతో ఇటువంటి వివరాలన్నీ తయారుచేసి మీకు సప్లయి చేద్దామనుకున్నాను. కాని మనకు ప్రింటింగ్ ప్రెస్ పెద్దది ఇక్కడికి

[SRI T. VISWANATHAM] [25th March 1954

రాలేదు. అందువల్ల మనకు ముఖ్యంగా కావలసిన కాగితాలు ప్రింటింగు చేయించుకోడానికి కష్టంగావుంది. మనకే కాదు. పెద్ద ప్రింటింగ్ ప్రెస్ వుండి, అన్ని హంగులువున్న చెన్నరాష్ట్ర ప్రభుత్వం వారికే ఇటువంటి స్టేటుమెంటు యివ్వడం కష్టంగా వుంది. ఎంతమంది రాష్ట్రంలో కానిస్టేబుల్సు, ఇన్స్పెక్టర్లు, హెల్తాఫీసర్లు వగైరా ఆఫీసర్లున్నారో ఎంతెంత జీతం తీసుకుంటున్నారో వాటి వివరాలు సప్లయి చెయ్యడం చెన్న రాష్ట్ర ప్రభుత్వంవారికే కష్టమయిపోతే మనం అవన్నీ ఎక్కడ చేయించగలం. అసలు మన బడ్జెటు అచ్చుకూడా అక్కడే అయింది. వాళ్లకు నిర్ణీతమైన staff వుంది. మనకు అదికూడాలేదు. కాని గెజెటులో ఎంతనుంచి ఉద్యోగస్తులు ఆంధ్ర రాష్ట్రానికి వచ్చారో, ఎవరెవరు ప్రమోషన్లమీద వచ్చారో ఒక డిపార్టుమెంటు తర్వాత ఒక డిపార్టుమెంటుకు పేర్లతో సహా అచ్చు వేస్తున్నారు. ప్రింటింగ్ ప్రెస్ పూర్తిగా ఇక్కడికి వచ్చేవరకుకూడా అచ్చువేసుకోడానికి వీలు లేదు. ఆ కారణం చేతనే 1951 వ సం॥పు actuals కూడా అచ్చు వెయ్యడానికి వీలులేకపోయింది. Partition అయిన సంవత్సరం అవడం చేత అసలే వీలులేకపోయింది. దీంటో ద్రోహంగాని, మభ్యపెట్టడంగాని ఏమీ లేదు. నేను మాటకు మాట అనదల్చలేదు. Establishment యొక్క లిస్టు మీకు కావలిస్తే department after department మీ కందరికి గెజెటు రిఫరెన్సులు యిస్తాను. ప్రత్యేకంగా ఎవరిజీతం ఎంతోకూడా కొంత వరకు చెప్పగలను. మనకు 3 వేల రూపాయలకంటె ఎక్కువ తీసుకునే ఉద్యోగి లేడు. బాగా తక్కువ జీతాలే? ఏమిచేస్తారుపాపం. వాళ్ళ అదృష్టం. చెన్నపట్నం ప్రభుత్వంవారు 1952-53 వ బడ్జెటులో చివర Appendix యిచ్చారు. మీకుకూడా ఒక్కొక్క డిపార్టుమెంటులో ఎంతమంది పెద్ద ఉద్యోగస్తులు, ఎంతమంది చిన్న ఉద్యోగస్తులున్నారో వాళ్ల జీతాలెంతెంతో ఈ వివరాలన్నీ తరువాత సప్లయిచేస్తాము. సంవత్సరం పైచిలుకుకు 8 లక్ష లయినప్పుడు 6 నెలలకు 2 లక్షలు మాత్రమే అడుగుతున్నాము."

SRI C. V. K. RAO:—"ఒక clarification అడుగుతున్నాను. Board of Revenue అంతటికీ కలిపి 6 నెలలకు 1 కోటి 25 లక్షలైతే Inspector of Municipal Councils and Local Boards establishment కు మాత్రము దాదాపు 3 లక్షలు ఎందుకు కావలసి వచ్చిందో చెప్తారా?"

THE HON. SRI T. VISWANATHAM:—"Exact గా comparison చూడాలి. Inspector of Local Boards and Municipal Councils కు Headquarters లోనేగాక muffasil లో ఖర్చులుకూడా ఈ పద్దులో కలిసివుంటాయి. మీకు వివరాలు కావలిస్తే యిస్తాను."

MR. SPEAKER:—"The question is:—

That the further allotment of Rs. 2,58,100 under Demand IX be reduced by Rs. 100."

25th March 1954]

The motion was lost.

MR. SPEAKER :—"The question is :—

That the Government be granted a further sum not exceeding Rs. 2,58,100 under Demand IX—Heads of States, Ministers and Headquarters staff."

The motion was carried and the grant was made.

DEMAND X—STATE LEGISLATURE.

THE HON. SRI T. VISWANATHAM :—"On the recommendation of His Excellency the Governor, I move :—

That the Government be granted a further sum not exceeding Rs. 1,79,400 under Demand X—State Legislature."

MR. SPEAKER :—"The motion moved is :—

"*That the Government be granted a further sum not exceeding Rs. 1,79,400 under Demand X—State Legislature.*"

* SRI VAVILALA GOPALAKRISHAIAH :—" Sir, I move, that the further allotment of Rs. 1,79,400 under Demand X – State Legislature, be reduced by Rs. 100 " అధ్యక్షా! నేను దీనికి 100 రూపాయలు తగ్గించాలని కోత తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను. ఆంధ్రరాష్ట్రం యేర్పడి యిప్పటికి 6 నెలలు అయినది. ఆంధ్ర రాష్ట్రం యేర్పడినతరువాత ఆలస్యంగా ఈ శాసనసభ సమావేశమైంది. కాని యేర్పాట్లేమీ సరిగాలేవు. శాసన సభలో answer లు యిచ్చేటందుకుగాను ప్రశ్నలను శాసన సభ్యులము అందరం చాలా ప్రశ్నలు పంపించాం. మొదట శాసనసభా సమావేశంలోమాత్రం ఈ ప్రశ్నలనుగురించి మేము అడగనెలేదు. ఎందుకంటే అదే ప్రథమ సమావేశం. ప్రశ్నలు రావటం అవేమో సెక్రటేరియట్‌కి వెళ్ళడం అప్పటికి సాధ్యమవ్వదు కనుక అడగలేదు. మేము పంపిన ప్రశ్నలకు, సమాధానాలు సరిగా రావడంలేదు. తేలికైన మామూలు ప్రశ్నలకు మాత్రం జవాబులు త్వరగావస్తున్నాయి. చాలా ముఖ్యమైన పెద్ద ప్రశ్నలకు, అంటే కొంచెం information ముఖ్యమైనది యివ్వవలసివుంటే, అవి ఇంతవరకూ రాలేదు. చాలా ముఖ్యమైన information రావలసినవి, ఎంతో ముఖ్యమైన సమస్యలకు సంబంధించినవి అయితే అవన్నీ pending లో ఆలా ఉంచబడుతున్నాయి. దీనికంతకు ఎక్కడో పొరపాటు జరుగుతోంది. ఈ విషయమై Legislature Secretariat లో అడిగితే, 'మాకు వచ్చిన ప్రశ్నలన్నిటిని గవర్నమెంటు Departments కు జవాబులకోసం పంపుతున్నాము, జవాబులు వచ్చిన వాటినన్నింటిని వరసగా పెడుతున్నాము, అన్నారు'. అలాగయితే గవర్నమెంటు సెక్రటేరియటులోనే ఈ ఆలస్యం

SRI V. GOPALAKRISHNAIAH] [25th March 1954

జరుగుతోం 'న్న మాట. నేను ఈ విషయమై Legislature Secretariat లో అడగడానికి వీలుంటుందిగాని, గవర్నమెంటు సెక్రటేరియటులో నేను అడగడానికి వీలుండదు. Government Secretariat నుంచి ప్రశ్నలకు జవాబులు మామూలువాటికి వస్తున్నాయి. కాని తీవ్రమైన, నిజం తెలవలసిన, సమస్యలనుగురించి బాగా లోపలకు చొచ్చుకుపోయే సమస్యనుగురించి సరియైన జవాబు రాక చిన్న జవాబు ఒకటి జనరల్‌గాఉండేలాగ వస్తుంది. మొత్తంమీద ప్రశ్నలకు జవాబులు సరిగా రావడంలేదు. ప్రశ్నలకు సరైన జవాబులు రాకపోతే ఇంక short notice questions పంపడం ఎందుకు? ప్రశ్నలుపంపి వీం ప్రయోజనం ఏమిటి ? ఈ ఆలస్యంఅంతా గవర్నమెంటు సెక్రటేరియటులోనే జరుగుతోంది. ఎందుకు జరుగుతోంది అంటే రాష్ట్రం క్రొత్తగా యేర్పడినది, ఇంకా records సర్దుకోలేదు, అని అంటున్నారు. ప్రశ్నలకు సరైన information రావటంలేదు. అన్ని ప్రశ్నలకు పూర్తిగా జవాబులు యివ్వడానికి, వాటిని పెండింగ్‌లో ఉంచకుండా త్వరలో జవాబులు యివ్వడానికి వెంటనే తగుచర్యలు తీసుకోవాలి. ఈ విషయంగురించి నేను 6 నెలల బడ్జెటు సమావేశంలో చెప్పలేదు. ఎందువల్లనంటే అప్పటికి ఒక సమావేశం మాత్రమే అయింది. ఈ సమావేశానికికూడా ముఖ్యమైన ప్రశ్నలకు జవాబులు ఎమీరాలేదు. అందువల్ల యిప్పుడు చెప్పవలసివచ్చింది. అందువల్ల ముఖ్యమైన ప్రశ్నలకు సరైన సమాధానములు వెంటనే వచ్చేటట్లు చూడాలని చెప్తున్నాను."

The motion was duly seconded.

THE HON. SRI T. VISWANATHAM:— "అధ్యక్షా! ఈ Supplementary Demands క్రింద Legislatur Secretariat లోని Library కి పుస్తకాలు కొనడానికి, steel racks కొనడానికి, మీరు మాట్లాడేవి మామటుకు మేముమాట్లాడేవి మీకు వినిపించడానికిగాను installation of mikes కు ఆఫీసులోని, furniture కు, వాటి repairs కు, తరువాత ఎలెక్షన్సుకు, ఈ ఎలెక్షనులో minor items కొరకు మనం కొంత ఖర్చు పెడతాము. వీటికి Central Government వారు యివ్వనే యిస్తున్నారు. ఇవి Supplementary Demands లోనివి. వావిలాల గోపాలకృష్ణయ్యగారు, ప్రశ్నోత్తర సమస్యలమీద ఉపన్యాసంచేశారు. నేను దీనిపై ప్రత్యుత్తర మహోపన్యాసం చేయక్కరలేదనుకుంటాను. ఈ విషయంలో నేను చెప్పడానికి మిగిలిందేమీ లేదు. ప్రశ్నోత్తరముల విషయమై మీరు చెప్పింది, మిగతా మంత్రులంతా కూడా వింటున్నారు. ప్రశ్నలకు జవాబులు సరిగా త్వరలోవచ్చునట్లు వారు చేస్తారని నేను అనుకుంటున్నాను. దీనిని మంత్రులు గమనించారని అనుకుంటున్నాను."

SRI VAVILALA GOPALAKRISHNAIAH:— "మంత్రులు కనుక దీనిని గమనించినట్లైతే నేను నా cut motion ను withdraw చేసుకుంటున్నాను."

25th March 1954]

MR. SPEAKER:—"The question is:—

That the further allotment of Rs. 1,79,400 under Demand X—State Legislature be reduced by Rs. 100."

The motion was lost.

MR. SPEAKER:—"The question is:—

That the Government be granted a further sum not exceeding Rs. 1,79,400 under Demand X—State Legislature."

The motion was carried and the grant made.

DEMAND XII—ADMINISTRATION OF JUSTICE.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

That the Government be granted a further sum not exceeding Rs. 1,19,700 under Demand XII—Administration of Justice."

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 1,19,700 under Demand XII—Aministration of Justice."

The motion was carried and the grant was made.

DEMAND XIV—POLICE.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

That the Government be granted a further sum not exceeding Rs. 100 under Demand XIV—Police."

MR. SPEAKER:—"The motion moved is:—

That the Government be granted a further sum not exceeding Rs. 100 under Demand XIV—Police."

SRI C. PULLA REDDI:—(Point of Information) " ఇపుడు కర్నూలులో Police Department క్రింద ఈ మధ్య కొంచెం ఖర్చు పెరిగింది. ఇక్కడ ఒక Urban District కొత్తగా ఏర్పాటు చేశామని చెప్పారు. దానికిగాను 80 లక్షల రూపాయలు ఖర్చు చేయబడ్తాయన్నారు కొత్త Urban District యేర్పాటుచేస్తే ఉద్యోగస్థులను కర్నూలుకు మార్చటమే కదా, అలాంటప్పుడు 80 లక్షల రూపాయలు ఎలా ఖర్చుయిందో మాకు బోధపడడంలేదు. కొంచెం బోధపరచాలని కోరుతున్నాను. "

[25th March 1954

THE HON. SRI N. SANJEEVA REDDI :—" ఇక్కడ కర్నూలు లో City కి గాను 3 క్రొత్త స్టేషన్లు పెట్టారు. కొత్త Police Urban District ఒకటి ఏర్పాటు చేశాము. అందువల్ల యింకా ఒకరిద్దరిని లేక 3 గురు D. S. P. లను వేసుకోవలసి వచ్చింది. దానికిగాను కొంతమందికి promotion యివ్వవలసి వచ్చింది. కొంతమంది Constables ను క్రొత్తగా recruit చేయవలసి వచ్చింది. కనీసం 3 స్టేషన్లకు కలిపి 100 మంది Constables ను నియామకం జరిగింది. వారికి జీతాలకోసం కొంతడబ్బు ఖర్చవుతుంది. కొంతమంది కొత్త Constables కు Traffic training యివ్వవలసి ఉంది దానికి కొంత ఖర్చవుతుంది. D.S.P. లకు జీతాలు యింకను ఈ విధంగా ఖర్చు అవుతుంది."

SRI K. KRISHNA RAO :—" అధ్యక్షా! ఈ Constables ను చాలా మందిని ఇతర డిస్ట్రిక్టునుంచికూడా ఎందుకు తీసుకువచ్చారు ? ఈ కర్నూలు జిల్లాలోని పోలీసులు ఎందుకు పనికిరాలేదు ? వాళ్లు మళ్లీ వెనకకు వెళ్తామంటె, పంపుతారా ? ఈ విషయం తెలియజెస్తారా ? "

THE HON. SRI N. SANJEEVA REDDI :—" Police Constables ను యిప్పటికి కొన్ని ఇతర జిల్లాలనుండి తీసుకురావడం జరిగింది. ఎందువల్లనంటే, ఇతర జిల్లాలలోని headquarters లోని Police Constables కు కొంచెం Traffic Service తెలిసి ఉంటుంది. వాళ్లను 6 నెలలో ఒక సంవత్సరమో తాత్కాలికంగా ఉంచడానికి మాత్రమే తీసుకొచ్చాము. ఈ కర్నూలులో Traffic Service కని చెప్పి కొంతమంది temporary చెయడం కాని వారి emoluments తగ్గించడంకాదు కొత్తవాళ్లకు training యిస్తున్నాము. వారికి training అయిన తరువాత వీరిని వెనుకకు పంపివేస్తాము. వారిని వెనుకకు పంపమని కొంత కాలమైన తరువాత అడిగితే పంపివేస్తాము. ఈలోగా పంపడానికి వీలుండదు. వారికి training అయిపోయిన తరువాత వారిని వెనుకకు తప్పకుండా పంపివేస్తాము. Boundary districts అంటె కడప, అనంతపురం, చిత్తూరు, జిల్లాలనుంచి, ఒక్కొక్క district నుంచి సుమారు, 30 40 మందిని తీసుకురావలసి వచ్చింది. ఎందువల్లనంటే యితర జిల్లాలలోని headquarters లో ఉన్నవాళ్లైతే కొంచెం Traffic Rules తెలుసును కనుక వారిని తీసుకురావలసివచ్చింది. ఈ కొత్తవాళ్లకు training అయిపోతే వారిని సాధ్యమైనంత త్వరలో పంపివేయడానికి ప్రయత్నం చేస్తాము. ఇలాగ వాళ్లని temporary గా తీసుకు వచ్చినందుకుగాను వారికి additionalగా కొంత డబ్బు నెలకు యింత అని చెప్పి యివ్వాలని ఆలోచిస్తున్నాము. 6 నెలలలో వీరిని మరల వెనుకకు పంపడానికి వీలవుతుంది. వీరిని సాధ్యమైనంత త్వరలో వెనుకకు పంపడానికి ప్రయత్నిస్తాము."

SRI V. SRIKRISHNA :—"అక్కడ తగ్గినంత కదా ఇక్కడ పెరిగింది. అటువంటప్పుడు extra expenditure ఎందుకు అయినది ?"

25th March 1954]

The HON. SRI N. SANJEEVA REDDI :— "వైపుప్ట లక్ష్మి హెచ్చుతుంటాయి. Additional staff ఇచ్చింది."

SRI K. KRISHNA RAO:— I move " that the further allotment of Rs. 100 under Demand XIV—Police be reduced by Rs. 100-" "సంజీవరెడ్డిగారు చెప్పింది నాకు కొంచెం అర్థం అయింది. చిన్న చిన్న ఉద్యోగస్థులు దగ్గరవాళ్లను transfer చేస్తే బాగుంటుంది అంటున్నారు. దగ్గర వాళ్ళయితే నయం; ఎక్కడో distance లో వున్నవాళ్ళను తెచ్చి దానికన్న గెజెటెడ్ ఆఫీస్ట్ అయినా సరవాలేదు. కాని చిన్న వుద్యోగులను, చాలా దూరాలనుంచి తెచ్చి సరాయి వాళ్ళ వుంచుకుంటె వాళ్లని యిబ్బందులకు లోనుగావించడమే. అందుకొఱకు cut motion యిచ్చాను. నెల్లూరు జిల్లాలో వుండె District Police Office గుమాస్తాల విషయంలో కొన్ని విషయాలు బయటకు వస్తున్నవి. వారిలో కొందరు Public Service Commission pass పూర్తి అయిన వాళ్లను probation పూర్తి అయిన వాళ్ళను, D. P. O. లలో పనిచేస్తూవుండె వాళ్ళను యిక్కడికి transfer చేసి, వారిని temporary గుమాస్తాలుగా నియమించినట్లు తెలుస్తూంది. ఒకసారి Public Service Commission చే select చేయబడి, probation complete అయిన వారిని sudden గా temporary గుమాస్తాలుగా తక్కువ జీతంతో, గ్రేడ్లు లేకుండా వుండే 9 (a) (1) గుమాస్తాలుగా ఎట్లా తీసుకు వచ్చారో తెలియకుండా వున్నది. సాధారణంగా ఒక మనిషి probation complete చేస్తే శిలాశాసనం మాదిరి వారిని సామాన్యంగా మార్పడం జరగదు. కాని యీ విధంగా permanent వారిని, temporary clerks గా మార్చి వీళ్ళను తిరిగి lowest grades లోకి ఎట్లా తీసుకు వస్తున్నారో తెలియడం లేదు. అటువంటిది జరుగకుండా చూడా లని నేను cut motion యిచ్చాను."

The motion was duly seconded

THE HON. SRI N. SANJEEVA REDDI:—"దగ్గర వాళ్లనే వేయాలి అన్నారు ఈ జిల్లాలోని వాళ్లనె వేయడానికి అభ్యంతరం ఏమిలేదను కుంటాను. మార్కాపురం, ఆదోని ఈ జిల్లాలోనివే. మార్కాపురం నుంచి ఆదోని మార్చే బదులు అనంతపురంనుంచి మారిస్తేనే దగ్గరగా వుంటుంది. ఏమైనా యిది Temporary యే. Town Stations లో అనుభవం వున్న వాళ్ళు అయితే కొంచెం advantageous గా వుంటుంది. అందుచేతనే 30 మందికి మించకుండాs urrounding districts నుంచి తెచ్చాము. వీళ్ళను కూడాకొరితే, trained వాళ్ళు వచ్చిన తరువాత, వాళ్ళచోట్లకు వాళ్లను పంపి వేస్తాము. Promotions గురించి ఆయన చెప్పినదానికి off hand గా నేను ఏమిచెప్పలేను. Lower grades లోకి ఎట్లా వేస్తారనేది నాకు తెలియకుండా వున్నది. కృష్ణరావుగారు నా నోటీసుకు తీసుకువస్తే విచారిస్తాను."

[25th March 1954

THE HON. SRI T. VISWANATHAM:—"Cut motion ను withdraw చేసుకోవాలి అని ప్రార్థిస్తున్నాను."

MR. SPEAKER:—"The question is:—

"*That the further allotment of Rs.* 100 *under Demand X IV—Police be reduced by Rs.* 100."

The motion was lost.

MR. SPEAKER:—"The question is:—

That the Government be granted a further sum not exceeding Rs. 100 under Demand XIV—Police."

The motion was carried and the grant was made.

DEMAND XV—EDUCATION.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

That the Government be granted a further sum not exceeding Rs. 7,69,200 *under Demand XV—Education.*"

"ఇందులోకూడా ఇదివరకువున్న services అదనంగా అప్పుడు calculation సరిగ్గా లెకపోవడంవల్ల ఎక్కువైనది. ఇందులో ఏమి కొత్తలేదని చెబుతున్నాను. అంతా explanations లో వ్రాసివున్నాము. అయితే ఒక Item మాత్రం కొత్తది వున్నది. ఢిల్లిలో Andhra Association వారు ప్రత్యేకంగా ఆంధ్రుల కొసం ఒక స్కూలు అక్కడ కడుతున్నారు. కాబట్టి ఒక లక్ష రూపాయిలు దానికి grant ఇచ్చాము. మిగతావి అన్నీ పాతవే.

MR. SPEAKER.-' The motion moved is:-"That the Government be granted a further sum not exceeding Rs. 7,69,200 under Demand XV—Education."

SRI C. V. K. RAO :—" ఢిల్లీలో ఆంధ్రులకువుండే పాఠశాల గురించి లక్ష రూపాయలు ఖర్చు పెడుతున్నాం అన్నారు. ఇది Extra Jurisdiction అవుతుందని అంటున్నాను. రెండవది, కేంద్ర ప్రభుత్వం వున్నచోట ఆంధ్రులను నిర్లక్ష్యం చేశారా అనిపిస్తుంది. ఈ స్కూలు ఉద్యోగులకు, వారి బిడ్డలకు అయివుంటుంది. వారికి Central Government ఖర్చు పెట్టవలసి వుండగా మనం grant యివ్వడం సబబేనా అంటున్నాను. మంత్రులు తమ influence ఉపయోగించి యితరుల దగ్గరనుంచి చందాలు వసూలుచేసి అక్కడ ఆంధ్రులకు అందచేయవచ్చును. ఈ పద్ధతి సబబైనదేమో మంత్రిగారివి సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

25th March 1954]

THE HON. SRI N. SANJEEVA REDDI:—" నేను, ముఖ్య మంత్రిగారు చెప్పిన పొరపాటు జరిగింది. ఫిజీలో ఆంధ్రుల పిల్లలకు తెలుగు చెప్పుకునేటందుకు తెలుగు స్కూలు లేదు. ఈ మధ్య అక్కడ వుండి స్కూళ్ళు Members of Parliament అందరూ కలిసి చందాలు పోగుచేసి వసూలుచేశారు. మంచి చోట స్థలం సంపాదించినారు. ప్రస్తుతం వరకు లేచి నిలిచిపోయింది. చందాలు వసూలు చేయడానికి వీలులేదని ముఖ్యమంత్రిగారిని అడుగుదామని వచ్చారు. ఒక లక్ష రూపాయలు ఇచ్చినట్లు foundation వేయించాను. కొంతవరకు encourage చేసినట్లు అవుతుందని, building పూర్తికాకపోయినా, మన sympathy, support వ్యక్తపరచడానికి ఒక లక్ష రూపాయలు మాత్రం. వారు అడిగినదానికి ముఖ్య మంత్రిగారు కూడా ఆలోచించి ఇస్తే బాగుంటుంది అని ఆ విధంగా చేశాము. private influence మీద చందాలు వసూలుచేస్తే బాగుంటుందని అన్నారు. అది పూర్తిగా reverse. ఆ రకంగా చేయడం wrong policy. అలా కాకుండా మీరు అంతా అంగీకరించి మరొక లక్ష యిస్తే బాగుంటుందని అంటారని అనుకున్నాను. మంత్రిగా వున్నప్పుడు ఏది చేసినా మంత్రిగానే అవుతుంది. Non మంత్రిగా కాదు. Person is the same. దీనివల్ల ఫిజీలోవుంటె ఆంధ్రులందరు చదువుకొనేందుకు స్కూళ్లను కట్టించే విషయములో encourage చేసినట్లు అవుతుంది. అందరు బలపరుస్తారని ఆశిస్తున్నాను. వారు చదువుకునేందుకు స్కూలు కట్టుకునె విషయంలో encourage చేసినట్లు అవుతుంది; అందరూ బల పరుస్తారని కోరుతున్నాను.

SRI C. V. K. RAO:—" మంత్రిగారు చెప్పినదాన్నిబట్టి ఒక లక్ష రూపాయలు చాలదు అని తెలుస్తోంది. Central Government వారిని ఎక్కువ Grant యిమ్మని ఎందుకు అడుగకూడదు.

THE HON SRI N. SANJEEVA REDDI:- "అది Association వాళ్లు చెస్తారు; మనం కాదు."

*SRI VAVILALA GOPALAKRISHNAIAH:— " ఇది మంచిదెనని నేను అభిప్రాయపడుతున్నాను. ఇటువంటి associations చాలా చోట్ల వున్నాయి. మద్రాసు గవర్నమెంటులో వుండగా అడిగినప్పుడు మిగతా Associations వారికి యిచ్చారు. కాని ఆంధ్రులకు యివ్వ లేదు. ఆ రోజుల్లో ఆంధ్రుల స్థితి తెలుసు. ఫిజీఐలెండ్స్‌లోను, బర్మాలోను, South Africa లోను ఆంధ్రులు అడిగారు. వీళ్లందరికి పెద్ద మొత్తాలు యివ్వాలి అని నేను అనడంలేదు. ఆంధ్రులకు ఒక రాజ్యం వచ్చింది. కాబట్టి అప్యాయత, సోదరత్వం కనబరుస్తూ చిన్న మొత్తాలుగా యిచ్చినా గవర్నమెంటు recognition యిచ్చినట్లు అవుతుంది. అందుచేత ఈ విషయంలో యితర సంఘాలనుకూడా గుర్తులో వుంచుకోవాలి అని కోరు తున్నాను.

[25th March 1954

THE HON. SRI T. PRAKASAM:—"ఢిల్లీలో చాలా కాలంనుంచి ఆంధ్రులు ఎక్కువ మందిగా వుంటూ వచ్చారు. వాళ్ళు యెక్కువ మందిగా వున్నప్పుడు కొంతమంది సహాయముతోటి ఒక కట్టడం యేర్పాటు చేసుకోవాలని చెప్పి ప్రయత్నం చేసుకున్నారు. దుర్గాబాయమ్మగారు పెండ్లి చేసుకోక పూర్వము ఆమె విరివిగా చందాలు వసూలు చేయడానికి ప్రయత్నం చేసింది. ఆమె చేసిన ప్రయత్నాలువల్ల డబ్బు యేమి వసూలుకాలేదు. అసలు ఢిల్లీలోని ఆంధ్రుల స్థితి ఆలోచించినట్లయితే దిక్కులేని ప్రజలలాగ కనపడుతూవుండేవారు యిప్పటివరకుకూడా. ఆమెకు వివాహం అయిపోయిన తరువాత చందాల కోసం తిరగడానికి అవకాశం లేకుండా పోయింది. స్కూలుకు డబ్బు వసూలుకు ఇంత బ్రహ్మాండమైన ప్రయత్నం చేసేకి, తడకలతోటి తాటాకుల పాకలు వేసుకుందర్రా అని చెప్పేవాడిని నేను. అటువంటి వారను నేను యీ రోజున మీతోకూడా యిక్కడ వుండడం తటస్థపడడంచేత వాళ్ళు ఏదో గ్రాంటు కావాలని అడిగితే మేము ఆ విషయంబాగా ఆలోచించాము. వెనుకా ముందూ అంతా బాగా ఆలోచించి వాళ్ళకు యిస్తే అది మనకోసం మనకు యిచ్చుకున్నట్లుగా భావించుకొని యిస్తున్నాం. మనకుకూడా వాళ్ళతో ఎన్నో పనులు వున్నాయి. ఇందులో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు నందికొండ ప్రాజెక్టుగురించి పట్టుదలగా వున్నారని అందరికి తెలుసు. ఏ పని కావాలని ఢిల్లీకి పోయినా మనం వాళ్లను అడిగినప్పుడు మన పని చేస్తారని ఆశకూడా వుండింది. అందుచేత సంజీవరెడ్డిగారు నన్ను తీసుకువెళ్లి వాళ్ళు కట్టిన సగం బిల్డింగు చూపించారు. ఢిల్లీగురించి నాకు చాలా కాలంనుంచి, అంటె మీలో చాలమంది పుట్టకపూర్వంనుంచి తెలుసు. ఢిల్లీలో నక్కలమోత యిప్పటికికూడావుంది. ఈ రోజుకూడా వినిపిస్తూవుంటాయి. రాత్రిపూట నక్కలు వాయిద్యము చేస్తూవుంటాయి. అక్కడవారు గవర్నమెంటు దగ్గరనుండి స్థలం సంపాదించుకున్నారు. అక్కడ మన ఆంధ్రులకు స్థలం దొరికిందంటే ఆశ్చర్యపోయాను. ఆ స్థలం బాగు చేసుకున్న తరువాత అనేకమంది పోటీకి వచ్చారు. మనకందరకు యిప్పుడు ఆంధ్రదేశానికి అంత పెద్ద కట్టడం వుంటుందికదా, ప్రోత్సాహం యివ్వాలని అనుకున్నాం పాపం! ఆ కట్టడాన్ని సగం కట్టి ఆపివేశారు. కొంతదూరం వచ్చిన తరువాత చూచి అటువంటి సంస్థకు ఎంత డబ్బయినా యివ్వవచ్చునని ఆలోచించి యెక్కువ యివ్వలేము కాబట్టి ఒక లక్ష రూపాయలు మాత్రం గ్రాంటు యివ్వదలచాము. అటువంటి సంస్థలకు లక్ష రూపాయలు యివ్వడం వల్ల మనకు వచ్చిన నష్టం యేమీలేదు.

"అందులో ఢిల్లీలో అరవ సంస్థలు ఎన్నో వున్నాయి. అక్కడ చిన్నలు పెద్దలు అరవవారు మీటింగులు పెట్టుకుని ఎంతోమంది వారి అరవదేశంలో వున్నమోస్తరుగా వుత్సవాలుచేస్తారు. అందుచేత మనఆంధ్రులు ఆరంభించిన ఆకట్టడానికి ప్రోత్సాహం యివ్వవలసిన విధి మనదికాబట్టి చేశాముకాని వారికి

25th March 1954] [SRI T. PRAKASAM]

ప్రత్యేకంగా [illegible] ... నా [illegible]"

TEMPORARY CHAIRMAN (SRI G. NAGABHUSHANAM) — The question is:—

That the Government be granted a further sum not exceeding Rs. 7,69,200 under Demand XV—Education.'

The motion was carried and the grant was made.

DEMAND XVI—MEDICAL.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"*That the Government be granted a further sum not exceeding Rs.* 3,90,600 *under Demand XVI—Medical.*"

At this stage Mr. Speaker resumed the chair.

MR. SPEAKER:—"The question is:—

"*That the Government be granted a further sum not exceeding Rs.* 3,90,600 *under Demand XVI—Medical.*"

The motion was carried and the grant was made.

DEMAND XVII—PUBLIC HEALTH.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"*That the Government be granted a further sum not exceeding Rs.* 7,26,000 *under Demand XVII—Public Health.*"

MR. SPEAKER:—"The question is:—

"*That the Government be granted a further sum not exceeding Rs.* 7,26,000 *under Demand XVII—Publice Health.*"

The motion was carried and the grant was made.

DEMAND XIX—VETERINARY.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"*That the Government be granted a further sum not exceeding Rs.* 1,93,900 *under Demand XIX—Veterinary.*"

[25th March 1954

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 1,43,900 under Demand XIX—Veterinary."

The motion was carried and the grant was made.

DEMAND XXII—HARIJAN UPLIFT.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 11,77,600 under Demand XXII—Harijan Uplift."

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 11,77,600 under Demand XXII—Harijan Uplift."

The motion was carried and the grant was made.

DEMAND XXIV—CIVIL WORKS—WORKS.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 29,19,100 under Demand XXIV—Civil Works."

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 29,19,100 under Demand XXIV—Civil Works."

The motion was carried, and the grant was made.

DEMAND XXVI—CIVIL WORKS—GRANTS-IN-AID.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 32,16,500 under Demand XXVI—Civil Works—Grants-in-aid."

MR. SPEAKER:—"The motion moved is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 32,16 500 under Demand XXVI—Civil Works—Grants-in-aid."

SRI K. KRISHNA RAO:—"I move:—

"That the further allotment of Rs. 32,16,500 under Demand XXVI—Civil Works—Grants-in-aid be reduced by Rs. 100."

25th March 1954]

"ఈ Demand ను [illegible] 1921 [illegible] పెద్ద సంఖ్యలో [illegible] ప్రభుత్వం [illegible]. ఇప్పుడు [illegible] ప్రభుత్వం [illegible]. [illegible] చేయడానికి. [illegible] ప్రాంతాలలో రోడ్లు [illegible] రోడ్లు [illegible]. ఇదే [illegible] జరుగుతూ ఉన్నాయి. చాలా గ్రామాలకు [illegible] రాష్ట్రంలో [illegible]. [illegible] అనేకచోట్ల [illegible] లో దిగి పోవలసి వుంటుంది. కాని [illegible] చాలా [illegible]. [illegible] గ్రామాలకు కాదు రోడ్లు [illegible]. [illegible] రోడ్లు నిర్మించేది. రైతులు [illegible], ఆ గ్రామాలకు అట్టి పోరాటములను [illegible] అనువుగా వుండేందుకు రోడ్లు నిర్మించవలసి [illegible]. [illegible] పోరాటాలు జరిగిన [illegible] రోడ్లు [illegible]. అలాగే [illegible] అవసరాలను అనుసరించి రోడ్లు నిర్మాణానికి డబ్బును గ్రాంటు [illegible] నా ఉద్దేశం."

MR. SPEAKER:—"Motion moved:—

"That the further allotment of Rs. 32,16,500 under Demand XXVI—Civil Works—Grants-in-aid be reduced by R. 100."

SRI C. V. K. RAO:—" 15 లక్షల వరకు కొరాదు. కాబట్టి అదనముగా రెండులక్షలకుపైగా కొరాదు. ఇప్పుడు గ్రాంట్సు ఇచ్చారన్న మాట. రోడ్లు వేయుటకు, బ్రిడ్జిలు కట్టుటకు ఇచ్చుట మంచిదే. దరిదాపులేని కాకినాడ మునిసిపాలిటి గ్రాంటు కోరినప్పుడు ఇవ్వకుండా చేశారు. కాకినాడలో సగముసగము కట్టిన రోడ్లకు బ్రిడ్జిలకు ఏమైనా కేటాయిస్తే మంత్రిగారి ఉద్దేశాన్ని నేను హర్షించుతాను. అసలుకు మించి రెట్టింపు ఖర్చు పెడుతూ ఉన్నాం."

THE HON. SRI T. VISWANATHAM:—"క్రిష్ణారావు గారు చెప్పే పాయింటు ఇప్పుడు చెసిందికాదు. కొన్ని డిస్ట్రిక్టు బోర్డులలో చాలా deficit లు వచ్చాయి. ఈ గవర్నమెంటు వచ్చినతరువాత, మన District Board employees జీతాలు బాకీలు చెల్లించవలసి వచ్చింది. అందుకొసం District Board లకు కొన్ని గ్రాంట్సు యివ్వవలసి వచ్చింది. Famine relief కు అనేక గ్రాంటులు యివ్వవలసి వచ్చింది. గోదావరి floods వల్ల ఏర్పడిన నష్టంవల్ల కొంతఖర్చు అయింది. కాకినాడకు యేమి ఇవ్వలేదని చెప్తూఉన్నారు. కాకినాడంత ముఖ్యపట్టణాన్ని ఎందుకు వదలిపెట్టామో తెలియకున్నది. దాని అవసరాన్నిబట్టి ఒకవేళ అందులో include కాకపోయినా, ఇప్పుడైనా చేస్తారని చెపుతున్నాను."

SRI T. LAKSHMINARAYANA REDDI ;—"Famine contractors కు డబ్బు ఇవ్వబడలేదు. వాండ్లకు దానిని ఇప్పించుతారా?"

[25th March 1954

THE HON. SRI T. VISWANATHAM :— "Famine Works — sanction ఇంకా అదనముగ రెండులక్షల డెబ్బయి వేలు అయి [illegible] appropriation చేయవలసి వచ్చింది. మనకు [illegible] District Board లకు గ్రాంటు ఇవ్వవలసి వచ్చింది."

MR. SPEAKER:—"The question is:—

"That the further allotment of Rs. 32,16,500 under Demand XXVI—Civil Works—Grants-in-aid be reduced by Rs. 100."

The motion was lost.

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 32,16,500 under Demand XXVI—Civil Works—Grants-in-aid."

The motion was carried, and the grant was made.

DEMAND XXVII—ELECTRICITY.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 3,20,800 under Demand XXVII—Electricity."

This is a provision for transfer to the depreciation fund.

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 3,20,800 under Demand XXVII—Electricity."

The motion was carried and the grant was made.

DEMAND XXVIII—FAMINE.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"That the Government be granted a further sum not exceeding Rs. 21,31,800 under Demand XXVIII—Famine."

25th March 1954]

MR. SPEAKER:— The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. [illegible] under Demand XXVIII—Famine."

The motion was carried and the grant was made.

DEMAND XXIX—PENSIONS.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"*That the Government be granted a further sum not exceeding Rs. 1,63,000 under Demand XXIX—Pensions.*"

MR. SPEAKER:—"The question is:—

"That the Government be granted a further sum not exceeding Rs. 1,63,0C0 under Demand XXIX—Pensions."

The motion was carried and the grant was made.

DEMAND XXX—STATIONERY AND PRINTING.

THE HON. SRI T. VISWANATHAM:—"On the recommendation of His Excellency the Governor, I move:—

"*That the Government be granted a further sum not exceeding Rs.* 3,66,600 *under Demand XXX—Stationery and Printing.*"

MR. SPEAKER:—"The motion moved is:—

"That the Government be granted a sum not exceeding Rs. 3,66,600 under Demand XXX—Stationery and Printing."

SRI VAVILALA GOPALAKRISHNAIAH:—"I move:—

"That the further allotment of Rs. 3,66,600 under Demand XXX—Stationery and Printing be reduced by Rs. 100."

" నేను దీనికి నూరురూపాయలు తగ్గించడానికి కోత తీర్మానమును ప్రతిపాదిస్తున్నాను. మద్రాసు స్టేటునుండి మనకు రావలసిన మెషినరీ యేస్థితిలోవుందో నాకు తెలియదు. ఆంధ్ర ప్రావిన్సు యేర్పడినతరువాత గెజెటులు యింకా రాలేదు. ఇది లేక పోవడంవల్ల చాలా యిబ్బంది కలుగుతుంది. అది గవర్నమెంటుకు ముఖ్యము. వాటిని కొనుగొనుటకు కూడా వీలు

[SRI V. GOPALAKRISHNAIAH] [25th March 1954

లేకుండా పోయింది. అనేక అక్షులు అచ్చుకానందున, civil criminal కేసులలో యిబ్బంది కలుగుతుంది. Assembly Proceedings అచ్చు కాలేదు. మెషినరీ యేమియు లేదు. గెజటు పూర్తి కాలేదు. గెజటు ముద్రణలో యిక్కడనె ఎవరికో యిచ్చారు. ఇది అంవరకు తెలిసినదే. గెజటును తెలుగులో అచ్చు వేయవలెనని కోరుతూఉన్నాను.

"కొన్నిచోట్ల గెజెట్ నోటిఫికేషనులు ఇంతవరకు అందటంలేదు. తెలుగులో అచ్చు వేయించాలని ఇదివరకే చెప్పాను. మెషినరీకి తెలుగుకు సంబంధములేదు. తెలుగులో గెజెట్ అచ్చు వేయించి అందరికి supply అయేటట్లు చెయ్యాలి. ఇదివరకు అచ్చువేసిన పుస్తకాలు మదరాసులో వుండిపోయినవి. మనం కొనుక్కుందామంటే వీలు లేకుండా పోయింది. State వచ్చింది గాబట్టి Act మనకు దొరకటంలేదు. సామాన్యజనంగూడ కొనుక్కకుండా, వాటిని మదరాసులో వుంచడానికి అవుసరంలేదు. ఈ ప్రిటింగుదాంట్లో ముఖ్యంగా Bills అందరికి అందేటట్లుగా తెలుగులో అచ్చు వేశి, పంపవలెనని కోరుతున్నాను. అసలు ప్రింటింగు మిషనులు, మనవి ఏమైనవి ? వారు యివ్వలేదా ? ఒక ఏజెన్సీని ఏర్పాటుచేయించితే గవర్నమెంట్ Bills వేస్తారు. కాబట్టి తెలుగులో గజెట్, వేసే సౌకర్యమును వెంటనే చేయవలసినదిగాను దానిని అందరికి అందుబాటు అయ్యేలాగు చేయవలసినదిగాను కోరుతున్నాను."

The motion was duly seconded.

MR. SPEAKER :—"Motion moved :—

"That the further allotment of Rs. 3,66,600 under Demand XXX—Stationery and Printing be reduced by Rs. 100."

THE HON. SRI T. VISWANATHAM :—"శ్రీ గోపాలకృష్ణయ్య గారు చెప్పినదాంట్లో, నేను చాలావరకు ఏకీభవిస్తున్నాను. కాని వున్న యిబ్బందులు అందరికి సామాన్యంగా వుంటున్నవే. ఏజెన్సీని appoint చేసి బిల్సును ప్రింటు చేయించాలని చెప్పారు. Budget matter ను 30 పేజీలు తెలుగులో అచ్చు వేయమంటే (దానిని 25 పేజీలకు తగ్గించినా) చాలా ఆలస్యంగా అచ్చువేసి యిచ్చారు. రెండు రోజులకు యిచ్చారు. అటువంటప్పుడు తెలుగులో గెజెట్ వేయమంటే అంత తేలికగా వారు వేసి యివ్వలేరు. అంటే తెలుగులో వేయటమంటే నాకు అయిష్టం అని చెప్పటం లేదు. ఒక్కొక్కప్పుడు మాత్రమే ఇంగ్లీషు వాడుతున్నాము గాని మిగతా వ్యవహారమంతా తెలుగులోనే జరుగుతున్నది. మేముగూడ ఈ విషయంలో తొందరపడుతూనే వున్నాం. Printing Press అక్కడినుంచి వచ్చింది. కాని మనకు 30 పర్సెంటు రావాలని Actలో వున్నది. దీనిని గురించి తేల్చుకోవటం అంత తేలికైన పనిగాదు. ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిని గురించి దెబ్బలాడుకోవలసిన అవుసరం లేదు. వారు ఒక ఒప్పం

దమునకు రాక మానదు. అంతగా కాకపోతే Central Government ద్వారా వస్తుంది. ప్రింటింగ్ మెషీను కొంటున్నాము. దానికోసం, ఇక్కడ ఒక పెద్ద building కట్టాలి. ఇంకా మనకు రావలసిన 30 పర్సెంటు, మెషీనులు వస్తే ఇంకా హెచ్చు buildings కావాలి. మరొక 5, 6 మాసాలకు మనకు కావలసిన అచ్చు కూర్పు అంతా పూర్తిగా సంపాదించుటానికి అవకాశం వుంటుందని, నేను మనవి చేస్తున్నాను. గవర్నమెంట్ ఒక ప్రకటన చేసింది. అప్పుడు యీ విషయాలను గురించి, ప్రశ్నోత్తరాల సమయములో కూడ చెప్పాను. ఒక్క విధానసభలో మన వ్యవహారాలన్నీ తెలుగులో జరుగవలసి వుంటుంది. దానికి అన్ని విధములైన ఏర్పాట్లు చేస్తున్నాం. తెలుగు షార్టుహాండు తెలుగు టైపు మెషీనులలో చేయవలసిన ఏర్పాట్లను గురించి వాటిని అభివృద్ధిచేసే పద్ధతులను గురించి ఒక కమిటీని కూడా వేశాము. వారుకూడ దానికి తగిన ఏర్పాట్లలో వున్నారు. ఒక్క విధానసభలో Administration Reports మొదలైనవి మన రాష్ట్రమునకు సంబంధించిన అన్ని వ్యవహారాలు తెలుగులో జరపాలని తెలుగులో అన్నింటిని అచ్చు వేయించాలని మా మని సంకల్పము. దీనికి గౌరవ సభ్యులు ఏకీభవిస్తారని మనవి చేస్తున్నాను. కాబట్టి శ్రీ గోపాలకృష్ణయ్యగారి కోత తీర్మానం త్రోసి వేయాలని కోరుతున్నాను.

SRI K. VARADACHARY :— " Telugu Shorthand reporters ట్రెజరీ బిల్స్సుమీదవచ్చే motions కు బదులుగాను, ఎక్కువ వేగముతో మాట్లాడుతున్నప్పుడు, అంతా వ్రాస్తున్నారా ? అంతా రికార్డు చెస్తారా ?"

THE HON. SRI T. VISWANATHAM :—" నేను మెల్లగా మాట్లాడే speaker నని, అనుకుంటున్నాను. హెచ్చు వేగముగా వ్రాయవలసివస్తే అనవసరమైనవి వారు వదలివేస్తారని అనుకుంటున్నాను."

SRI V. GOPALAKRISHNAIAH :—" రెండు తెలుగు లినో టైపు మెషీనులు వుండాలి. ఒకటి మద్రాసులో వుంది ? రెండవది మనకు వచ్చిందా ? దాని సంగతి ఏమైంది ? "

THE HON. SRI T. VISWANATHAM:—" ప్రస్తుతం రాలేదు. వచ్చేటట్లు ఏర్పాటు చేస్తాను. "

MR. SPEAKER:—"The question is:—

"That the further allotment of Rs. 3,66,600 under Demand XXX—Stationery and Printing be reduced by Rs. 100."

The motion was lost.

[25th March 1954

MR. SPEAKER:—"The question is:—

"That Government be granted a further sum not exceeding Rs. 3,66,600 under Demand XXX—Stationery and Printing."

The motion was carried and the grant was made.

DEMAND XXXI—MISCELLANEOUS.

THE HON. SRI T. VISWANATHAM:—"Mr. Speaker, Sir, on the recommendation of the Governor, I move:—

"*That Government be granted a further sum not exceeding Rs. 7,26,800 under Demand XXXI—Miscellaneous.*"

ఇది మ్యునిసిపాలిటీలకు, జిల్లా బోర్డులలోని వుద్యోగస్థులకు, కరువు భత్యం యివ్వవలసిన గ్రాంటు.

MR. SPEAKER:—Motion moved:

"That the Government be granted a further sum not exceeding Rs. 7,26,800 under Demond XXXI—Miscellaneous"

SRI K. KRISHNA RAO:—Sir, I beg to move:

"That the further allotment of Rs. 7,26,800 under Demand XXXI—Miscellaneous be reduced by Rs. 100."

దీనిపైన ఒక cut motion యిచ్చాను. ఇప్పుడు, జిల్లా బోర్డులు deficit లో వున్నాయని, అందువల్ల యివి వుండవీలులేదనే వాదన వస్తూంది. కాని జిల్లా బోర్డుల deficit కు ప్రభుత్వ విధానమే కారణము. ఉదాహరణకు, మనకు యిచ్చిన Local Boards Administration Reports చూస్తే 1950-51 రిపోర్టులోను, అంతకుముందు రిపోర్టులలోను జిల్లా బోర్డులకు 1930-31 వరకు రావలసిన మొత్తం 1950-51 లోను ఆ యా సంవత్సరాలలోను, adjust చేసినట్లు తెలుస్తూంది. అందువల్ల, జిల్లాబోర్డులకు ప్రభుత్వం యివ్వవలసిన మొత్తాలుచాలా బకాయి పెట్టబడిన కారణముచేతవానివల్లహెచ్చుగాయేర్పడిన deficit కు జిల్లాబోర్డులేకారణమని చూపెట్టి వాటిని ఎత్తివేయాలి, అనేవాదన తెస్తున్నారు. అందువల్ల ప్రభుత్వం జిల్లాబోర్డుల chronic deficit లు ప్రభుత్వ విధానాల వల్లే కలుగునట్లు చేసి deficits వల్లనె, వాటిని ఎత్తివేయాలి అనే కారణంగా చూపడం జరుగుతూంది.

"ప్రభుత్వం జిల్లాబోర్డులకు యివ్వవలసిన మొత్తాలు బకాయి లేకుండా వ్వాలి. అంతేకాదు. జిల్లాబోర్డులవంటి సంస్థలు ఇతరదేశాలలో వున్నాయి. productive enterprises లో పాల్గొని వారి ఆదాయాన్ని వృద్ధిచేసు

[illegible] self-supporting గా [illegible] [illegible] self-supporting గా [illegible] deficit [illegible] ఈ cut motion [illegible]."

The motion was duly seconded.

MR. SPEAKER.—Motion moved:

"That the further allotment of Rs. 7,26,800 under Demand XXXI—Miscellaneous, be reduced by Rs. 100."

SRI S. VEMAIAH :—"[illegible] Employers అన్నారు. ఏ రకమైన employers? [illegible] teachers [illegible] వస్తారా? మద్రాసు ప్రభుత్వమునకు [illegible] [illegible] అడిగితే [illegible] చెప్పారు. ఆ తరువాత [illegible] రెడ్డి గారి వద్దకు [illegible] వారు [illegible] చెప్పారు. ఈ [illegible] క్రిందగూడ [illegible] గోరుచున్నాను. దీనిని గురించి ప్రభుత్వమును అడుగుతున్నాను."

THE HON. SRI T. VISWANATHAM:—"అందుకే కూడ అంటే masters కు కావచ్చును, యితరులకుకూడ కావచ్చును. ఆ తరువాత ఆలస్యమెందుకైందని కృష్ణరావుగారు అడిగారు. ఇది నిర్ణయించి కావలసివస్తే వారియొక్క పరిస్థితులను బట్టి వారియొక్క అర్హతను బట్టి admissible amount ఎంత అనేది Director of Public Instruction తెలియజేయాలి. ముఖ్యంగా యిదిచాలమటుకు teachers కోసమైయున్నది. దాని గురించి తెలియజెయడంలో ఒకప్పుడు ఆలస్యమైపోతుంది. యిది ఒకపెద్ద correspondence అయిపోతుంది. ఒక్కొక్కప్పుడుయిది finalise చేసే దానికి ఒక యేడాది అవుతుంది. అప్పుడు మొత్తము కొంత మిగిలి పోతుంది. బుద్ధిపూర్వకంగా ఎవరుకూడ D. A. ఆపి వుంచరు అని విశ్వసిస్తున్నాను. ఇది పాత చరిత్ర. ఈ గవర్నమెంటులో యిక ముందు యిటువంటిది జరుగదు."

MR. SPEAKER:—"The question is:—

"That the further allotment of Rs. 7,26,800 under Demand XXXI—Miscellaneous be reduced by Rs. 100."

The motion was lost.

[25th March 1954

MR. SPEAKER:—"The question is:—

"That Government be granted a further sum not exceeding Rs. 7,26,800 for further expenditure under Demand XXXI—Miscellaneous."

The motion was carried and the grant was made.

B. OTHER EXPENDITURE.

DEMAND XXXV—CAPITAL OUTLAY ON IRRIGATION.

THE HON. SRI T. VISWANATHAM:—"Mr. Speaker, Sir, on the recommendation of the Governor, I beg to move:—

That Government be granted a further sum not exceeding Rs. 13,27,000 under Demand XXXV—*Capital Outlay on Irrigation.*"

MR. SPEAKER:—"The question is:—

"That Government be granted a further sum not exceeding Rs. 13 27,000 *under Demand XXXV—Capital Outlay on Irrigation."*

The motion was carried and the grant was made.

DEMAND XXXVII—CAPITAL OUTLAY ON CIVIL WORKS.

THE HON. SRI T. VISWANATHAM:—"Mr. Speaker, Sir, on the recommendation of the Governor I beg to move:—

That Government be granted a further sum not exceeding Rs. 21,72,400 *under Demand XXXVII—Capital Outlay on Civil Works."*

MR. SPEAKER:—"The motion is:—

"That Government be granted a further sum not exceeding Rs. 21,72,400 under Demand XXXVII—Capital Outlay on Civil Works."

SRI C. V. K. RAO:—"అధ్యక్షా !, ఈ డిమాండులో Industrial **Development** క్రింద ఖర్చుపెట్టాలని వున్నది. అయితే కొన్ని Government buildings కట్టాలని యిందులోనే 21 లక్షలు కోరుతున్నారు. ఆ buildings యేమిటో వివరించలేదు. గవర్నమెంటు ధర్మబుద్ధితో వుండి నట్లయితే యింతకు ముందే దీనిని House లోకి తీసుకొని వచ్చి యుండవలసింది. అట్లు కాకుండా యిప్పుడు వేరే ఒక trick పన్ని అదనంగా 21 లక్షలు గవర్నమెంటు buildings కు కావాలని యిక్కడ దీనిని తెచ్చిపెట్టారు. అవి యేమిటో చెప్పడం సబబుగా వుంటుంది. ఇక పోతే యిది "Capital

25th March 1954] [SRI C. V. K. RAO]

Outlay on Civil works " [illegible] "Capital Outlay on Industrial Development " [illegible]"

THE HON SRI T. VISWANATHAM:—"I am sorry, it is a mis-print. It is 'Capital Outlay on Civil Works'. I beg to be excused for the mistake."

SRI C. V. K. RAO:—[illegible] "Capital Outlay on Industrial Development " [illegible] wrong [illegible]? "

THE Hon. SRI T. VISWANATHAM:—"[illegible]. అది printing mistake అని చెప్పాను. అందుకు excuse కూడా అడిగాను.

The motion should be as follows:—

"That Government be granted a further sum not exceeding Rs. 21,72,400 under Demand XXXVII—Capital Outlay on Civil Works."

* SRI VAVILALA GOPALAKRISHNAIAH :— "ఇక్కడ పొరబాటు అయింది. ఇది Capital outlay on Civil Works అని అంటున్నారు. కాని పైనేమో 'Industrial Development అని, క్రింద Civil Works.' అని ఉన్నది. ఇందులో యేది తప్పంటారు."

THE HON SRI T. VISWANATHAM:—"ఈ, 36, 37, అనేవి print చేయడంలో పొరబాటు అయింది. అంటె క్రిందిది మీద, మీదిది క్రింద పడిం దన్నమాట. దీంట్లో ఉన్న explanation చూచి నట్టైతే యిది " Capital Outlay on Civil Works " అని తెలుస్తుంది. అయితే ఒక దానిలో charged item వల్ల వోటుకు రాదు. యిప్పుడు move చేసింది వస్తుంది."

SRI C. V. K. RAO:—"యిప్పుడు Detailed Budget Estimate for the second six months, చూచి నట్టైతే, 198 వ పేజీలో, 82 వ Account Head క్రింద 'Capital Account of other works outside the Revenue Account' అని ఉన్నది. దాని క్రింద 3 లక్షలకు పైగా ఖర్చుపెట్టడానికి కోరారు. ఇది Capital Outlay on Indudstrial Development క్రింద వస్తుంది. అదేవిధంగా యిక్కడ అదనంగా ఖర్చు కోరుతున్నారు. అది major head గా యిక్కడ చేసేస్తున్నారు. యిది సరిగా ఉన్నదేమో చూడవలసియున్నది. యిప్పుడు యిదంతా పొరబాటు అన్నట్లయితే 36 వ item లేదు అన్నమాట."

[25th March 1954

THE HON SRI T. VISWANATHAM:— "ఇప్పుడు మన కొత్త బడ్జెటు అంటె 1954 55 వ దాంట్లో 'Capital Outlay on Civil Works అనేది 36 వది అయింది. పాతదాంట్లో అంటే 53 54 వ బడ్జెటులో ఈ డిమాండు 37 వది అయింది. అదె విధముగా, దీంట్లో 'Capital Outlay on Industrial Development' అనేది 37 వ item వ అయితే, పాతదాంట్లో అది 36 వ item గా ఉంది అందుచేత అక్కడ అంకెలు అచ్చు వేయడంలో పొరబాటు అయింది.

"మరొక మాట చెప్పుతాను. 1953-54 వ బడ్జెటులో item 36 వచ్చి 'Capital Outlay on Industrial Development' అయి ఉన్నది. 'Capital Outlay on Civil works అనేది 37 వ item గా ఉన్నది గదండీ. యిప్పుడు దీనిలో Capital Outlay on Civil Works 36 అయింది. 37 item Electricity' లోకి వెళ్ళి పోయింది. ఈ పాత బడ్జెటు చెన్నపట్నంలో అచ్చు వేయడంవల్ల ఇందులో నంబరు పొరబాటు అయింది. గవర్నమెంటు staff కు కట్టవలసిన quarters అని civil works అని ఇప్పుడు ఈ గవర్నమెంటు డిమాండు 36 లోకి వస్తుంది కాని year చూచు కోకుండా, పాతదాన్ని బట్టి నంబరు వేయడంవల్ల Industrial Development నంబరులో వేశారు. యిది పొరబాటు

25th March 1954]

SRI K. KRISHNA RAO.—"I have given notice of a cut motion."

"ఈ డిమాండుకు నేను యీ క్రింది కోత తీర్మానమును ప్రతిపాదించు చున్నాను. "that the further allotment of Rs. 400 under Demand XXXVIII—Capital Outlay on Electricity Schemes be reduced by Rs. 100."

"ఇక్కడ కర్నూలుకు వచ్చిన తరువాత మేము చూస్తున్నదేమిటంటె electric దీపాలు యిండ్లలో సాయంత్రం ఆరుగంటలు మొదలు 11 గంటల వరకు మంచికాంతిగా వెలుగుతున్నవి. కాని నెల్లూరులో సాయంకాలం 6 గంటలనుండి 11 గంటలవరకు బాగా cinema లు ఎక్కువగా పనిచేసె time లో మిగిలిన consumers కు సరఫరాచేయబడె power voltage తక్కువగా వుంటుంది. మానెల్లూరు టౌనులో యిక్కడ వుపయోగించె నూరు కాండిల్ పవరుగల బల్బులు ఆ time లో పనిచేసినా, కాంతి యుండుటం లేదు. అందువల్ల కొందరు, connections వుండి కూడా petromax లైట్లు వినియోగించాల్సివస్తుంది. దీనికికారణము విచారిస్తె ఇక్కడ transformers నెల్లూరు నుండి కర్నూలుకు తీసుకొనివెళ్లారని, పవరు transform చేయుటానికి సౌకర్యాలులేని కారణము చేత అవిధంగా పవరుచాలని దీపాలు కొద్ది కాంతియిస్తూ వెలుగుతున్నవని తెలిసింది. యిక్కడ కర్నూలుకు నెల్లూరులోని transformers తెచ్చిపెట్టినందువల్ల బాగాకాంతిగా దీపాలు వెలుగు తున్నవని తెలిసింది. నెల్లూరు జిల్లా హెడ్క్వార్టర్సు, పెద్ద టౌను. అటువంటి పెద్దటౌనులోనే transformers లేకుండా విద్యుచ్ఛక్తి దీపాలు వెలిగించడము జరుగుతున్నది. అటువంటి పెద్దటౌను, మంచి Intelligentia వుండే ప్రాంతంలోనే యీవిధంగా electricity ప్రజలకు అనుపయోగముగా ప్రభుత్వము జరుపుతున్నది. దీన్ని గురించి ఈ capital outlay క్రింద transformers నెల్లూరు టౌనులోగూడా ఏర్పాటుచేసి, విద్యుచ్ఛక్తి దీపాల యొక్క కాంతిని సక్రమంగా యిచ్చే ఏర్పాటు ప్రభుత్వము చెయవలసి వున్నదిగాన, ప్రభుత్వము శీఘ్రంగా చర్యతీసుకోవాలని కోరుతూ యీ కోత తీర్మానమును నేను ప్రతిపాదిస్తున్నాను."

The motion was duly seconded.

MR. SPEAKER:—"Motion moved:—

"That the further allotment of Rs. 400 under Demand XXXVIII—Capital Outlay on Electricity Schemes be reduced by Rs. 100."

* SRI VAVILALA GOPALAKRISHNAIAH:—"మొన్న Supreme Court ఒక judgment యివ్వడం జరిగింది. Private గా పెట్టిన Power House ను గవర్నమెంటు తీసుకున్నప్పటికి కూడా,

[SRI K. KRISHNA RAO] [25th March 1954

...కు మన provincial గవర్నమెంటు Local Fund Audit Department చేత check చెయించడం జరిగేది. అట్లు కాకుండా యీ అకౌంట్లు యొక్క ఆడిటు పూర్తిగా, Accountant-General క్రిందనే జరగాలి. కాని ప్రభుత్వముయొక్క భాగము మరిఒక Department అనగా Local Fund Department ద్వారా చేసే audit తో అంతము కాకూడదని నా అభిప్రాయము. అంటే యీ Local Fund Department–Revenue Board క్రింద డైరెక్టుగా పనిచెయుచున్నది. అటువంటి Auditor కు యీ accounts యిచ్చి audit చేయిస్తే అందులో వున్న లోపాలు బయటికి రావాలవు. Accountant-General కు పంపితే అతను central government servant కాబట్టి అతనియొక్క scrutiny మన గవర్నమెంటు కన్న యింకా ఎక్కువ scrupulous గా వుండగలదు. పైగా యీ accounts యేవిధంగా వుంచాలి. ఏయే forms లో తయారుచేయాలి, అనే విషయాలు కూడ సూచించగలడు. Provincial గవర్నమెంటు మొహమాటము అతనికిఅవసరము వుండదు. Audit కూడ చాల detailed గా చూడటానికి వీలుంటుంది. ఇప్పుడు Local Fund Auditor చేత మన గవర్నమెంటు accounts ను audit చేయిస్తే అతడుగూడ యీ Provincial Government Servant కాబట్టి ఆయన చేసే audit ఎట్లావుంటుందంటే మనము తప్పులు వ్రాసుకుని మనమే దిద్దుకున్నట్లుగా వుంటుంది. ఈ విధంగాచేస్తే అటువంటి audit సరియైన audit క్రిందకురాదు. కాబట్టి ప్రభుత్వమువారు State Trading Schemes క్రింద తయారుచేసిన accounts అన్నికూడ Accountant-General కు audit కు పంపి వారి చేత audit చెయించవలసిందిగా కోరుచూ, యీ డిమాండును నేను వ్యతిరేకిస్తూ, యీ కోత తీర్మానమును ప్రతిపాదించాను. సభ్యులు దీనిని బలపరచి ఆమోదం చేయాలని కోరుచున్నాను.

The motion was duly seconded.

MR. SPEAKER:—"Motion moved:—

"That the further allotment of Rs. 4,54,65,800 under Demand XLI—Capital Outlay on Schemes of State Trading be reduced by Rs. 100."

THE HON. SRI T. VISWANATHAM:—"అధ్యక్షా! బడ్జెటు యీ form లో వేస్తున్నప్పటికికూడ, ప్రభుత్వమువారి Accounts ప్రతి సంవత్సరము Accountant-General కు general scrutiny కి పంపబడుచున్నది. Accountant-General ను audit చేయమంటే ఆయన మొటుకు ప్రతి item detailed గా scrutiny చేయగలడా? ఇప్పుడు మన ప్రభుత్వము తయారుచేసే accounts అన్నికూడ, Accountant-General యిచ్చిన forms కాబట్టి, మరల ఆయన పద్ధతు, audit కు పంపనవసరం వుండదు.

25th March 1954] [THE HON. SRI T. VISWANATHAM]

[illegible] Travancore, Cochin [illegible] States [illegible] supply [illegible] State Trading Schemes [illegible] States [illegible] transactions [illegible] scrutiny [illegible] Accountant-General [illegible] audit [illegible] audit [illegible]

MR. SPEAKER:—"The question is:—

"That the further allotment of Rs. 4,54,65,800 under Demand XLI—Capital Outlay on Schemes of State Trading, be reduced by Rs. 100."

The motion was lost.

MR. SPEAKER:—"The question is:—

"That Government be granted a further sum not exceeding Rs. 4,54,65,800 under Demand XLI—Capital Outlay on Schemes of State Trading."

The motion was carried and the grant was made.

DEMAND XLII—LOANS AND ADVANCES BY THE STATE GOVERNMENT.

THE HON. SRI T. VISWANATHAM:—"Mr. Speaker, Sir, on the recommendation of the Governor, I move:—

"*That the Government be granted a further sum not exceeding Rs.* 2,23,400 *under Demand XLII—Loans and Advances by the State Government.*"

MR. SPEAKER:—"Motion moved:—

"That the Government be granted a further sum not exceeding Rs. 2,23,400 under Demand XLII—Loans and Advances by the State Government."

SRI VAVILALA GOPALAKRISHNAIAH:—"Mr. Speaker, Sir, I beg to move:—

"That the further allotment of Rs. 2,23,400 under Demand XLII—Loans and Advances by the State Government, be reduced by Rs. 100."

[SRI K. KRISHNA RAO] [25th March 1954

